ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం fb.com/vaartha

Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

10-9-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 223 పేజీలు: 12 వెల: 6.50



సికింద్రాబాద్ నుంచి మరో వందేభారత్ రైలు 2లో

వినాయక నిమజ్జనంలో అపశ్రుతి: ఇద్దరుమృతి 3లో





# భారీ వర్షసూచన

## 47కు పెరిగిన వరద మృతులు

## 3.5 లక్షల హెక్టార్లలో పంట నష్టం

**విజయవాడ సెప్టెంబరు 9 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రమంతటిని వర్షాలు వెన్నంటుతున్నాయి. భారీ వానలు జనజీవనాన్ని అస్తవ్యస్తం చేస్తున్నాయి. మరో పక్క బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా బలపడినట్లు వాతావరణ శాఖ తెలిపింది. ప్రస్తుతం అది పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో కళింగపట్నానికి 240 కిలోమీటర్లు, గోపాలపూర్‌కు 180 కి.మీ. పారదీప్ కు 190కిమీ దిఘాకు 350 కి.మీ.దూరంలో కేంద్రీకృతమైఉంది. ఈరోజు ఉదయం ఇది ఒడిశా, పశ్చిమ బంగ తీరాల్లో తీవ్ర వాయుగుండంగా బలపడింది.. అనంతరం పశ్చిమ, వాయువ్య దిశగా ప్రయాణిస్తూ మధ్యాహ్నానికి ఒడిశాలోని పూరీ సమీపంలో తీరం దాటే అవకాశముందని వాతావరణ శాఖ ప్రకటించింది. రెండు రోజుల్లో ఒడిశా, చత్తీస్‌గఢ్ వైపు ప్రయాణించనుంది. దీని ప్రభావంతో రాబోయే మూడు రోజుల్లో కొస్తా జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని అమరావతి వాతావరణ కేంద్రం ముఖ్య అధికారిణి స్టెల్లా తెలిపారు. సోమవారం శ్రీకాకుళం, విజయ >>2

# నేనున్నది ప్రజలకోసమే



● ప్రాణాలకోసం భయపడే ప్రసక్తి లేదు ● బురదజల్లేవారు జనంలోకి వస్తే కష్టాలు తెలుస్తాయి ● గత ప్రభుత్వ పాపాలు ప్రజలకు శాపాలుగా మారాయి ● వరద ప్రాంతాల్లో కొనసాగిన సిఎం చంద్రబాబు పర్యటన

**విజయవాడ సెప్టెంబరు 9 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజల కోసం నా జీవితాన్ని అంకితం చేస్తాను, ప్రాణాలకు భయపడనంటూ సిఎం చంద్రబాబు ఉద్వేగభరితంగా మాట్లాడారు. కచ్చితంగా గత సెప్టెంబరు 9న తనను ఏ ఆధారాలు లేకుండా అక్రమ కేసులో ఇరికించి అరెస్ చేసారన్నారు.ఆ రోజు ప్రజలంతా తన వెంటనే మన, తన అనేది లేకుండా నడిచారన్నారు.అప్పటి ప్రభుత్వ ఘాతుక చర్యను ఖండించారన్నారు. వారిని ఎప్పటికి మరిచి పోను. నాకు జరిగిన అన్యాయానికి చలించారు. మౌనంగానే నియంతలను గద్దెదించారన్నారు.ఆ రోజు ఈ రోజున బస్సులోనే ఉన్నానన్నారు. సోమవారం మీడియా సమావేశంలో తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు.వరద ప్రభావిత ప్రాంతాల్లో సిఎం చంద్రబాబునాయుడు సుడిగాలి పర్యటన కొనసాగుతుంది. వెళ్లేందుకు పూర్తి స్థాయి అవకాశాలు లేని ముంపు ప్రాంతాలకు చంద్రబాబు వెళ్లి బాధితులకు సహయక చర్యలపై భరోసా ఇస్తున్నారు.వారి సమస్యలు తెలుసుకుని అప్పటికప్పుడు పరిష్కరిస్తున్నారు. గత ప్రభుత్వ పాపాలు ఇప్పుడు శాపాలుగా మారాయన్నారు.బుడమేరు నీరు కొల్లేరు వెళ్లకుండా అడ్డుకున్నారన్నారు. ఏటిని కబ్జా చేసి భవనాలు నిర్మాణానికి అప్పటి పాలక పార్టీ నేతలు ప్రయత్నించారన్నారు. ఇప్పుడు ఈ రోజు 9వ రోజున ముంపు ప్రాంతాల్లో పర్యటించారు.వరద సహాయకచర్యలను పరిశీలించారు.అక్కడ చేపడుతున్న సహాయక చర్యలు పరిశీలించారు.

ఈ క్రమంలోనే మీడియాతో మాట్లాడారు. బెంగళూరులో కూర్చుని ఇక్కడి పరిస్థితులపై బురద జల్లుతున్నారు. ఆపద వస్తే ప్రజల మధ్యకు రారు, మాపై విమర్శలు చేస్తారన్నారు.వరద ప్రాంతాల్లో తిరిగితే ప్రజల కష్టాలు తెలుస్తాయి. రూ.10.50 లక్షల కోట్లు అప్పులు చేసి జగన్ గద్దె దిగాడు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉంది.అయినా ప్రకృతి విపత్తును సమర్ధవంతంగా ఎదుర్కొంటున్నామన్నారు. అంతకు ముందు భారీ వర్షాలు ఉన్న ఉత్తరాంధ్ర గోదావరి జిల్లాల్లో పరిస్థితులపై కలెక్టర్లు, ఉన్నతాధికారులతో సిఎం చంద్రబాబు నాయుడు ఏజెన్సీ ప్రాంతాల్లో భారీవర్షాలు వరదలపై మరింత అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించారు. బుడమేరు వరద నీటి ప్రభావం కొంత మేరకు తగ్గింది.

ఈ రోజు సాయంత్రానికి దాదాపు అన్ని ప్రాంతాలు నీటి నుంచి బయట పడతాయి, వాహనాలు వ్యక్తులు వెళ్లలేని ప్రాంతాల్లో డ్రోన్స్‌ను ఉపయోగించండని ఆదేశించారు. విజయవాడలో కొన్ని ఇళ్లు మినహా విద్యుత్ పునరుద్ధరణ పూర్తి అయ్యిందని అధికారులు ఆయనకు తెలి >>2

## వరదనష్టం అంచనాకు ప్రత్యేక బృందాలు

### ప్రత్యేక యాప్ కూడా ఏర్పాటు

### -మంత్రి కొలను పార్థసారథి



**విజయవాడ సెప్టెంబరు 9 ప్రభాతవార్త ప్రతినిధి:** వరదల సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అవలంభిస్తున్న విధానాలు, వ్యవహరిస్తున్న తీరును ప్రశంసిస్తూ జాతీయస్థాయిలో చర్చ జరుగుతోందని రాష్ట్ర గృహనిర్మాణం, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. సోమవారం ఎన్టీఆర్ జిల్లా విజయవాడ కలెక్టరేట్ కార్యాలయంలో మీడియాతో ఆయన మాట్లాడుతూ గత 9 రోజులుగా విజయవాడ చరిత్రలో ఎన్నడూ చూడని ఉపద్రవం ముంచుకొచ్చిందన్నారు. ప్రకాశం బ్యారేజీ నిర్మాణం తర్వాత రికార్డు స్థాయిలో వరదలు రావడం జరిగిందని, ఇలాంటి విపత్కర పరిస్థితు >>2



## 'ప్రకాశం'గేట్ల ధ్వంసం కేసు

# ఇద్దరి అరెస్టు

### ఒకరు తలశిల రాఘురామకు బంధువు

### 14 రోజులు రిమాండ్

**విజయవాడ క్రైం,సెప్టెంబరు 9,ప్రభాతవార్త:** ప్రకాశం బ్యారేజీకి చెందిన గేట్లను పడవలు ఢీ కొట్టి ధ్వంసం చేసిన ఘటనపై విజయవాడ,ఒన్‌టౌన్ పోలీసులు ఇద్దరిని అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గొల్లపూడికి చెందిన వక్కలగడ్డ ఉషాద్రి, సూరయ్యపాలెంకు చెందిన కోమటిరెడ్డి రామ్మోహన్‌లను అరెస్ట్ చేశారు. ఈ నెల 1న ప్రకాశం బ్యారేజీ కౌంటర్ వెయిట్లను 4 పడవలు ఢీ కొట్టిన విషయం పాఠకులకు తెలిసిందే. ఈ ఘటనలో 67,69,70 గేట్ల వద్ద సుమారు 17 టన్నుల కౌంటర్ వెయిట్లు ధ్వంసమయ్యాయి. పడవలు కొట్టుకురావడంలో యజమానుల నిర్లక్ష్యం ఉందని, పడవలకు వైఎస్సార్సీ రంగులుండటంతో,దీనిలో ఏదైనా కుట్ర దాగి ఉందా అనే అనుమానంతో ఈ ఘటనపై విచారణ జరపాలని కోరుతూ ఇరిగేషన్ అధికారులు ఒన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దర్యాప్తులో భాగంగా ఒన్‌టౌన్ సిఐ గురుప్రకాష్ గొల్లపూడికి చెందిన వి.ఉషాద్రి, సూరయ్యపాలెంకు చెందిన కోమటిరెడ్డి రామ్మోహనరావులను అరెస్ట్ చేశారు. మొదటి నిందితుడైన ఉషాద్రి క్రేన్‌లను ఆపరేట్ చేయడంతో పాటు బోట్లను కూడ తిప్పుతాడని దర్యాప్తులో వెల్లడైంది. ఇక రెండవ నిందితుడైన కోమటి రామ్మోహనరావు వైఎస్సార్సీ నాయకుడు తలశిల రఘురాంకు బంధువు అవుతాడని,ఇతనికి సదరు బోట్లలో పార్ట్‌నర్ షిప్ ఉందని,ఇసుక ర్యాంపు కూడ ఉందని, వైఎస్సార్సీ పార్టీకి చెందినవాడని తేలింది. వీరిద్దరిని అరెస్ట్ చేసి సోమవారం విజయవాడ కోర్టులో హాజరుపర్చగా న్యాయమూర్తి వీరిద్దరికి 14 రోజుల పాటు రిమాండును విధించారు. దర్యాప్తు నిమిత్తం వీరిని కస్టడీకి కోరే అవకాశం ఉందని సమాచారం.

**బ్యారేజీ వద్ద పూర్తి కావొచ్చిన మరమ్మత్తులు**

ప్రకాశంబ్యారేజీ వద్ద గేట్ల మరమ్మతు పనులు చివరి దశకు చేరుకున్నాయి. నేటికి సాయంత్రానికి ఈ పనులు దాదాపు పూర్తి కావొచ్చని అధికారులు తెలిపారు.చిన్నపాటి పనులు తప్ప అన్ని పనులు పూర్తయయ్యాని అధికారులు తెలిపారు. ఈ పనులు నాలుగు రోజులుగా ఇంజినీర్లు యుద్ధ ప్రాతిపదికన చేస్తున్నారు.ఇటీవల బ్యారేజీని బోట్లు ఢీకొట్టడంతో 3 గేట్ల వద్ద కౌంటర్ వెయిట్లు దెబ్బతిన్నాయి. ఇప్పటికే 67,69 గేట్లకు కౌంటర్ వెయిట్లను ఏర్పాటు చేశారు. 67,69 కౌంటర్ వెయిట్లలో కాంక్రీట్ నింపే పనులు 90 శాతం పూర్తయ్యాయి. 70వ గేటు వద్ద దెబ్బతిన్న కౌంటర్ వెయిట్‌ను సిబ్బంది తొలగిస్తున్నారు. కాసేపట్లో భారీ క్రేన్లతో దీన్ని తొలగించనున్నారు. కొత్త కౌంటర్ వెయిట్ 17 టన్నుల బరువు వచ్చేట్టు కాంక్రీట్‌తో నింపనున్నారు. సోమవారం సాయంత్రానికి మూడు గేట్ల మరమ్మతులు పూర్తి చేసేలా అధి కారులు శ్రమిస్తున్నారు.

**దర్యాప్తు ముమ్మరం: మంత్రి నిమ్మల రామానాయుడు**

ప్రకాశం బ్యారేజీని అయిదు పడవలు ఢీకొన్న ఘటనపై ముమ్మర దర్యాప్తు జరుగుతోందని అందరికీ అన్నంపెట్టే అన్నదాతలకు నష్టం చేకూర్చడానికి ప్రయత్నించిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు హెచ్చరించారు. సోమవారం మంత్రి ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్లో మీడియాతో మాట్లాడారు. 1854 నుంచి 1952 వరకు దాదాపు సంవత్సరాలపాటు ఉమ్మడి కృష్ణా, గుంటూరు, ప్రకాశం, పశ్చిమగోదావరి జిల్లాలకు సేవలందించిందని 1952లో వచ్చిన వరద >>2



సోమవారం ఏలేరు ముంపు ప్రభావిత ప్రాంతాల బాధితులతో మాట్లాడుతున్న డి.సిఎం పవన్ కల్యాణ్

## సురక్షిత ప్రాంతాలకు

# ఏలేరు ముంపువాసులు

### బాధితులతో మాట్లాడిన డి. సిఎం పవన్ కల్యాణ్

### అందరినీ ఆదుకుంటామని హామీ

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** సోమవారం మధ్యాహ్నం కాకినాడ జిల్లాలోని ఏలేరు రిజర్వాయర్ వరద ప్రాంతాల్లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పర్యటించారు. పిఠాపురం నియోజక వర్గం గొల్లప్రోలులోని జగనన్న కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడారు. ఏలేరు రిజర్వాయర్ పరిస్థితిపై ఎప్పటికప్పుడు కాకినాడ కలెక్టర్ షణ్మోహన్ సగిలితో మాట్లాడుతూనే ఉన్నానని, ముంపు ప్రభావిత ప్రాంతాల్లో ఉన్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. సుద్ధగడ్డ వాగు సమస్యకు ఇక్కడి ఎమ్మెల్యేగా పూర్తిస్థాయి పరిష్కారం చూపుతానని పవన్ కల్యాణ్ హామీ ఇచ్చారు.

గత ప్రభుత్వం జగనన్న కాలనీలు పేరుతో చేసిన తప్పులకు ప్రజలు నష్టపోయారని, ఆ తప్పులను కూటమి ప్రభుత్వంలో మేము సరిచేయాల్సిన అవసరం ఏర్పడిందని చెప్పారు. >>2

## జగన్ పాస్‌పోర్టు కేసులో తీర్పు రిజర్వు

**విజయవాడ,సెప్టెంబరు 9, ప్రభాతవార్త ప్రతినిధి:** మాజీ ముఖ్యమంత్రి,వైకాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహనరెడ్డి పాస్‌పోర్టు కేసులో తీర్పును ఏపీ హైకోర్టు రిజర్వ్ చేసింది. ఈ నెల11వ తేదిన హైకోర్టు తీర్పును వెలువరించనున్నది, సార్వత్రిక ఎన్నికల్లో జగన్ అధికారం కోల్పోవడంతో ఆయన డిప్లొమేటిక్ పాస్‌పోర్టు రద్దయింది. దీంతో ఆయన జనరల్ పాస్‌పోర్టు కోసం దరఖాస్తు చేసుకున్నారు.కోర్టు నుంచి ఎన్‌వోసీ కావాలని పాస్‌పోర్టు కార్యాలయం అడిగింది. దీంతో జగన్ విజయవాడ ప్రజాప్రతినిధు కోర్టులో పిటిషన్ దాఖలు చేసారు.ఏడాదికి పాస్‌పోర్టు ఇవ్వాలని ప్రజాప్రతినిధుల కోర్టు ఆదేశాలు జారీ చేసింది.తనకు అయిదేళ్ళపాస్‌పోర్టు కావాలంటూ జగన్ హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్ విచారణ జరిపిన న్యాయస్థానం సుదీర్ఘవాదనలు విన్న అనంతరం తీర్పును వాయిదా వేసింది.



సోమవారం న్యూఢిల్లీలో ప్రధాని నరేంద్రమోడీతో భేటీ అయిన అబుదాబి యువరాజు

# బంధం బలోపేతం

### అబుదాబి యువరాజుతో ప్రధాని మోడీ భేటీ

### పరస్పర సహకారంపై విస్తృత చర్చలు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 9:** ప్రధాని నరేంద్రమోడీ మూడోసారి పాలన పగ్గాలుచేపట్టినతర్వాత మొట్టమొదటిసారిగా అబూదాబి యువరాజు భారత పర్యటనకు వచ్చారు, రెండుదేశాలమధ్య ఉన్న వ్యూహాత్మకసంబంధాలను మరింతగా బలోపేతం చేసుకునేందుకుగాను ఈపర్యటన చేస్తున్నారు. ముందురోజే ఢిల్లీకిచేరుకున్న అబూదాబి యువరాజు షేక్ ఖాలేద్ బియన్ మహ్మద్ బిన్ జాయేద్ అల్‌నహ్యాన్‌కు కేంద్ర మంత్రి పియూష్‌గోయల్, విదేశాంగశాఖ ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్‌లు సాదర స్వాగతం పలికారు. అలాగే హైదరాబాద్ హౌస్‌లో ప్రధాని నరేంద్రమోడీ యువరాజుతో భేటీ అయ్యారు. ఆత్మీయ ఆలింగనంతో ప్రధాని యువరాజుకు స్వాగతం పలికారు. వీరిరువురిమధ్య జరిగిన చర్చల్లో అనేక ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలు, వాణిజ్యప్రతిపాదనలు చర్చకువచ్చాయి. భారత్ యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌తో ఉన్న ద్వైపాక్షిక సంబంధాలు, విభిన్న రంగాల్లో రెండుదేశాలమధ్య పరస్పర సహకారం అన్న అంశాలుఏ చర్చకువచ్చాయి.

ప్రధాని మోడీ 2015 ఆగస్టులో యుఎఇ పర్యటనకువెళ్లారు. రెండుదేశాలమధ్య అప్పటి నుంచి సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం విస్తృతంగా పెరిగింది. రెండుదేశాలు కూడా 2022 ఫిబ్రవరిలో సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందంపై సంతకాలుచేసాయి. అలాగే స్థానిక కరెన్సీ సెటిల్‌మెంట్ వ్యవస్థపైనా 2023 జులైలో ఒప్పందం జరిగింది. యునైటడ్ అరబ్ ఎమిరేట్స్ దిర్హాంతో పాటు భారతరూపాయి చెలామణిని కూడా అనుమతించారు. రెండుదేశాలమధ్య వాణిజ్య పరంగా చూస్తే 85 బిలియన్ డాలర్లమేర జరుగుతున్నట్లు విదేశాంగప్రతినిధి జైస్వాల్ ప్రక >>2

## జిఎస్టీ సమావేశంలో 8 ప్రతిపాదనలు

**విజయవాడ.సెప్టెంబరు9,ప్రభాతవార్తప్రతినిధి:** ఢిల్లీలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నేతృత్వంలో 54వ జీఎస్టీ మండలి సమావేశం జరిగింది.ఈ సమావేశంలో ఏపీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ పాల్గొని 8 అంశాలపై ప్రతిపాదనలు చేసారు. పేదలకు, కీలక రంగాలకు ఊరటనిచ్చేలా జీఎస్టీ వెసులుబాటు కోరుతూ ప్రతిపాదనలు చేసారు.ఏపీకి ప్రయోజనం కలిగే విధంగా కొన్ని అంశాలపై జీఎస్టీ మినహాయింపు కోరారు. వచ్చే జీఎస్టీ సమావేశం ఏపీలో పెట్టాలని నిర్వాహకులకు పయ్యావుల ఆహ్వానించారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల కార్పోరేషన్ సేవలకు జీఎస్టీ మినహాయింపు కల్పించాలని విజ్ఞప్తి చేసారు.

# బుడమేరు ప్రాంతాల్లో రెడ్ అలర్ట్

**విజయవాడ సెప్టెంబరు 9 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎగువ ప్రాంతాల్లో వాతావరణ ప్రభావంతో వర్షాలు అధికంగా పడుతున్న నేపథ్యంలో ఎన్టీఆర్ జిల్లా మైలవరం, నూజివీడు ప్రాంతాల్లో కొన్ని వాగులకు వరద నీరు పెరుగుతుంది. అయితే ఈ నీరు బుడమేరులో కలిసే అవకాశంఉన్నందున ఆ యేరు పరివాహక ప్రాంతాల్లోని లోతట్టు ప్రదేశాల్లో నివసిస్తున్న ప్రజలు వెంటనే సురక్షిత ప్రదేశాలకు తరలివెళ్లాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర సోమవారం ఉదయం ఆదేశాలు జారీ చేశారు. పరివాహక ప్రాంతంలో నిరంతరం భారీ వర్షాలు కురుస్తున్నాయన్నారు. దీంతో బుడమేరుకు ఏ క్షణమైనా ఆకస్మిక వరదలు వచ్చే అవకాశం ఉందనిచెప్పారు. గుణదల, సింగ్‌నగర్ పరిసర ప్రాంతాల ప్రజలందరై వెంటనే సురక్షిత ప్రదేశాలకు తరలివెళ్లాలని ధ్యానచంద్ర ఆదేశించారు. ఈ ప్రాంతాల్లో పునారవాస కేంద్రాలకు బాధితులను తరలించేందుకువీలుగా సహయక సిబ్బందిని అధికార యంత్రాంగం సంసిద్ధం చేసింది.

**బుడమేరు కుట్రకోణంపై దర్యాప్తు: మంత్రి కొల్లు రవీంద్ర**

ఎపి ప్రజలకు 2024 సెప్టెంబరు 9 నిజమైన దీపావళి అని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు.ఎన్టీఆర్ జిల్లా విజయవాడ కలెక్టరేట్‌లో సోమవారం మంత్రి కొల్లు రవీంద్ర మీడియాతో మాట్లాడారు. గత ఏడాది ఇదే సెప్టెంబరు 9 సమయానికి చంద్రబాబును జైల్లో పెట్టి ఇబ్బందులకు గురి చేశారు. కానీ ప్రజలు పట్టిన బ్రహ్మరథంతో నేడు వారి కోసం అహర్నిశలు కష్టపడుతున్నారు. పండగ రోజుల్లో కూడా రాష్ట్ర ప్రజల కోసం పరితపిస్తున్న వ్యక్తి సిఎం చంద్రబాబు. 9 రోజులుగా విజయవాడలోనే ప్రభుత్వ యంత్రాంగం. యుద్ధ ప్రాతిపదికన పారిశుద్ధ్య పనులు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే విజయవాడలో ప్రస్తుత పరిస్థితులు, బ్యారేజీని డ్యామేజ్ చేయాలని చూశారు. దీనిపై సమగ్ర >>2



వలనగడ్డ వాగువద్ద కొటుకోనిపోయిన రోడ్డు

# పొంగిపొర్లుతున్న ఎగువ ప్రాజెక్టులు

### గేట్లు ఎత్తడంతో చింతూరు వద్ద శబరి ఉగ్రరూపం

### వాయుగుండం అల్లూరి జిల్లాకు గండం

### విరిగిపడ్డ కొండచరియలు-మునిగిన జాతీయ రహదారులు

### ఒకరు మృతి-ముగ్గురికిగాయాలు-జనజీవనం అతలాకుతలం

**చింతూరు సెప్టెంబర్ 9 ప్రభాతవార్త :** తుఫాను ప్రభావంతో ఛత్తీస్‌ఘడ్ -ఒరిస్సాతో పాటు అల్లూరి జిల్లాలో గత 36 గంటలుగా కుంభ వృష్టి కురుస్తోంది.వర్షం ధాటికి చింతూరు వద్ద శబరి నది ఉగ్రరూపం దాల్చి లోతట్టు ప్రాంతాలను ముంచెత్తింది. భద్రాచలం-విశాఖ రహదారిపై మొత్తం 12 చోట్ల ఘాట్ రోడ్డుపై కొండచరియలు విరిగిపడి రహదారి సౌకర్యం లేకుండా పోయింది.అనేక చోట్ల రోడ్లు తెగిపోయి రకపోకలు నిలిచిపోయాయి. అల్లూరి జిల్లా డొంకరాయి డ్యాంకు ప్రధాన నీటి వనరు అయిన వలసగడ్డ వాగుకు ఆదివారం అర్ధరాత్రి నుండి రికార్డు సాయిలో వరదరావటంతో వంతెన పైనుండి డొంకరాయి డ్యామ్‌లోకి భారీ వృక్షాలు కొట్టుకొచ్చాయి.వంతెన అప్రోచ్ కొట్టుకోని పోయింది.డొంకరాయి నుంచి సీలేరుకు రహదారి సౌకర్యం లేకుండా పోయింది.డొంకరాయి డ్యామ్ నుండి 7గేట్లను ఎత్తి 110000క్యూసెక్కుల వరద నీటిని సీలేరు నదిలోకి విడుదల చేయటంతో శబరినది చింతూరు వద్ద ఉగ్రరూపం దాల్చింది. 1986లో మాత్రమే ఇటువంటి పరిస్థితి వచ్చిందని, తాజా వరదలతో మోతుగూడెం-పొల్లూరు మధ్య రహదారి మునిగిపోయింది.సీలేరు నది ప్రవాహవేగాన్ని,చింతూరు వద్ద శబరి నది వేగాన్ని చూస్తె వోళ్ల జలదరించేలా ఉంది పరిస్థితి. చింతూరు వద్ద శబరి నది నీటి మట్టం సోమవారం ఉదయం 29 అడుగులు ఉండగా సాయంత్రానికి 40అడుగులు దాటింది అంటె పరిస్థితి ఎంత భయానకంగా ఉందో అర్ధం చేసుకోవచ్చు.

ఎపి నుంచి ఒరిస్సాలను కలిపే జాతీయ రహదారి యన్.హెచ్.326 నీటమునిగిపోయింది.చింతూరు మండలం చట్టి,వీరాపురం వద్ద జాతీయ రహదారి యన్.హెచ్.30 వరద నీటిలో మునిగి పోయింది. వేలాది ఎకరాల్లో వరినాట్లు మునిగిపోయాయి. ఒరిస్సాలోని శబరి నది ఎగువ ప్రాంతాల్లో ఉన్న అన్ని ప్రాజెక్టులు నిండుకుండలా మారటంతో గేట్లను ఎత్తి వరదనీటిని దిగువకు >>2



సోమవారం ముంబయిలో గణేశ నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, సిఎం ఫడ్నవిస్ తదితరులు

# సికింద్రాబాద్ నుంచి మరో వందే భారత్ రైలు

## 15న లాంఛనంగా ప్రారంభించనున్న ప్రధాని మోదీ

**హైదరాబాద్ (తార్నాక), సెప్టెంబరు 9 ప్రభాతవార్త:** భారతీయ రైల్వేలు ప్రవేశపెట్టిన వందే భారత్ రైళ్లకు ప్రయాణికుల నుంచి మంచి ఆదరణ లభిస్తోంది. ఈ నేపథ్యంలో రైల్వే శాఖ కొత్తగా మరికొన్ని రూట్లలో వందే భారత్ రైళ్లను ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకోస్తోంది. ఇప్పటికే తెలుగు రాష్ట్రాల్లో పలు వందేభారత్ రైళ్ల నడుస్తున్న సంగతి తెలిసిందే. సికింద్రాబాద్-తిరుపతి, సికింద్రాబాద్-విశాఖపట్నం, విజయవాడ-చెన్నై, కాచిగూడ-బెంగళూరు మధ్య ఈ రైళ్ల ప్రయాణిస్తున్నాయి. ఇప్పుడు మరో వందే భారత్ రైలు అందుబాటులోకి రానుంది. సికింద్రాబాద్ నుంచి మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌కు కొత్తగా వందేభారత్ రైలు నడువనుంది. ఈ రెండు నగరాల మధ్య 578 కి.మీ దూరం ఉండగా కేవలం 7 గంటల 20 నిమిషాలల్లోనే గమ్యస్థానాలకు చేర్చనుంది. ఈ రైలు ఉదయం 5గంటలకు నాగ్‌పూర్ నుంచి బయలు దేరి అదే రోజు మధ్నాహ్నం 12.15 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. తిరగి మధ్నాహ్నం ఒంటి గంటకు సికింద్రాబాద్ నుంచి బయలు దేరి రాత్రి 8.20 గంటలకు గమ్యస్థానానికి చేరుకుంటుంది.
ఈ రైలు సేవాగ్రామ్, చంద్రాపూర్, రామగుండం, కాజీపేట్ స్టేషన్లలో మాత్రమే ఆగనుందని అధికారులు వెల్లడించారు. ఈ రైలును సెప్టెంబర్ 15న ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రారంభించనున్నారు.ఇప్పటికే నాగ్‌పూర్ నుంచి రెండు వందేభారత్ రైళ్ల నడుస్తుండగా ఇప్పుడు నాగ్‌పూర్....సికింద్రాబాద్ రైలుతో పాటు నాగ్‌పూర్....పూణె రైలు కూడా సెప్టెంబర్‌న ప్రారంభం కానుంది.

# మహిళలు ఇంటికేపరిమితం కావాలని భావించే ఆర్‌ఎస్‌ఎస్

## టెక్సాస్ వర్సిటీ సదస్సులో రాహుల్ గాంధీ

**డల్లాస్(యుస్), సెప్టెంబరు 9:** బిజెపి సైద్ధాంతిక గురువు ఆర్‌ఎస్‌ఎస్ నిరంతరం మహిళలు ఇంట్లోనే ఉండాలని భావించే ఛాందసవాద సంస్థగా కొనసాగుతోందని, బిజెపికి కూడా అందుకు తీసిపోలేదని లోక్‌సభలో ఇండియా కూటమి నాయకుడు రాహుల్ గాంధీ సంచలన వాఖ్యలుచేసారు. అమెరికా పర్యటనలోభాగంగా డల్లాస్‌లో జరిగిన బహిరంగ సదస్సులో ఆయన పాల్గొని ప్రసంగించారు. బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్‌తో పాటు విభిన్న అంశాలన్నింటిపైనా రాహుల్ తనప్రసంగంలో ప్రస్తావించారు. టెక్సాస్ యూనివర్సిటీలో భారత సంతతికి చెందిన ప్రజానీకంనుద్దేశించి ఆయన ప్రసంగించారు. తన ప్రసంగంలో రాహుల్ ఆర్‌ఎస్‌ఎస్‌పై ప్రత్యేకప్రస్తావన తెచ్చారు. ఆర్‌ఎస్‌ఎస్ ఎప్పుడూ భారత్ ఒక ఆలో చనగా భావిస్తుందని, కాంగ్రెస్ బహుళ ఆలోచనల సమాహారంగా ఉంటుందని అందువల్లనే రెండింటిమధ్య భావసారూప్యత వీలుపడదని అన్నారు. లోక్‌సభ ఎన్నికల ఫలితాలపై మాట్లాడుతూ ఎన్నికల ఫలితాలు వెలువడినతర్వాత బిజెపి అంటే భయం తొలగిపోయిందని ఫలితాల మరునిమిషంలోనే బిజెపి అంటే ఎవ్వరూ భయపడిన స్థితికి వచ్చారని ఆయన అన్నారు. బిజెపి అన్నా ప్రధానిమోడీ అన్నా ఎవ్వరూ భయపడే పరిస్థితి లేదని అన్నారు.ఇండియా కూటమి భారీ విజయం సాధించిందని, కేవలం రాహుల్ గాంధీనో లేక కాంగ్రెస్ పార్టీఓసాధించలేదని, భారత ప్రజలు రాజ్యాంగంపై దాడిచేయడాన్ని అంగీకరించలేదని అన్నారు. విద్యార్థులతో నిర్వహించిన ముఖాముఖీలోకూడా రాహుల్ తన అభిప్రాయాలు నిష్కర్షగా చెప్పారు.

# ప్రత్యేక బృందాలు

>> లను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలోని ప్రభుత్వం ధీటుగా ఎదుర్కొంటోందన్నారు. ఈ ఉపద్రవాన్ని ఎదుర్కోవడంలో వయసు, ఆరోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా బస్సులోనే ఉంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చూపిస్తున్న చొరవ, కృషి, పనితీరు భవిష్యత్ తరాలకు, నాలాంటి ప్రజాప్రతినిధులకు ఆదర్శమని కొనియాడారు. వరదల నేపథ్యంలో ఐఎఎస్ అధికారులు, ఉన్నతాధికారులు, మంత్రులు, ప్రజా ప్రతినిధులు అధికార పార్టీ యంత్రాంగం, సచివాలయ సిబ్బంది ఇలా ప్రతి ఒక్కరూ నిరంతరం పర్యవేక్షిస్తూ సమస్య పరిష్కారం దిశగా పాటుపడుతున్నారు.

# ముంపువాసులు

>>గొల్ల ప్రోలులోని జగనన్న కాలనీ స్థలాన్ని లోతట్టు ప్రాంతంలో కొనేశారు. రూ.30 లక్షలకు ఎకరా భూమి మార్కెట్ ధరను రూ.60 లక్షలు చెల్లించి కొన్నారని విమర్శించారు. ఏలేరు రిజర్వాయర్ వరద పరిస్థితిపై ఎప్పటికప్పుడు సమీక్షించి తగు సూచనలు ఇస్తున్నామని ప్రజల బాధలు వెతలు స్వయంగా పరిశీలించేందుకే ఈ రోజు ఆరోగ్యం సరిగా లేకపోయినా క్షేత్రస్థాయి పరిశీలనకు వచ్చానని పవన్ కల్యాణ్ తెలిపారు. గత ప్రభుత్వంలో పంచాయతీలు పూర్తిగా నిర్వీర్యం అయ్యే పరిస్థితి వచ్చిందని కష్టాల్లో ఉన్న పంచాయతీలను ఆదుకోవడం బాధ్యతగా తీసుకున్నానన్నారు. బుడమేరుకు సంబంధించిన అక్రమ నిర్మాణాలపై హైడ్రా వంటి వ్యవస్థ కంటే ముందుగా ఆక్రమణలు చేసిన వారితో మాట్లాడాలని బుడమేరు ఆక్రమణలు చాలా మంది తెలిసో తెలియకో చేసిన వారు ఉన్నారు. ఆక్రమణ స్థలం అని తెలియక కొన్నవారు కూడా ఉన్నారు. ముందుగా ఆక్రమణలు గుర్తించి అందరితో కలిసి కూర్చుని మాట్లాడి చర్యలు తీసుకుంటే మంచిది అన్నది నా వ్యకిగత అభిప్రాయమన్నారు.

# బంధం బలోపేతం

>> టించారు. యుఎఇలో భారత సంతతికి చెందిన ప్రజలు కూడా 3.5 మిలియన్లమంది ఉన్నారు. జి20 భారత్ అధ్యక్షతన జరిగిన సదస్సుకు యుఎఇని విశిష్ట అతిథిగా ఆహ్వానించారు. 2023 ఫిబ్రవరిలో భారత్,యుఎఇ, ఫ్రాన్స్ (యుఎఫ్ఐ) త్రైపాక్షిక కూటమి లాంఛనంగా ప్రారంభించారు. భారత్ క్రియాశీలక మద్దతుతో యుఎఇ షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్‌లో చేరింది. అలాగే బ్రిక్స్ కూటమిలో కూడా సభ్య దేశంగా గత ఏడాదిజనవరిలో భారత్ మద్దతుతోనే చేరింది. గడచిన కొన్నేళ్లుగా రెండుదేశాలమధ్య రక్షణరంగ సహకారం కూడాభారీగా పెరిగింది. భారత్ యుఎఇల సైనిక కసరత్తులు రాజస్థాన్‌లో డిజర్ట్ సైక్లోన్‌పేరిట ఈ ఏడాది జనవరిలో నిర్వహించారు.

# భారీ వర్షసూచన

>> నగరం, పార్వతీపురం మన్యం జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురవొచ్చని హెచ్చరించారు. అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, తూర్పుగోదావరి జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేస్తున్నారు. సముద్రం మారిందని, గంటకు గరిష్టంగా 70 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని విశాఖ వాతావరణ కేంద్రం ముఖ్య అధికారి కెవిఎస్ శ్రీనివాస్ తెలిపారు. గురువారం వరకు మత్స్యకారులు వేటకు వెళ్లరాదని హెచ్చరించారు. కళింగపట్నం, విశాఖపట్నం, గంగవరం, కాకినాడ పోర్టుల్లోమూడో నంబరు హెచ్చరికలు, మచిలీపట్నం, నిజాంపట్నం, కృష్ణపట్నం పోర్టుల్లో ఒకటో నంబరు హెచ్చరికలు జారీ చేశారు.మరో పక్క ఎన్టీఆర్,కృష్ణాజిల్లాల్లో మున్నేరు.ఇతర వాగులు,వంకల వరద తగ్గుముఖం పట్టాయి.దీంతో ఇప్పుడిప్పుడే పంటల పొలాల్లో నీరు తీస్తుంది.వీధుల్లో బురదను శుభ్రం చేసుకుంటున్నారు.మాగాణితో సహా నీటి మునిగిపలు పైర్లు కుళ్లిపోయిన పరిస్థితులున్నాయి.చెరువులు నిండా నీటితో సిరంగా ఉన్నాయి.పలు రోడ్లపై గండ్లు,గతుకులు బయటపడుతున్నాయి,మరో పక్క ఇప్పటి వరకు భారీ వరదలకు 47 మంది మరణించినట్లు ప్రభుత్వ అధికార యంత్రాంగం ప్రకటించింది.వారిలో ఇద్దరు గల్లంతయ్యారు.ఒక్క ఆదివారమే మృతుల్లో 13మంది శవాలు లభ్యమయ్యాయి.ఒక్క విజయవాడలోను.నగర శివారుల్లో ఎన్టీఆర్ జిల్లా పరిధిలోని ప్రాంతాల్లో 35 మంది మరణించారు.ఒక్కరు గల్లంతయ్యారు.పంట నష్టం ఇప్పటికే మాగాణి,ఇతర పైర్లు.,ఉద్యాన పంటలు కలిపి 3.25లక్షల హెకార్టులపై ఉందని అధికారులు చెబుతున్నారు.

**బంగాళాఖాతంలో తీవ్ర వాయుగుండం కోస్తాంధ్రకు భారీ వర్ష సూచన**

వాయువ్య పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం తీవ్రంగా బలపడిందని వాతావరణ శాఖ కేంద్రం అధికారులు తెలిపారు. ఇది ఉత్తర, వాయువ్య దిశగా గంటకు 6 కిలోమీటర్ల వేగంతో కదులుతోంది. ఒడిశాలోని పూరీకి 70 కిలోమీటర్లు, గోపాలపూర్‌కు 140 కిలోమీటర్లు కళింగపట్నం కు 240, దిఘాకు 290 కి.మీ దూరంలో కేంద్రీకృతమై ఉంది. ఇది వాయవ్య దిశగా ఈ మధ్యాహ్నానికి ఒడిశాలోని పూరీ సమీపంలో తీరం దాటే అవకాశముంది. రుతుపవన ద్రోణి బంగాళాఖాతంలో ఉన్న వాయుగుండం కేంద్రం వరకు కొనసాగుతోంది. ఈ ప్రభావంతో కోస్తాంధ్రలోని పలు జిల్లాల్లో నేడు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. విజయనగరం, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో కొన్నిచోట్ల భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.


# వినాయక నిమజ్జనంలో అపశ్రుతి

## ఒకరు మృతి, మరొకరు గల్లంతు

**వాకాడు, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా వాకాడు మండలం తూపిలిపాలెం సముద్రంకి వినాయక నిమజ్జనానికి వచ్చిన నాయుడుపేట గ్రామానికిచెందిన ముగ్గురుయువకులు సముద్రంలో గల్లంతయ్యారు. పోలీసుల కథనం మేరకు సోమవారం నాయుడుపేట గ్రామానికి చెందిం ముగ్గురు యువకులు వినాయక నిమజ్జనానికి వచ్చారు. ముగ్గురు కలిసి సముద్రంలో దిగడంతో ఫయాజ్ (22) అక్కడికక్కడే మృతి చెందాడు. మునిరాజ ఇప్పటివరకు కనిపించలేదు. మూడో యువకుడు గజ ఈతగాళ్ల సహాయంతో వెలికి తీశారు. వాకాడు ప్రభుత్వ ఆసుపత్రికి ఫయాజ్ మృతదేహాన్ని తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నాగబాబు తెలిపారు.

# బుడమేరు ప్రాంతాల్లో రెడ్ అలర్ట్

>> విచారణ జరుగుతోంద. విజయవాడ కలెక్టరేట్లోనే ఉండి సీఎం సహాయక చర్యలు చేపడతుంటే విమర్శలు చేస్తున్నారు. ప్రజల కోసం ప్రతి నిమిషం కష్టపడుతున్నారు. ముంపు ప్రాంతాల్లో తాగునీరు, ఆహారం, పాలు మెడిసిన్స్ తదితర నిత్యావసరాలు సరఫరా జరుగుతున్నాయి. చంద్రబాబు తన ఇల్లు కాపాడుకోవడం కోసం ఇక్కడకు వచ్చారని విమర్శిస్తున్నారు. విజయవాడలో ప్రస్తుత పరిస్థితులకు గత ప్రభుత్వమే కారణం. బ్యారేజీని కూడా డ్యామేజీ చేయాలని చూశారు. దీని వెనుక ఎంతటి వారు ఉన్నా వదిలే ప్రసక్తి లేదన్నారు.



సోమవారం సిఎం చంద్రబాబుకు విరాళం చెక్కును అందిస్తున్న లలితా జ్యుయెలర్స్ అధినేత కిరణ్ కుమార్

## వరదబాధితులకు లలితా జ్యుయెలర్స్

# రూ. కోటి విరాళం

## సిఎం చంద్రబాబుకు చెక్‌ను అందించిన లలితా అధినేత కిరణ్ కుమార్

**విశాఖపట్నం, సెప్టెంబరు 9 ప్రభాతవార్త:** ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదలతో తీవ్రంగా నష్టపోయిన విజయవాడ ప్రజలకు అండగా నిలిచేందుకు లలితాజ్యుయెలర్స్ కోటి రూపాయలు చెక్కును సిఎం చంద్రబాబునాయుడికి సోమవారం అందజేసారు. ఈ మేరకు లలితా జ్యుయెలర్స్ అధినేత కిరణ్‌కుమార్ చంద్రబాబును సోమవారం విజయవాడ కలెక్టరేట్ వద్ద కలిసారు. ఈసందర్భంగా కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఆంధ్రలో 24 షోరూమ్‌లు ఉన్నాయని తాను ఎప్పుడూ ఇటు వంటి వరదలు చూడలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. ఎపి సిఎం గత కొద్ది రోజులుగా కనీసం ఇంటికి వెళ్లకుండా కలెక్టర్ కార్యాలయంలోనే ఉండి సహాయ చర్యలలో పాల్గొనడం గొప్పవిషయమని తెలిపారు. తొందరగా విజయవాడ కోలుకోవాలని ఆకాంక్షించారు.




సోమవారం వరద బాధితులకు కిట్లను పంపిణీ చేస్తున్న ఎంపి కేశినేని చిన్ని, ఎమ్మెల్యే బొండా ఉమా

## వరద బాధితులకు

# యుబిఐ ఆపన్నహస్తం

## పంపిణీ చేసిన ఎంపి కేశినేని చిన్ని, ఎమ్మెల్యే బొండా ఉమా

**విజయవాడ, సెప్టెంబరు 9, ప్రభాతవార్త :** విజయవాడలో సంభవించిన వరద ప్రభావిత ప్రాంతాల్లో బాధితులకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆపన్నహస్తం అందించింది. విజయవాడ ఎంపి కేశినేని చిన్ని, ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావుల చేతుల మీదుగా బాధితులకు కిట్లను పంపిణీ చేశారు. 5కెజీల బియ్యం, 2చీరెలు, రెండు పంచెలు, 1తువ్వాలు, 1 బెడ్‌షీట్, 1కెజీ పప్పు, 1కెజీ షుగర్, 1కెజీ ఉల్లి, 1కెజీ ఆయిల్, పసుపు, కారంలతో కూడిన 500 కిట్లను ఎంపి, ఎమ్మెల్యేలు సోమవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జోనల్ హెడ్ సివిఎన్ భాస్కర్ రావు, ఇతర అధికారులు శారదా మూర్తి, ఎం.శ్రీధర్, హరీష్, ఐఎస్ఎస్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరి అరెస్టు

>>లకు బ్యారేజీ దెబ్బతినడంతో ప్రభుత్వం పునర్నిర్మాణం చేసి మాజీ ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు పేరును పెట్టడం జరిగిందన్నారు. ఆపై 1957 నుంచి దాదాపు 13.8 లక్షల ఎకరాలకు సాగునీరు, లక్షలాది ప్రజలకు తాగునీరు ప్రకాశం బ్యారేజీ ద్వారా అందుతున్నాయి. ఈ బ్యారేజీ ఉమ్మడి కృష్ణా, గుంటూరు ప్రకాశం పశ్చిమగోదావరి జిల్లాలకు వరప్రదాయనిగా నిర్విరామంగా సేవలందిస్తోంది. ఆ విధంగా పాత ఆనకట్ట వంద సంవత్సరాలు, కొత్త ఆనకట్టకు దాదాపు 70 సంవత్సరాల చరిత్ర ఉంది. అంటే దాదాపు 170 సంవత్సరాల ఘన చరిత్ర ప్రకాశం బ్యారేజీకి ఉంది. 11,42,00 క్యూసెక్కుల వరద నీరు వచ్చిన కీలక పరిస్థితిలో ఐదు పడవలు ప్రకాశం బ్యారేజీని ఢీకొనడం వెనుక కుట్ర కోణం వుందనే అభిప్రాయం అందరిలోనూ ఉంది. ఘటనపై వాస్తవాలను వెలికి తీసేందుకు దర్యాప్తు సంస్థలు ముమ్మర విచారణ సాగిస్తున్నాయి.

# నేనున్నది ప్రజలకోసమే..

>>పారు. అంటువ్యాధులు ప్రబలకుండా పూర్తిసాయిలో పారిశుధ్య చర్యలు చేపట్టాలని సిఎం ఆదేశించారు. మెడికల్ క్యాంపులు కొనసాగించాలని సూచించారు. భారీ వర్షాలు కురిసిన శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, కాకినాడ, ఏలూరు, తూర్పుగోదావరి కలెక్టర్లతో మాట్లాడి పలు సూచలనలు చేసిన సిఎం చంద్రబాబు ఎర్రకాల్వకు వరద వచ్చే ఇన్‌ఫ్లో అవుట్‌ఫ్లో బ్యాలెన్స్ చేసుకోవాలన్నారు. ముందస్తు చర్యలు తీసుకోవడం వల్ల ప్రాణ, ఆస్తి నష్టాన్ని నివారించవచ్చన్నారు.

**ఆక్రమణలు తొలగించేలా పటిష్ట చట్టం తెస్తాం**

పశ్చిమ మధ్య, వాయవ్య బంగాళాఖాతంపై ఏర్పడిన తీవ్ర అల్పపీడం మరింత బలపడి వాయుగుండంగా మారిందని భారత వాతావరన సంస్థ అమరావతి విభాగం తెలిపింది. పశ్చిమ వాయవ్య దిశగా కదులుతోందని రాగల 24 గంటల్లో తీవ్ర వాయుగుండంగా మారే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. ఈ క్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఆక్రమణలు తొలగించేలా పటిష్ట చట్టం తెస్తామని అన్నారు. అంతేకాకుండా బుడమేరు ఆక్రమణలు తొలగిస్తామని చెప్పారు. కొంతమంది ఆక్రమణల కారణంగా లక్షల మంది ఇబ్బంది పడుతుంటే చూస్తూ ఊరుకోమని పేర్కొన్నారు. కొల్లేరులో ఆక్రమణలు వల్ల నీరు వెనక్కి తన్నే పరిస్థితి ఉంది. దీనిని పరిశీలించి ఆక్రమణలు కొట్టేస్తామన్నారు. రాజకీయ అండతో కొందరు విచ్చలవిడిగా చేశారు. ప్రజా భద్రత కంటే ఈ ప్రభుత్వానికి ఏదీ ముఖ్యం కాదు ముఖ్యమంత్రి తెలిపారు. ప్రజల్లో నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు ఏం చేయాలో అన్నీ చేస్తున్నాం.. 5 ఏళ్లలో డ్రైన్లన్నీ నాశనం చేశారని దుయ్యబట్టారు. అన్నీ కూడా ఆధునీకరిస్తాం అని చంద్రబాబు చెప్పారు.

# ఎగువ ప్రాజెక్టులు

>> వదులు తున్నారు. ఛత్తీస్‌ఘడ్‌లోని సుకుమా, దంతెవాడ, బీజాపూర్, జగ్దల్‌పూర్‌తో పాటు మొత్తం 7జిల్లాలో గత 36గంటలుగా ఎడతెరిపిలేకుండా వర్షం కురుస్తుండటంతో అనేక రోడ్లు నీటమునిగి రహదారి సౌకర్యాలు దెబ్బతిన్నాయి.ఛత్తీస్‌ఘడ్,ఒరిస్సాల్లో కురిసే భారీ వర్షాల కారణంగా శబరి నదిలో వరద ఉధృతి కొనసాగుతుంది.భద్రాచలం వద్ద గోదావరి నది నీటిమట్టం కేవలం 30అడుగులు మాత్రమే ఉండటంతో పెద్దగా ప్రమాదం లేదని భావిస్తున్నారు. అయినా తుఫాను ప్రభావం మరో రెండు మూడు రోజులు కొనసాగితె పరిస్దితి ఆందోళన కరంగా మారే పరిస్దితి నెలకొంది. ఒరిస్సాలోని మల్కన్‌గిరిజిల్లాలో 18సెంటిమీటర్లు వర్షపాతం నమోదు అయ్యింది.ఛత్తీస్‌ఘడ్‌లోని సుకుమా జిల్లా 118మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు అయ్యింది. అల్లూరి జిల్లా జికె వీధి మండలం గాలిగొండ పంచాయితీ పరిధిలో చత్రాపల్లి గ్రామములో కొండచరియలు విరిగిపడి కొర్రా కుమారి (25) అనే యువతి మృతిచెందగా మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు.మొత్తం ఆరుగృహాలు ధ్వంసం అయ్యాయి.చింతూరు మండలం తూలుగొండ,చట్టి గ్రామాల్లో వర్షం దాటికి రెండు ఇండ్లు కూలిపోయాయి.ఒకవైపు ఎడతెరిపలేని వర్షం,శబరి నది వరద ఉధృతితో చింతూరు, వి.ఆర్. పురం మండలాల మధ్య రహదారి నీటిమునిగిపోయి రవాణా సౌకర్యాలు నిలిచిపోయాయి. గోదావరి ప్రభావం లేకుండా శబరినది ఈస్థాయిలో ప్రవహించటంతో ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.చింతూరులోని లోతట్టు ప్రాంతాల ప్రజలు పిల్లా పాపలతో సురక్షిత ప్రాంతాలకు తరలిపోతున్నారు.మరో భయంకరమైన అంశం ఏమిటంటె ఇదే వేగంతో శబరినది లోతట్టు ప్రాంతాలపై విరుచుకోని పడితె లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ఇండ్లు మొత్తం కూలిపోయే ప్రమాదం ఉంది. ఎప్పుడు వరదలు వచ్చినా గోదావరి బ్యాక్ వాటర్ వస్తుంది తప్ప గతంకు భిన్నంగా కృష్ణానది పరివాహక ప్రాంతాలను బుడమేరు ముంచినట్టు శబరి పరివాహా ప్రాంతాలను సీలేరునది వరద ముంచేసేలా ఉంది పరిస్దితి.దాంతో సామాన్లతో తరలిపోతున్న ప్రజలు తమ ఇండ్లు ఉంటాయా లేదా అనే అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 10-09-2024, మంగళవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
భాద్రపదమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, శుక్లపక్షం,
సప్తమి రా.11.12
అనూరాధ రా.8.03
వర్జ్యం రా.1.57-3.38
దు.ఉ.8.31-9.20, (2) రా.11.19-12.08
శుభసమయం : ఉ.7.00-8.00,
సా.5.00-6.00
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** వృత్తి, వ్యాపారాలలో స్వల్ప లాభాలు పొందుతారు. ఆరోగ్యం విషయాలలో నిర్లక్ష్యం తగదు.

**వృషభం :** రాజకీయ, పారిశ్రామిక రంగాల వారికి కొంతవరకు అనుకూలంగా వుంటుంది. ధనలాభం.

**మిథునం:** భూముల క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు. దీర్ఘకాలిక సమస్యలనుండి బయటపడతారు.

**కర్కాటకం :** ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. పట్టుదలతో ముందుకు సాగుతారు.

**సింహం:** సన్నిహితుల నుండి ముఖ్య సమాచారం అందుతుంది. రుణాలనుండి బయటపడతారు.

**కన్య :** మిత్రులనుండి సహాయ సహకారాలు అందుతాయి. కోపతాపాలకు దూరంగా వుండండి.

**తుల :** నూతన ప్రయత్నాలలో జాప్యం జరిగినా చివరికి పూర్తిచేస్తారు. కాంట్రాక్టులు దక్కుతాయి.

**వృశ్చికం:** రాజకీయ, కళారంగాల వారికి కొంత అనుకూలంగా వుండును. స్థిరాస్తి వివాదాలు తీరును.

**ధనుస్సు:** పనులు అనుకున్నవిధంగా పూర్తిచేస్తారు. ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి.

**మకరం:** పలుకుబడి కలిగిన వ్యక్తులు పరిచయమవుతారు. సంఘంలో గౌరవం పెరుగుతుంది.

**కుంభం:** పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. క్రయవిక్రయాలలో ప్రోత్సాహం.

**మీనం :** మీలోని ప్రతిభాపాటవాలు వెలుగులోకి వస్తాయి. నూతన వస్తు-వస్త్రాలు కొనుగోలుచేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

THE GOVERNMENT OF BODOLAND
Results of 09/09/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:11
1st Prize Rs.100000/- 253494
2nd Prize Rs.7000/- 14797
3rd Prize Rs.3500/-
21161 24829 34833 36265 41403
44109 50461 83479 84289 90974
4th Prize Rs.200/-
0125 0986 1080 3135 3704
4098 6186 6478 8498 9533
5th Prize Rs.100/-
0462 1418 2407 3017 4432
6043 6330 7552 7822 8298
6th Prize Rs.50/-
0111 1904 3944 5101 6721 8646
0249 2085 3974 5208 6984 8786
0409 2108 3979 5239 7137 8802
0475 2160 4043 5274 7189 8814
0519 2206 4047 5485 7201 8817
0534 2225 4176 5512 7303 8907
0555 2413 4184 5542 7324 9280
0615 2534 4200 5693 7358 9419
0639 2554 4397 5784 7438 9500
0889 2633 4708 6018 7522 9539
0994 2750 4754 6076 8008 9609
1205 2825 4759 6117 8051 9712
1208 2988 4782 6338 8252 9717
1226 3231 4868 6385 8323 9881
1591 3240 4873 6509 8379 9984
1818 3372 4908 6549 8452
1896 3742 5038 6586 8581

SINGAM SERIES Dr No:11
1st Prize Rs.100000/- 574513
2nd Prize Rs.7000/- 66871
3rd Prize Rs.3500/-
16588 25171 36198 51504 52262
54855 80393 86109 86807 89648
4th Prize Rs.200/-
0465 1092 1277 1318 1691
2999 3851 4654 6881 7291
5th Prize Rs.100/-
0036 1307 1836 3102 3594
7323 7614 7937 8453 8996
6th Prize Rs.50/-
0074 2102 3376 5173 6708 8982
0356 2217 3420 5225 6716 9112
0557 2266 3482 5242 6797 9134
0678 2357 3534 5337 6855 9211
0764 2372 3566 5524 6883 9242
0842 2488 3758 5586 6901 9278
0886 2508 3882 5595 6973 9369
0970 2519 3994 5681 7014 9395
1029 2615 4143 5859 7025 9434
1055 2681 4181 5904 7453 9468
1071 2724 4193 6120 7676 9486
1131 2761 4291 6201 8112 9546
1312 2896 4439 6283 8323 9657
1359 3096 4560 6362 8384 9787
1851 3168 4566 6431 8462 9998
1956 3199 4573 6452 8584
1963 3319 4583 6587 8706

KUIL SERIES Dr No:11
1st Prize Rs.100000/- 578052
2nd Prize Rs.7000/- 84222
3rd Prize Rs.3500/-
22311 31963 55022 64459 69567
74191 86820 86918 90807 94243
4th Prize Rs.200/-
0542 0939 1368 3783 4565
5248 6295 6659 7230 8013
5th Prize Rs.100/-
1279 2062 2661 3378 4786
5405 6828 7309 8321 8543
6th Prize Rs.50/-
0084 1543 3272 4751 6822 8227
0088 1573 3284 4929 6878 8348
0134 1609 3287 5060 6939 8367
0215 1746 3458 5282 7001 8394
0284 1884 3646 5512 7011 8462
0421 1903 3717 5567 7076 8569
0759 2064 3734 5592 7105 8584
0762 2084 3805 5665 7201 8765
0796 2090 3823 5938 7478 8882
0895 2254 3896 6032 7481 8950
0957 2264 4003 6078 7510 9022
1005 2506 4161 6249 7513 9526
1054 2920 4316 6377 7567 9596
1291 2953 4529 6544 7646 9775
1303 3037 4563 6591 7675 9926
1489 3072 4598 6613 7820
1542 3108 4666 6742 8205

ROSA SERIES Dr No:11
1st Prize Rs.100000/- 573607
2nd Prize Rs.7000/- 18575
3rd Prize Rs.3500/-
06781 11871 16609 19580 22557
30226 50073 52631 66870 79888
4th Prize Rs.200/-
1506 2088 2494 3276 7906
8426 8525 9106 9373 9678
5th Prize Rs.100/-
0859 1861 2208 3181 6345
6612 7949 8168 8212 8885
6th Prize Rs.50/-
0116 2232 3589 5153 6922 8085
0221 2282 3778 5178 7012 8098
0248 2314 3883 5342 7070 8123
0314 2390 3908 5390 7148 8579
0361 2435 3969 5443 7226 8763
0684 2465 4063 5659 7245 8873
0945 2554 4256 5675 7273 9004
1019 2692 4379 5887 7275 9021
1188 2755 4430 6011 7305 9350
1205 2808 4570 6063 7332 9538
1390 2947 4615 6237 7480 9641
1415 3259 4730 6280 7640 9666
1747 3329 4829 6343 7775 9704
1751 3350 4920 6390 8016 9778
1917 3380 4942 6463 8026 9945
1935 3537 5014 6575 8028
2149 3564 5060 6920 8068

DEAR SERIES Dr No:11
1st Prize Rs.100000/- 294372
2nd Prize Rs.7000/- 65255
3rd Prize Rs.3500/-
17750 18712 30699 32692 35826
51231 77816 82271 84906 98864
4th Prize Rs.200/-
0732 1818 2195 2995 4502
4687 7739 8921 9226 9294
5th Prize Rs.100/-
0074 0304 3775 4340 4666
4829 5640 5646 7365 7574
6th Prize Rs.50/-
0237 1456 3195 5508 6678 8592
0348 1494 3202 5528 6810 8689
0364 1504 3213 5619 6850 8811
0532 1513 3570 5626 6889 8837
0537 1606 3720 5644 7304 8842
0543 1656 3828 5746 7612 8850
0647 1990 4218 5854 7622 8885
0746 2147 4292 5875 7698 9012
0758 2158 4345 5900 7706 9038
0768 2227 4769 5907 8081 9117
0793 2587 4923 6184 8180 9215
0861 2607 4929 6213 8236 9353
0969 2660 5054 6468 8255 9456
1106 2743 5303 6469 8293 9708
1273 2746 5325 6512 8344 9786
1301 2829 5343 6521 8409
1437 2877 5370 6535 8514

THANGAM SERIES Dr No:11
1st Prize Rs.100000/- 991510
2nd Prize Rs.7000/- 85225
3rd Prize Rs.3500/-
16128 20522 27852 50873 61448
62432 75266 75594 78401 96374
4th Prize Rs.200/-
1021 1486 2274 4302 5095
6080 6838 7820 8444 9482
5th Prize Rs.100/-
0390 1024 1366 4553 5246
5557 8049 8389 8600 9501
6th Prize Rs.50/-
0260 2002 3892 5023 6755 8300
0462 2191 4004 5191 6926 8524
0711 2194 4058 5194 6966 8630
0761 2222 4074 5279 7053 8783
0801 2442 4104 5348 7183 8788
1040 2643 4204 5543 7306 9170
1094 2764 4412 5554 7326 9229
1192 2915 4572 5649 7360 9276
1230 3000 4587 5690 7423 9322
1292 3226 4607 5798 7602 9547
1515 3403 4647 5851 7627 9567
1525 3508 4699 5988 8100 9668
1551 3654 4754 6154 8110 9721
1576 3753 4886 6233 8181 9754
1647 3760 4914 6344 8236 9784
1828 3806 4929 6392 8287
1856 3838 4960 6721 8292

THE GOVERNMENT OF BODOLAND
Results of 09/09/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:11
1st Prize Rs.100000/- 645106
2nd Prize Rs.7000/- 55084
3rd Prize Rs.3500/-
00397 19927 33165 38504 41096
65314 67599 84905 96593 97079
4th Prize Rs.200/-
0155 0578 2289 4575 5768
6220 7240 8536 9406 9751
5th Prize Rs.100/-
0976 2347 2386 4450 4839
5338 7869 8687 8959 9378
6th Prize Rs.50/-
0015 1683 3670 4678 5885 7642
0178 1687 3701 4680 6069 7780
0246 1877 3720 4730 6303 8385
0256 1994 3745 4797 6725 8398
0319 2070 3755 4881 6803 8569
0738 2153 3825 5011 6806 8612
0765 2203 3858 5139 6851 8726
0853 2334 3985 5149 7024 8837
0921 2351 4048 5366 7108 9096
0978 2535 4115 5558 7146 9165
1259 2728 4196 5569 7215 9401
1312 2825 4463 5639 7320 9520
1431 3212 4482 5644 7328 9807
1547 3257 4554 5684 7430 9857
1573 3581 4588 5704 7584 9998
1619 3618 4634 5734 7627
1622 3624 4642 5859 7636

NALLANERAM SERIES Dr No:11
1st Prize Rs.100000/- 844708
2nd Prize Rs.7000/- 90335
3rd Prize Rs.3500/-
01434 01523 10554 36745 52039
67906 70945 74542 90156 99316
4th Prize Rs.200/-
1814 2757 3154 3177 3189
3973 4155 5846 6918 9195
5th Prize Rs.100/-
1450 2095 5478 5553 6090
6828 7007 7485 8555 8838
6th Prize Rs.50/-
0177 1436 3060 5036 6501 7823
0517 1584 3097 5270 6605 7928
0528 1718 3178 5365 6705 8175
0586 1848 3545 5451 6805 8189
0705 1920 3550 5516 6825 8242
0765 2050 3622 5549 6831 8339
0787 2063 3648 5739 6959 8471
0831 2088 3851 5750 6964 8553
0993 2249 3891 5819 7073 8627
1065 2361 3947 5873 7106 8708
1073 2445 3986 5992 7125 8907
1231 2524 4077 6003 7208 8910
1244 2541 4511 6139 7269 9337
1313 2580 4824 6252 7313 9536
1339 2638 4880 6384 7404 9713
1348 2639 4919 6409 7606
1387 2958 4940 6493 7646

KUMARAN SERIES Dr No:11
1st Prize Rs.100000/- 133440
2nd Prize Rs.7000/- 62861
3rd Prize Rs.3500/-
14521 17822 22542 27601 32678
40870 65817 89346 95979 97034
4th Prize Rs.200/-
0158 1018 4374 5533 5644
6170 6529 9134 9310 9476
5th Prize Rs.100/-
0962 2840 2878 2911 5616
6665 7070 7488 7960 9041
6th Prize Rs.50/-
0053 1951 3870 5493 7374 8646
0089 2222 3944 5555 7425 8719
0128 2310 3958 5574 7483 8816
0154 2489 4066 5601 7590 8943
0191 2583 4074 5606 7612 9067
0246 2621 4245 5716 7884 9201
0541 2642 4315 5966 7895 9212
0654 2644 4520 6304 7941 9325
0656 2907 4636 6504 7977 9379
0659 2986 4710 6656 8004 9381
0784 3239 4762 6850 8086 9459
0852 3372 5013 6861 8238 9698
1278 3397 5025 6868 8304 9772
1523 3461 5290 6953 8427 9955
1600 3473 5338 7058 8524 9962
1645 3731 5361 7202 8544
1945 3788 5452 7346 8605

VISHNU SERIES Dr No:11
1st Prize Rs.100000/- 376591
2nd Prize Rs.7000/- 15483
3rd Prize Rs.3500/-
00878 02050 05536 21508 21630
28548 49119 68034 94544 97957
4th Prize Rs.200/-
0452 0700 1024 1437 2872
3156 3917 7059 7216 8674
5th Prize Rs.100/-
0699 1534 2692 3858 4062
7005 7921 8359 8616 8669
6th Prize Rs.50/-
0178 1638 3223 4971 6791 8377
0312 1758 3224 5000 6866 8391
0454 1813 3364 5116 7028 8412
0526 1974 3382 5151 7117 8716
0632 1986 3532 5241 7140 8778
0715 2003 3721 5518 7152 8906
0781 2026 3795 5678 7154 9062
1179 2103 4172 5709 7746 9132
1219 2320 4243 5774 7907 9298
1393 2421 4316 6060 7915 9345
1455 2438 4319 6084 8038 9368
1476 2726 4492 6095 8069 9485
1492 3028 4610 6335 8108 9715
1536 3040 4673 6364 8205 9728
1548 3069 4785 6453 8231 9824
1554 3082 4822 6584 8339
1577 3210 4872 6592 8366

SWARNALAXMI SERIES Dr No:11
1st Prize Rs.100000/- 417997
2nd Prize Rs.7000/- 85667
3rd Prize Rs.3500/-
17256 28158 28506 39119 41237
52438 63297 74365 85485 96706
4th Prize Rs.200/-
0294 1960 2170 3129 3593
3937 6653 8549 9055 9879
5th Prize Rs.100/-
0035 0432 4131 5137 6467
8393 8437 9155 9266 9441
6th Prize Rs.50/-
0000 1380 3701 5834 7283 8648
0014 1849 4066 5874 7303 8662
0136 1874 4145 6048 7405 8733
0157 1940 4172 6190 7425 8843
0335 2134 4307 6201 7427 8845
0383 2407 4668 6206 7813 8939
0411 2498 4974 6368 7847 9109
0459 2540 5009 6380 7937 9124
0513 2564 5058 6430 8018 9145
0587 2573 5061 6575 8074 9154
0597 2874 5097 6583 8124 9543
0798 2986 5142 6598 8225 9640
0981 3048 5224 6771 8250 9767
1021 3066 5380 6823 8304 9786
1035 3170 5491 7052 8366 9841
1188 3362 5517 7063 8425
1334 3562 5671 7248 8431

LION SERIES Dr No:11
1st Prize Rs.100000/- 795591
2nd Prize Rs.7000/- 84445
3rd Prize Rs.3500/-
16110 16527 27302 27755 38463
49408 49852 51338 62205 73307
4th Prize Rs.200/-
0920 1337 1878 2097 2346
5091 5694 6815 8876 9362
5th Prize Rs.100/-
5500 5979 6566 7487 8613
8706 8732 8802 9171 9891
6th Prize Rs.50/-
0012 1918 3436 5009 6736 7879
0226 1973 3541 5015 6822 7917
0285 1974 3624 5037 6824 8222
0372 1976 3758 5517 6835 8252
0881 2179 3767 5536 6931 8460
0998 2291 3903 5561 7082 8501
1023 2544 3951 5576 7120 8599
1122 2569 3996 5595 7123 8819
1157 2630 4286 5604 7148 8981
1184 2631 4293 5606 7356 9005
1410 2783 4312 5809 7443 9154
1505 2791 4468 6045 7509 9255
1526 3045 4657 6173 7560 9566
1706 3087 4782 6230 7613 9818
1714 3147 4814 6415 7792 9959
1809 3262 4936 6533 7837
1874 3344 4979 6625 7840



విజయవాడలో విలేకరులతో మాట్లాడుతున్న వైద్య శాఖమంత్రి సత్యకుమార్ యాదవ్

## వరద ప్రభావిత ప్రాంతాల్లో పెద్ద ఎత్తున వైద్యసేవలు అందిస్తున్నాం

### - వైద్య ఆరోగ్యశాఖమంత్రి సత్యకుమార్ యాదవ్

**సచివాలయం,సెప్టెంబర్ 9,ప్రభాతవార్త :** ఇప్పటికే 32డివిజన్లలో 131కు పైగా మెడికల్ క్యాంపులు ఏర్పాటుచేసి ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నామని మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు.వీటికి అదనంగా డోర్ టు డోర్ డిసీజ్ సర్వేను 450మంది ఏఎన్ఎం,ఆషా కార్యకర్తలతో,నగర పాలక వైద్య సిబ్బందితో సర్వే నిర్వహించడం జరుగుతుంద న్నారు. దోమకాటు కారణంగా మలేరియా,డెంగ్యూ తదితర సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉంది,ఒక్కొక్క వార్డు సెక్రటేరియట్ పరిధిలో ముగ్గురు మల్టి పర్పస్ హెల్త్ అసిస్టెంట్లను, మల్టిపర్పస్ హెల్త్ సూపర్‌వైజర్‌లను, శానిటేషన్ వర్కర్లను,వీఎంసీ వైద్య సిబ్బందిని సర్వేకి నియమించడం జరిగింది.సర్వే కోసం వచ్చే వైద్య సిబ్బందికి ప్రజలు సహకారం అందించాలి,ప్రజలు కూడా తగిన జాగ్రత్తలు తీసుకొని వ్యాధుల బారిన పడకుండా అని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి కోరారు. -ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ ...విజయవాడ నగరంలో ప్రకృతి ఇబ్బంది పెట్టిన కారణంగా ప్రజలు వరదల్లో చిక్కుకొని చాలా ఇబ్బంది పడ్డారు.అయినా కూడా అపార అనుభవం గల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఉండడం వల్ల దాన్ని సమర్థవంతంగా ఎదుర్కొన్నామన్నారు.మంత్రులు ఎమ్మెల్యేలు ఎంతో శ్రమించి వీరిని ఆదుకుంటున్నారన్నారు. దేశంలో ఎక్కడాలేని విధంగా వరద బాధితులను ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం చాలా ముందుందన్నారు.బిజెపి తరపున 8మంది ఎమ్మెల్యేలు,మంత్రి ఉన్నారని,నెల రోజుల వేతనాన్ని ముఖ్యమంత్రి సహాయనిధికి విరాళంగా అందిస్తామన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు నుంచి మాకొచ్చే విరాళాలను కూడా సీఎం సహాయనిధికి ఒకేసారి అందిస్తామన్నారు.

## మద్యం మత్తులో మున్నేరులో దూకి యువకుని గల్లంతు

**విజయవాడ,సెప్టెంబరు9,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్టీఆర్ జిల్లా నందిగామలో మద్యం మత్తులో ఇద్దరు యువకులు మున్నేరులో వరదలో దూకారు.వారిద్దరిలో ఒకరు క్షేమంగా ఒడ్డుకు చేరుకున్నారు.మరొకరు యేట్లో గల్లంతయ్యారు.పట్టణంలోని మధిర రోడ్డు ప్రాంతం నివాశితులు మాడుగుల చంటి,అతని స్నేహితుడమున్నేటి వరదను చూసేందుకు మద్యం తాగిన స్థితిలో వెళ్ళారు.వరదలో దూకి ఎవ్వరు బయటకు ముందుకు వస్తారనే అంశంపై పందెం కాసుకున్నారు.ఈ ఘటనలో చంటి గల్లంతయ్యాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలికి చేరుకున్నారు.ఏసీపీ రవి కిరణ్ ఆదేశాల మేరకు బోటును రప్పించి గాలింపు చర్యలు చేపట్టారు.

## హృదయశ్వాసకోశ పునరుజ్జీవన చర్య పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగిఉండాలి

### - తిరుమలలో జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు

**తిరుమల,సెప్టెంబర్ 9ప్రభాతవార్తప్రతినిధి:** వయసుతో సంబంధం లేకుండా గుండెపోటుకు గురై సకాలంలో ప్రథమచికిత్స అందుకోలేక భక్తులు ప్రాణాలు కోల్పోతున్నారని తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు ఆందోళన వ్యక్తం చేశారు. అలాంటి సందర్భాల్లో అత్యవసర ప్రక్రియ హృదయశ్వాసకోశ పునరుజ్జీవచర్య(సిపిఆర్)పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగివుండాలని ఆయన సూచించారు. ఒకవ్యక్తి యొక్క అనివార్యపరిస్థితుల్లో గుండె కొట్టుకోవడం స్తంభించినపుడు ,ఊపిరితిత్తులు శ్వాసతీసుకోలేని స్థితిలో ఉన్నపుడు వెంటనే పక్కన ఉండేవారు దాన్ని మళ్ళీ కొట్టుకునేలా చేసే సిపిఆర్‌పై అవగాహన కలిగి ఉండటం మంచిదన్నారు. సోమవారం సాయంత్రం తిరుమలలో సిపిఆర్‌పై తిరుమల పోలీసులు, టిటిడి విజిలెన్స్ సెక్యూరిటీ సిబ్బంది, శ్రీవారి సేవకులకు సిపిఆర్ చేసే విధానంపై అవగాహన సదస్సు నిర్వహించారు. అక్టోబర్‌లో శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలు జరగనున్నందున, పెద్ద సంఖ్యలో భక్తులు వస్తారని ఏదేని అత్యవసర సమయాల్లో చికిత్స చేసేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. రెడ్‌క్రాస్ సంస్థ సహాయంతో సిపిఆర్‌పై అవగాహన కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో తిరుమలలో గుండెపోటు కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయని, చిన్న,పెద్దతేడా లేకుండా ఎలాంటి జబ్బులు లేకుండా ఆరోగ్యంగా ఉన్న వాళ్ల గుండెపోటు బారిన పడుతున్నారన్నారు. చికిత్స అందించడం ఆలస్యమైతే ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. ప్రతి ఒక్కరూ సిపిఆర్ చేసేవిధానంపై అవగాహన కలిగించుకోవాలని ఎస్పీ సూచించారు.

# జగన్ కాలనీలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పర్యటన



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త:** ఏలేరు నది వరద పోటెత్తడంతో దిగువన ఉన్న గ్రామాలు వరద ముంపునకు గురయ్యాయి. గొల్లప్రోలు గొర్రిఖండికి గండి పడి వరద నీరు పంట పోలాల్లో వరద నీరు పోటెత్తింది. గొల్లప్రోలు స్థానిక జగన్ కాలనీకి వెళ్లే మార్గంలో వరద నీరు పోటెత్తి గత పది రోజులుగా బోటులోనే స్థానికులు ప్రయాణిస్తున్నారు. ఈ విషయం డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ దృష్టికి రావడంతో ఆయన బోటులో ప్రయాణించి జగన్ కాలనీ వాసులను కలిశారు. మహిళలంతా పవన్ కళ్యాణ్ దగ్గరకు వచ్చి వారి సమస్యలను మొరపెట్టుకున్నారు. నీరు తగ్గిన వెంటనే ఈ సమస్యకు పరిష్కారం చూపుతామని పవన్ కళ్యాణ్ తెలిపారు. గతంలో తక్కువ విలువ చేసే భూమిని అధిక ధరకి కొనుగోలు చేసి అవినీతికి పాల్పడ్డారని తెలిపారు. నివాసం యోగ్యం కాని స్థలాలు ఇవ్వడంపై కమిటీ వేసి నివేదిక రూపొందించి బాధ్యులపై తగిన చర్యలు తీసుకుంటామని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వివరించారు. కాలనీలో పర్యటించిన పవన్ కళ్యాణ్ మోకాలు లోతు బురదలో పర్యటించి కాలనీ వాసులు సమస్యలు అడిగి తెల్సుకున్నారు. తొందర్లోనే అన్ని సమస్యలుకూ పరిష్కారం చూపుతామని కాలనీ వాసులకు ఆయన హామీ ఇచ్చారు.

## వినాయక నిమజ్జనంలో అపశ్రుతి

### - వేంపల్లెకు చెందిన ఇరువురు మృతి - నాలుగు గంటల పాటు కొనసాగిన గాలింపు - ఎట్టకేలకు లభించిన మృతదేహాలు



**వీరపునాయునిపల్లె, సెప్టెంబరు 9, ప్రభాతవార్త :** వైఎస్ఆర్ కడప జిల్లా వీరపునాయునిపల్లె మండలంలోని మొగమూరు నదిలో వినాయక నిమజ్జనంలో అపశృతి చోటు చేసుకుంది. వేంపల్లెకు చెందిన పలువురు వ్యక్తులు వినాయకుడి విగ్రహాన్ని తీసుకుని ఇక్కడకు నిమజ్జనం చేసేందుకు వచ్చారు. విగ్రహాన్ని నదిలో నిమజ్జనం చేస్తుండగా వేంపల్లెకు చెందిన వంశీ, రాజా అనే ఇరువురు వ్యక్తులు ప్రమాదవశాత్తు నదిలో పడిపోయి మృతిచెందారు. రాజా అనే వ్యక్తికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. మొగమూరు నదిలో సోమవారం మధ్యాహ్నం వేంపల్లెకు చెందిన వంశీ, రాజాలు గల్లంతయ్యారు. ఈ సమాచారం అందుకున్న పోలీసులు, రెవెన్యూ సిబ్బంది పక్క గ్రామాల నుండి గజ ఈతగాళ్లను పిలిపించి దాదాపు నాలుగు గంటల పాటు గాలింపు చర్యలు నిర్వహించారు. అయినప్పటికీ ఫలితం లేదు. సమాచారం అందుకున్న పులివెందుల అగ్నిమాపక అధికారి రామకృష్ణ తన సిబ్బందితో కలిసి అక్కడికి చేరుకున్నారు. రెండు గంటల పాటు శ్రమించి ఎట్టకేలకు వంశీ, రాజా మృతదేహాలను బయటకు తీశారు. మృతదేహాలను చూడగానే కుటుంబ సభ్యులు రోధించిన తీరు అందరినీ కలచివేసింది. గాలింపు చర్యలు చేపడుతున్న విషయం తెలుసుకుని చుట్టుపక్కల గ్రామాల నుండి ప్రజలు తమ సహాయ, సహకారాలు అందించేందుకు తరలివచ్చారు. గాలింపు చర్యలు చేపట్టిన సిబ్బందిని ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో పులివెందుల ఆర్డీవో వెంకటేశులు, వీఎన్‌పల్లె ఎస్సై మంజునాథ్, తహసీల్దారు లక్ష్మిదేవి, అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రణాళిక విభాగం సహాయ కార్యదర్శి పెండ్యాల శ్రీనివాస్‌పై సస్పెన్షన్ ఎత్తివేత

**విజయవాడ,సెప్టెంబరు9,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రణాళిక విభాగం సహాయ కార్యదర్శి పెండ్యాల శ్రీనివాస్‌పై సస్పెన్షన్‌ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎత్తివేసింది.ఆ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ సోమవారం ఉత్తర్వులు జారీ చేసారు.ఆయన సస్పెన్షన్ కాలాన్ని ఆన్ డ్యూటీగా పరిగణిస్తున్నట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఉత్తర్వుల్లో జారీ చేసారు.2023 సెప్టెంబరులో పెండ్యాల శ్రీనివాస్‌పై అప్పటి ప్రభుత్వం పలు ఆరోపణలు చేసింది.ఆయా అభియోగాలపై సస్పెండ్ చేసింది. ఈ అభియోగాలపై శాఖాపరమైన విచారణ చేపట్టినట్లు ప్రభుత్వం పేర్కొంది.వీటికిఇ సంబంధించిన ఆధారాలు శాఖ పరమైన విచారణలో లేకపోవడంతో ఆయన సస్పెన్షన్‌ను ఎత్తివేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది.ఇదే సందర్భంలో సర్వీసు నిబంధనలను ఉల్లంఘించే రీతిలో ప్రవర్తించవద్దని ప్రభుత్వం ఈ ఉత్తర్వుల్లో స్పష్టంగా హెచ్చరించింది.

## వరద సహాయక చర్యల్లో విస్తృతంగా పర్యటిస్తున్న అచ్చెన్నాయుడు

**విజయవాడ సెప్టెంబరు 9 ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడలో వరద సహాయక చర్యలో మంత్రి అచ్చెన్నాయుడు విస్తృతంగా పాల్గొంటున్నారు.అందరికి ప్రభుత్వం అండగా ఉంటుందని భరో ఇస్తున్నారు. 45 వ డివిజన్‌లో రామరాజు నగర్, కబేళా సెంటర్ పవర్ స్టేషన్ రోడ్డు, జోజి నగర్‌లో వరద నీటి నిల్వలు తొలగించేందుకు చేపట్టిన చర్యలపై అధికారులతో మంత్రి అచ్చెన్నాయుడు సమీక్ష నిర్వహించారు. జేసీబీలతో వరద నీరు తొలగించేందుకు చేపట్టిన చర్యలు పర్యవేక్షించారు. ముంపు ప్రాంతాల్లో మురుగు నీటిని తొలగించి తక్షణమే శానిటేషన్ కార్యక్రమాలు చేపట్టే విధంగా చర్యలు.పలు ప్రాంతాల్లో గుర్తించని సమస్యలు మంత్రి దృష్టికి తీసుకుని వస్తే వెంటనే వాటిని పరిష్కరిస్తు న్నారు.గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే విజయవాడలో ప్రస్తుత పరిస్థితులు, బ్యారేజీని డ్యామేజ్ చేయాలని చూశారు. దీనిపై సమగ్ర విచారణ జరుగుతోంద. విజయ వాడ కలెక్టరేట్లోనే ఉండి సీఎం సహాయక చర్యలు చేపడతుంటే విమర్శలు చేస్తున్నారు. ప్రజల కోసం ప్రతి నిమిషం కష్టపడుతున్నారు. ముంపు ప్రాంతాల్లో తాగునీరు, ఆహారం, పాలు మెడిసిన్స్,నిత్యావసరాలు సరఫరా జరుగుతున్నాయి.



# విజయవాడలో టిడిపి నాయకులతో కలిసి పర్యటించిన రాష్ట్ర బిసి సంక్షేమ మంత్రి సవిత

**విజయవాడ సెప్టెంబరు 9 ప్రభాతవార్త ప్రతినిధి:** పంజా సెంటర్ మహబూబ్ సుభానీ స్ట్రీట్, గుల్లాం అబ్బాస్ స్ట్రీట్, వించిపేటలో వరద బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన మంత్రి. ఇస్లాం పేట సెంటర్‌లో పారిశుద్ధ్య పనులు పరిశీలించిన మంత్రి సవిత. వించిపేట ఉర్దూ ప్రాథమిక పాఠశాలను పరిశీలించిన మంత్రి. పాఠశాల శుభ్రం చేసి తరగతులు ప్రారంభించడంపై విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం.వరద సాయం, వైద్య శిబిరాల నిర్వహణ, తక్కువ ధరకే కూరగాయలు విక్రయం, ఫైర్ ఇంజిన్లతో ఇళ్లు, వీధులు శుభ్రం చేయడంపై బాధితులు సంతృప్తి. అన్ని విధాలా అందుకుం టున్నా రంటూ చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపిన వరద బాధితులు. థాంక్యూ చంద్రబాబు అంటూ ఆనందం వ్యక్తం చేసిన వరద బాధితులు. సవిత గత వారం రోజులుగా నగరంలో వరద సహాయక చర్యల్లో విస్తృతంగా పాల్గొంటున్నారు.



వరద సహాయక చర్యల్లో మంత్రి సవిత

# ఆంధ్రా ఒడిశా సరిహద్దులో 25 కిలోల గంజాయి స్వాధీనం



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ మహేశ్వరరెడ్డి

### శ్రీకాకుళం ఎస్పి కె.వి.మహేశ్వరరెడ్డి

**ఇచ్ఛాపురం (శ్రీకాకుళం జిల్లా), సెప్టెంబర్ 9 ప్రభాతవార్త** ఆంధ్రా ఒరిస్సా సరిహద్దు శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం పురుషోత్తపురం చెక్‌పోస్టు వద్ద 25.56 కిలోల గంజాయిని సీజ్ చేసి ఆరుగురిని అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి చెప్పారు. సోమవారం ఇచ్ఛాపురం సర్కిల్ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించారు. పురుషోత్తపురం వద్ద లారీ డ్రైవర్లకు గంజాయిని విక్రయిస్తున్న అదే గ్రామానికి చెందిన బుగ్గ చిరంజీవి, బుగ్గ సావిత్రి, వికెపేటకు చెందిన తెలుకల కృష్ణసాహు ఒడిశా గంజాం జిల్లా పాత్రపురం బ్లాక్ కిన్‌పురియా గ్రామానికి చెందిన రవీంద్రసేఠి, సింహాచలం సేఠి తమిళనాడు తిరునవెల్లి జిల్లా వెట్టూరు గ్రామానికి చెందిన రమేష్ వేలయత్తంలను అరెస్ట్ చేసినట్లు చెప్పారు. వీరి వద్ద నుంచి ఒక ద్విచక్ర వాహనం, ఏడు మొబైల్ ఫోన్‌లను 25.56 కిలోల గంజాయిని సీజ్ చేసినట్లు చెప్పారు. గంజాయిపై ఉక్కుపాదం మోపుతున్నట్లు చెప్పారు. కాలేజీలలో విద్యార్థులు మాదక ద్రవ్యాల పట్ల బానిసలు కాకుండా ఉండేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. తాను ఎస్పీగా బాధ్యతలు చేపట్టాక జిల్లాలో ఇది మూడో కేసు అని చెప్పారు. గంజాయి ఎక్కడైనా అక్రమ రవాణా జరిగినట్లయితే తమకు సమాచారం ఇవ్వాలని, గంజాయి సేవించిన వారిపైకూడా కేసులు నమోదు చేస్తామని అన్నారు. కీలకంగా వ్యవహరించిన స్పెషల్ బ్రాంచ్ సీఐ ఇమ్మాన్యుయెల్ రాజును అభినందించారు. విలేకర్ల సమావేశంలో కాశీబుగ్గ డిఎస్పీ, ఇన్‌చార్జ్ క్రైమ్ ఎఎస్పీ పాత్రుని శ్రీనివాసరావు, సీఐ ఎం.చిన్నంనాయుడు, టౌన్ ఎస్సై వి.చిన్నంనాయుడు, రూరల్ ఎస్సై శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## బుడమేరు ముంపు ప్రాంతాలను పరిశీలించిన ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్

**కుప్పం, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త** విజయవాడ నగరంలో వరద భీభత్సంతో ముంపుకు గురైన 30వ డివిజన్‌లోని బుడమేరు వాగు, మధ్య కట్ట ఈస్ట్ ప్రాంతాల్లో సోమవారం తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ, సమన్వయ కమిటీ ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్ పర్యటించారు. ఈసందర్భంగా ముంపుకు గురైన ప్రాంతాలు, నేలమట్టమైన ఇళ్లను ఆయన ఐఎఎస్ అధికారి లక్ష్మీషాతో కలసి పరిశీలించారు. ఈసందర్భంగా జరిగిన నష్టం గురించి అధికారులతో అంచనాలు వేసి నోట్ సిద్ధం చేశారు. ఈ నివేదికను సిఎం చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళి వరద బాధితులకు ప్రభుత్వం తరపున తగు సాయం అందేలా చర్యలు తీసుకుంటామని ఆయన ప్రజలకు భరోసా ఇచ్చారు. వరదల్లో సర్వం కోల్పోయిన ప్రజలకు ఎన్డీయే ప్రభుత్వం అండగా ఉంటుందని ప్రజలు అధైర్యపడవద్దని వారికి ధైర్యం చెప్పారు. సాధ్యమైనంత త్వరగా ప్రభుత్వం నుంచి తగు సాయం అందేలా చూడాలని ఆయన అధికారులకు సూచించారు. ఇళ్లు కోల్పోయిన బాధితులకు ప్రభుత్వం తప్పక ఇళ్లు నిర్మించి ఇస్తుందని ఎవరూ భయపడవద్దని పేర్కొన్నారు.



# తిరుమల సమాచారం

## భగవంతుడి సేవే పరమావధిగా తిరుమలనంబి కైంకర్యం

### - టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి



**తిరుమల,సెప్టెంబర్ 9ప్రభాతవార్త ప్రతినిధి:** భగవంతుడి సేవే పరమావధిగా భావించి తిరుమలనంబి జీవితం మొత్తాన్ని శ్రీవేంకటేశ్వర స్వామి కైంకర్యానికి అంకితం చేశారని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి తెలిపారు. శ్రీవేంకటేశ్వరస్వామికి తీర్థ కైంకర్యం చేసిన తిరుమల ప్రథమ పౌరుడు తిరుమలనంబి అన్నారు. తిరుమలేశుని వైభవాన్ని నలు దిశలా చాటడానికి కృషి చేసిన పరమభక్తుల జన్మదినాల సందర్భంగా ప్రతిసంత్సరం వాళ్లపేరున ఉన్న ఉప ఆలయాల్లో వార్షికోత్సవాలు టిటిడి నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ప్రముఖ వైష్ణవాచార్యులు తిరుమలనంబి 1051వ అవతార మహోత్సవం సోమవారం తిరుమలలోని ఆలయ దక్షిణమాఢవీధిలోని తిరుమలనంబి ఆలయంలో శాస్త్రోక్తంగా జరిగింది. శ్రీమాన్ శ్రీవణ్ శఠగోప రంగనాథ యతీంద్ర మహాదేశికన్‌స్వామి అనుగ్రహభాషణం చేస్తూ తిరుమలనంబి తాతగారైన యమునాచార్యుల ఆజ్ఞతో తిరుమలకు వచ్చి పాపవినాశనం తీర్థం నుండి ప్రతిరోజూ జలాన్ని తీసుకువచ్చి స్వామివారిని అభిషేకించేవారన్నారు. వృద్ధాప్యంలో కూడా పాపవినాశనం నుండి తీసుకువస్తున్నపుడు స్వామివారు జాలిపడి అంజనాద్రిలో ఉద్భవించజేసిన ఆకాశగంగ తీర్థంతో అభిషేకం చేయాలని ఆజ్ఞాపించినట్లు పురాణాల కథనం, సాక్షాత్తు భగవంతుడు ఉపదేశించిన భగవద్గీతలోని 700శ్లోకాలను సంగ్రహించి ,యమునాచార్యులు 32శ్లోకాలతో గీతార్థ సంగ్రహం పేరుతో గ్రంథం రచించారని చెప్పారు. ఈ శ్లోకాలు బ్రహ్మవిద్యతో సమానమైనవని చెప్పారు. ఈ సందర్భంగా తిరుమలనంబి ఆలయంలో ఆంధ్ర,తెలంగాణా, కర్నాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాల నుండి వచ్చిన 16మంది ప్రముఖ పండితులు శరగాణతి తత్త్వాన్ని గురించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో టిటిడి ధార్మికప్రాజెక్టుల ప్రోగ్రాం అధికారి రాజగోపాల్, ఆళ్వార్‌దివ్యప్రబంధ ప్రాజెక్టు ప్రోగ్రాం అధికారి పురుషోత్తం, తిరుమలనంబి వంశీకులు తాతాచార్య కృష్ణమూర్తి, సి.రగంనాథన్, ఇతర అధికారులు,అర్చకులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ భక్తులకు ఇక రోజూ తిరుమలేశుని లడ్డూలు

### -నూతన విధానం అమలుచేస్తున్న టిటిడి

**తిరుమల,సెప్టెంబర్ 9ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రం రాజధాని నగరం హైదరాబాద్ పరిసరాల్లో నివాసముంటున్న శ్రీవారి భక్తులు ఇప్పుడు ప్రతిరోజూ స్వామివారి లడ్డూప్రసాదాలను అందుకునే వీలుకల్పించింది. ఇందుకోసం రోజువారీగా 20వేల లడ్డూల వరకు హైదరాబాద్‌కు పంపిస్తున్నారు. ఇదివరకు హైదరాబాద్ పరిసరాల్లోని శ్రీవారి భక్తులకు శనివారం, ఆదివారాల్లో రెండురోజులు మాత్రమే హిమాయత్‌నగర్, జూబ్లీహిల్స్‌లో లడ్డూ ప్రసాదాలు విక్రయించేవారు. అయితే భక్తుల నుండి అందిన సూచనలు, సలహాలు, వినతులతో తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు ప్రతిరోజూ భాగ్యనగరవాసులకు తిరుమల వెంకన్న దేవుని లడ్డూలు అందుకునే వీలుకల్పించింది. ప్రస్తుతం హైదరాబాద్‌లోని హిమాయత్‌నగర్ లిబర్టీ, జూబ్లీహిల్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవస్థానంలో లడ్డూప్రసాదం విక్రయించేవారు. ఇకపై కూడా ఇక్కడ ప్రతిరోజూ భక్తులకు అందుబాటులో ఉంటాయి. ఇప్పటికే దేశంలోని పలు చోట్ల టిటిడి సమాచార కేంద్రాల్లోకూడా భక్తులకు ప్రతిరోజూ లడ్డూలు విక్రయించేలా చూస్తున్నారు. ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనానికి తిరుమలకు తెలంగాణా రాష్ట్రప్రజలేగాక ఆంధ్రప్రదేశ్, కర్నాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాల నుండి పెద్ద సంఖ్యలో రోజూ వస్తున్నారు. ఇక్కడ లడ్డూలకోసం భక్తులు తంటాలుపడతున్నారు. అంతేగాక స్వామివారి దర్శనం కోసం తిరుమలకు రాలేకపోయినా స్వామివారి లడ్డూప్రసాదాన్ని పవిత్రంగా, భక్తితో స్వీకరించే భక్తులు ఉన్నారు. వారికోసం ఇప్పుడు భాగ్యనగరంలోనే లడ్డూలు విక్రయించేలా టిటిడి అధికారులు చర్యలు తీసుకున్నారు.

## రేపు అనంతపద్మనాభవ్రతం - శాస్త్రోక్తంగా చక్రస్నానం



**తిరుమల,సెప్టెంబర్ 9ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలలో బుధవారం అనంతపద్మనాభవ్రతం వైభవంగా జరగనుంది. ఇందులో భాగంగా ఆరోజు ఉదయం 6గంటలకు శ్రీవారి సుదర్శనచక్రత్తాళ్వార్‌ను ఆలయం నుండి ఊరేగింపుగా స్వామివారి పుష్కరిణి వద్దకు తీసుకొస్తారు. అక్కడ అర్చకులు శాస్త్రోక్తంగా వేదమంత్రాలతో స్నపనతిరుమంజనం అభిషేకం నిర్వహిస్తారు. ఈ వ్రతంలో భూభారాన్ని మోస్తున్న అనంతుడిని, ఆదిశేషుడిని శయ్యగా చేసుకుని పవళించి వున్న శ్రీమహావిష్ణువును పూజించడం ప్రత్యేకత.

## నేను పార్టీ మారడం లేదు..

### - రాష్ట్ర ప్రజల కోసం సిఎం చంద్రబాబు శ్రమిస్తున్నారు బిఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి



**తిరుమల,సెప్టెంబర్ 9ప్రభాతవార్తప్రతినిధి:** నేను పార్టీ మారడం లేదు...సమయం వచ్చినపుడు నేనే చెబుతాను అంటూ బిఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి ట్విస్ట్‌తో వ్యాఖ్యలు చేశారు. బిఆర్ఎస్‌లోనే కొనసాగుతారా?లేక పార్టీమారుతారా అనేది చర్చనీయాంశంగా మారింది. తెలంగాణాలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తరువాత మల్లారెడ్డికూడా బిఆర్ఎస్‌ను వీడుతారని పలు రకాలుగా అపోహలు వచ్చినా ఆయన తాజాగా సోమవారం తిరుమల శ్రీవారి ఆలయం ముందు పార్టీ మార్పుపై స్పష్టత నిచ్చారు. తెలంగాణాలో రైతులు ఆత్మహత్యలకు పాల్పడవద్దని విజ్ఞప్తి చేశారు. అంతేగాక ఆంధ్రప్రదేశ్‌లో భారీ వర్షాలు,వరదల సమయంలో విజయవాడను అతలాకుతలంచేశాయన్నారు. అయినా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 74ఏళ్ల వయసులో ప్రజల కోసం తీవ్రంగా శ్రమిస్తున్నారని ప్రశంసలు కురిపించారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఇబ్బందులు,కష్టాలు కలగకుండా ప్రభుత్వయంత్రాంగం ప్రణాళికబద్ధంగా పనిచేస్తుందని తెలంగాణా ఎమ్మెల్యే మల్లారెడ్డి కితాబిచ్చారు. సోమవారం ఉదయం విఐపి బ్రేక్‌లో పలువురు బిఆర్ఎస్ నేతలు, కార్యకర్తలతో కలసి ఆలయంలోనికి చేరుకున్న మల్లారెడ్డి శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి వేదాశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.

## శ్రీకాళహస్తీశ్వరాలయ కొత్త ఇఒ భాగ్యం ఎవరికి దక్కేనో?

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 9 ప్రభాతవార్త** ప్రభుత్వం చేపట్టిన బదిలీల ప్రక్రియ మధ్యలోనే విజయవాడను ప్రకృతి వైపరీత్యం ముంచేసింది. ఎవరూ ఊహించని రీతిలో కష్టాలు నష్టాలు తెచ్చిపెట్టింది. బదిలీలు ఎక్కడికక్కడే ఆగిపోయాయి. పుణ్యక్షేత్రంలోని దేవస్థానంకు రెగ్యూలర్ ఇఒ లేదు. అలాగే మున్సిపాలిటికి రెగ్యూలర్ కమిషనర్ లేదు. దాంతో పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. శ్రీకాళహస్తీశ్వరాలయ ఫుల్ అడిషనల్ ఇన్‌చార్జిగా దేవాదాయశాఖకు చెందిన ఎన్‌వియస్ఎన్ మూర్తి రెండు నెలలుగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.ఆయన రెండు నెలల పాలన సాఫీగా సాగింది.మొదటి నెల పలు సంస్కరణలను అమలు చేసి హుండీల ఆదాయాలు పెంచారు. అలాగే పరిపాలన సజావుగా సాగింది.కొత్తగా ఆలయ ఇఒ ఎవరు? అనేది ప్రశ్నార్థకంగా మారింది.అయితే శాసనసభ్యుడు ఇద్దరి పేర్లను ప్రభుత్వానికి సమర్పించినట్లు తెలిసింది.ఇద్దరిలో ఏ ఒక్కరిరైనా తనకు అభ్యంతరం లేదన్నారు.అయితే ఆ ఇద్దరు ఎవరు అన్నది చర్చనీయాంశంగా మారింది.వీరిలో గతంలో ఇక్కడ తిరుపతి రూరల్ ఎంపిడిఓగా పని చేసారు. తరువాత ఆమె టిటిడి శ్వేత డైరెక్టర్‌గా పని చేసి మంచిపేరు తెచ్చుకున్నారు.ఇక మరో ఇఒగా రెవెన్యూశాఖలో స్పెషల్ గ్రేడ్ డెప్యూటీ కమిషనర్‌గా పని చేస్తున్న బాబుల్‌రెడ్డి పేర్లు ఎంపిక చేసినట్లు సమాచారం.అయితే శివయ్య సేవా భాగ్యం ఎవరికి దక్కుతుందో అని చర్చనీయాంశంగా మారింది. శ్రీకాళహస్తీశ్వరాలయ పరిపాలన అస్తవ్యస్తంగా మారింది.ఏటా రూ.200కోట్లు పెరిగిన ఆదాయాలకు సంబంధించి సంస్కరణలతో పాటు అభివృద్ధి దిశగా యోచించే అధికారి కావాలని కోరుకుంటున్నారు.ఈ నేపథ్యంలో దేవాదాయశాఖలో అర్హులైన ఇఒలు లేనందువల్ల రెవెన్యూశాఖ నుంచి దిగుమతి చేసుకుం టున్నారు. అయితే ప్రస్తుత శాసన సభ్యుడు చెప్పారు.

వార్త

> అసంభవమైన గొప్ప వాగ్దానం కంటే చిన్న చిన్న మంచి పనులు మెరుగైనవి.
>
> -మెకాలే

# పర్యావరణ పరిరక్షణే పరిష్కారం

వాతావరణంలో తలెత్తుతున్న అనూహ్యామైన మార్పులు ప్రకృతివైపరీత్యాలకు దారితీస్తున్నాయి. ఇందుకు ప్రధానంగా తప్పుపట్టాల్సింది, నిందించాల్సిందే మానవుడినే. మానవుని పర్యావరణ విధ్వంస చర్యలే ఈ బీభత్సానికి, విపత్తులకు కారణమవుతున్నాయని ఎన్నో అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. పర్యావరణాన్ని కాపాడుకోకపోతే మానవుడి మనుగడే ప్రశ్నార్థకంగా మారుతుందని ఎందరో పర్యావరణ శాస్త్రవేత్తలు, ప్రేమికులు దశాబ్దాల తరబడి పదేపదే చెబుతూ ఆందోళన వ్యక్తం చేస్తున్నా పట్టించుకునే నాథుడే లేకుండాపోతున్నాడు. పర్యావరణాన్ని కాపాడడం అటుంచి తూట్లు పొడవడం దురదృష్టకరం. దీనికి ప్రతీకగా ప్రకృతి రెట్టింపు స్థాయిలో విరుచుకుపడుతున్నది. తాజాగా గత శనివారం తెలంగాణలోని ములుగుజిల్లా తాడ్వాయి, పసర అటవీ ప్రాంతంలో ప్రకృతి సృష్టించిన బీభత్సానికి కారణాలు ఏమిటో ఇప్పటికీ అంతుబట్టడంలేదు. ఆగస్టు 31న సాయంత్రం ఆరు, ఏడు గంటల ప్రాంతంలో అత్యంత బలమైన గాలులతో కుండపోత వర్షం కురిసింది. మూడు కిలోమీటర్ల పొడవున అర కిలోమీటర్ వెడల్పుతో వీచిన ఈదురు గాలులతో దాదాపు రెండువందల హెక్టార్లలో ఉన్న యాభైవేలకుపైగా చిన్నాపెద్ద భారీ వృక్షాలు సైతం కూకటివేళ్లతో కూలిపోయాయి. ఎందుకు జరిగాయి? కారణాలు ఏమిటి? తదితర అంశాలపై అటవీశాఖ అధికారులు, ఇటు వాతావరణశాఖ అధికారులు చేస్తున్న అధ్యయనాలు ఇంకా ఒకకొలిక్కి రాలేదని చెప్పొచ్చు. ఇక కుంభవృష్టి వర్షాల గురించి చెప్పక్కర్లేదు. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో ప్రకృతి చేస్తున్న బీభత్సం అంతా ఇంతా కాదు. లక్షలాది ఎకరాల్లోని పంట గంగపాలైంది. లక్షల సంఖ్యలో ఇళ్లల్లోకి నీరు రావడంతో కట్టుబట్టలతో మిగిలిపోయి సహాయం కోసం ఎదురుచూసే అన్నార్తుల ఆవేదనలకు అంతే లేకుండాపోతున్నది. వీటన్నింటికి కారణం ప్రకృతిని కాపాడులేకపోవడమనేది పర్యావరణ ప్రేమికుల వాదన. అభివృద్ధి పేరుతో ప్రభుత్వాలు చేపడుతున్న కొన్ని కార్యక్రమాలు పర్యావరణానికి చేటుతెస్తున్నాయి. ఇష్టానుసారంగా ఇసుక తవ్వకాల నుంచి మొదలుపెడితే కొండలను తొలచి ప్రాజెక్టులు, రహదారుల నిర్మాణాలు, నగరీకరణ పేరుతో ప్రపంచవ్యాప్తంగా కోట్లాది ఎకరాల పంట పొలాలను జనావాసాలుగా మార్చడం ఒకటేమిటి ఎన్ని విధాలుగా పర్యావరణానికి నష్టం చేయగలుగుతారో అన్ని మార్గాల్లో చేసేందుకు నిత్యం అన్వేషణ కొనసాగుతోంది. ఐక్యరాజ్యసమితి నివేదికప్రకారం మరో పదేళ్లలోఇండియా జనాభా 145కోట్ల చేరుకుంటుందని, అందుకు తగినట్టుగా దేశంలోని సహజ వనరులపై ఒత్తిడి పెరుగుతున్నదని ముఖ్యంగా అటవీ సంపద వేగంగా హరించుకుపోతున్నదని స్పష్టం చేసింది. భారత్‌లో రోజుకు దాదాపు మూడు వందల ముప్పైఎకరాలకుపైగా అటవీ భూమి అదృశ్యమైపోతున్నట్లు ఐక్యరాజ్యసమితి నివేదిక వెల్లడించింది.

బొగ్గు గనులు, థర్మల్ విద్యుత్ కేంద్రాలు, పరిశ్రమలు నదీలోయ ప్రాజెక్టుల కోసం యధేచ్ఛగా అడవులను నరికివేస్తున్నారు. ఇలాంటి కారణాలు ఎన్నో పర్యావరణానికి విఘాతం కలిగిస్తున్నాయి. ఇక ప్లాస్టిక్ వాడకం నియంత్రించలేకపోతున్నారు. ఇందువల్ల పర్యావరణానికి జరుగుతున్న నష్టం అంతాఇంతా కాదు. ఒక ప్లాస్టిక్ సంచి మట్టిలో కలిసిపోవడానికి కొన్ని వందల సంవత్సరాలు పడుతుంది. కొన్ని ప్లాస్టిక్ వస్తువులను నిషేధించినా అవి కాగితాలకే పరిమితమైపోతున్నాయి. ఇక పెట్రోల్, డీజిల్ లాంటి ఇంధనాల వాడకం పర్యావరణానికి చేటు తెస్తున్నాయి. పెరుగుతున్న వాహనాల సంఖ్యకు రెట్టింపు స్థాయిలో వాహన కాలుష్యంతోపాటు పరిశ్రమలు వదులుతున్నపొగ అన్నీకలిపి వాయు కాలుష్యాన్ని పెంచుతున్నాయి. ఇలాంటి రకరకాల కారణాలతో భూమి ఉష్ణోగ్రత పెరిగిపోక తప్పదు. ఇదే పరిస్థితి కొనసాగితే ఉష్ణోగ్రత పెరిగి ప్రపంచంలోని తీర ప్రాంతాలు దీవులతోసహాఅనేక దేశాలు ముంపునకు గురయ్యే ప్రమాదం ఉందని ఎప్పటి నుంచో పర్యావరణ శాస్త్రవేత్తలు హెచ్చరించారు. ఇలా ప్రకృతితో మనిషి ఆటలాడుకుంటుంటే అందుకు ప్రతీకగా ప్రకృతి కూడా తీవ్రంగానే స్పందిస్తున్నది. పర్యావరణం సమతుల్యం దెబ్బతిన్న కారణంగా సకాలంలో వర్షాలు కురవకపోవడం, కురిస్తే ఒకే ప్రాంతంలో కుంభవృష్టి కురవడం ఇటీవల కాలంలో పెరిగిపోతున్నది. ఉభయ రాష్ట్రాల్లోని కొన్ని ప్రాంతాల్లో గతంలో ఎప్పుడూ లేని విధంగా ఏకంగా యాభై సెంటీమీటర్లకుపైగా వర్షం కొన్ని గంటల్లో కురిసిందంటే అర్థం చేసుకోవచ్చు. ఇలాంటి వర్షాల కారణంగా వరదలుకూడా పెద్దఎత్తునే సంభవిస్తున్నాయి. వరదలు, తుఫాన్లతోపాటు భూకంపం లాంటి ఉపద్రవాలు కూడా చోటుచేసుకుంటున్నాయి. యేటా ప్రపంచవ్యాప్తంగా మూడువందల ఎనభైకి పైగా ఉపద్రవాలు సంభవిస్తున్నట్లు అధికార రికార్డులే వెల్లడిస్తున్నాయి. వీటి కారణంగా లక్షలాది మంది ప్రాణాలు వదులుతుంటే కోట్ల సంఖ్యలో బాధితులుగా మారుతున్నారు. మరెందరో రోగపీడితులు అవుతున్నారు. అయితే పాలకులు తీసుకుంటున్న ముందు జాగ్రత్త చర్యల వల్ల ప్రాణ, ఆస్తుల నష్టం కొంతవరకు నియంత్రించగలుగుతున్నారు. కానీ పర్యావరణ సమతుల్యం దెబ్బతిన్నకారణంగా ప్రకృతి విజృంభణకు అడ్డుకట్ట వేయలేకపోతున్నారు. దీనికితోడు భారత్‌లో నగరాల పరిస్థితి మరింత దారుణంగా ఉంది. చిన్నాచితక వానలకే దేశంలోని అనేక నగరాల పరిస్థితి అస్తవ్యస్తంగా మారుతున్నది. ముంబయి నగరానికి ప్రతి వర్షాకాలంలో వరద ముంపు తప్పడం లేదు. దేశంలోని అనేక నగరాల్లో ఈ వరదలతో వర్షాలతో రోజుల తరబడి జీవనం స్తంభించిపోతున్నది. ఏదిఏమైనా ఈ ఉపద్రవాలను నియంత్రించేందుకు పర్యావరణాన్ని కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇందులో ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా ప్రకృతి బీభత్సాలు తప్పవు. భారీ మూల్యం చెల్లించక తప్పదు.

> జ్ఞానం మేధావిని వినయవంతునిగా చేస్తే సామాన్యుని ఆశ్చర్యపరుస్తుంది. అవివేకుడ్ని గర్వితుణ్ని చేస్తుంది.



స్వామి వివేకానంద

> డబ్బు తప్ప మరేమీ లేనివాడే ప్రపంచంలో అందరికంటే నిరుపేద.



గోల్డ్‌స్మిత్

# ఫలితం లేని పోరాటం ఎందుకు?

**ట్రైబల్ హక్కుల కోసం పోరాడుతున్న యాక్టివిస్టు కూడా ఘర్షణలలో ప్రాణాలు కోల్పోతుం డటంతో సివిల్ సొసైటీ ఆర్గనైజేషన్స్ ప్రభుత్వానికి సమస్య పరిష్కారంలో 'యాక్టివిస్ట్స్ ప్రాణాలు కోల్పోతున్నారు మేము సహించం' అనికూడా హెచ్చరిస్తున్నారు. మావోయిస్టులు కూడా ఒక విషయాన్ని గుర్తించి వారి పోరాటాలు వృధా అవుతున్నాయని,వారనుకున్న లక్ష్యం నెరవేరటంలేదని తెలుసుకొని ఈ ఫలితంలేని పోరాటాన్ని ఆపుటే శ్రేయస్కరం! తుపాకి గొట్టం ద్వారా సామాజిక మార్పురావటం దాదాపుఅసాధ్యం అని ఇప్పటికైనా వారికి అర్థం అయ్యేవుంటుంది! అమాయకులు ముఖ్యంగా అడవుల్లో నివసించేవారు, పోలీసులకు మావోయిస్టులకు మధ్యజరిగే యుద్ధంలో అనవసరంగా బలవుతున్నారు. కాలానికి ఎదురీదటం అనవసరం! కళ్ల ముందు ఆవిష్కరించబడుతున్న మార్పులను, నిజాలను మావోయిస్టులు చూడక తప్పదు! ఈ సమస్యకు పరిష్కారం వారే!.**



రావులపాటి సీతారాంరావు

మావోయిస్టుల సమస్య యీనాటిది కాదు! ఇవ్వాల ప్రభుత్వాలు అనుకుంటే అంతరించి పోవడానికి! ఒకప్పుడు- వారు నక్సలైట్ల పేరుతో పిలవబడుతున్నప్పుడు పల్లె సీమలలో,అడవి ప్రాంతాలలో,కోయ, ట్రైబల్ ఏరియాలలో ముఖ్యంగా దట్టంగా విస్తరించిన కొండల్లో,కోనల్లో 'అన్నలు'గా పిలవబడుతూ – పల్లె జనానికి భూస్వాముల, దొరల బారి నుండి కాపాడేవారిగా వుండేవారు. అందువల్లే వారి మధ్యవున్నా, నక్సలైట్ల ఆనుపానులు ఆ ప్రాంతం వారు పోలీసులకు యివ్వకపోయేవారు!కానీ ఇప్పటి పరిస్థితులు వేరు! కాలగమనంలో మావోయిస్టులుగా పిలవబడే వారి ప్రాభవం తగ్గిపోయింది! తగ్గటానికి కారణాలు కూడా వున్నాయి! నక్సలైట్లలో సిద్ధాంత దృక్పథంతో చేరే వారి సంఖ్య తగ్గిపోయింది. నిరుద్యోగ సమస్యకు కారణం ప్రభుత్వాలే అన్న ప్రచారంతో అప్పట్లో నక్సలైట్లు తెలిగ్గా విద్యావంతులను ముఖ్యంగా విద్యార్థులను బాగా ఆకర్షించే వారు. హీరోయిజం వున్నవారిగా లెఫ్టిస్టు భావాలు కలిగిన వారందరూ, వారిని నమ్మేవారు. పేదల కోసం జీవితాలు ధారపోస్తున్న త్యాగధనులుగా వారిని చాలామంది కొలిచే వారు. ఇప్పుడు వారి ఆకర్షణ బదులు విద్యాధికులకు ముఖ్యంగా అమెరికా ఆకర్షణ ఎక్కువయింది. అక్కడ సంపాదించుకున్న ఉద్యోగాలతో ఇక్కడి తల్లిదండ్రులు – పేదవారైన వారు పల్లెల్లో వుండేవారు. కలో-గంజో అనుకొని జీవనం సాగించటానికి బదులు – వారి పిల్లలు పంపుతున్న డబ్బులతో సుఖజీవనం ఎక్కువమంది సాగించటంతో అన్నలపై మోజు పోయింది! పోలీసులు కూడా వారి పంథా మార్చుకొని ఎన్‌కౌంటర్‌ను తక్కువగా తలపెడ్తూ వారికి అనేక జీవన విధానాలు చూపించి జనజీవన స్రవంతిలో కలపటానికి చేసిన ప్రయత్నాలు ఫలించాయి. తుపాకి ద్వారా సమాజంలో సమానత్వం తెద్దామనుకొని ఉద్యమాలు,గెరిల్లా యుద్ధాలు తలపెట్టిన మావోయిస్టులకు ఎదురుదెబ్బలు ఎదురయ్యాయి! కొన్నాళ్లు అడవుల్లో గడిపి ఇక్కడ జనజీవన స్రవంతిలో కలవటానికే ఎక్కువమంది అన్నలుమొగ్గు చూపసాగారు. దానితో కొన్ని సంవత్సరాలు ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలలో మావోయిస్టుల ప్రభావం తగ్గసాగింది! అంతేగాదు ఆ ప్రదేశంలో దాదాపు 159 మావోయిస్టులు, సెక్యూరిటీ బలగాలు తలపెట్టిన యాంటీ నక్సలైట్ల ఆపరేషన్లలో 2023 సంవత్సరంలోనే ప్రాణాలు కోల్పోవటం వారి ఉద్యమానికి కోలుకోలేని దెబ్బగా మారింది! లెఫ్ట్‌వింగ్ ఎక్స్‌ట్రీమిస్ట్ మూవ్‌మెంటుకు ఇదిపెద్ద 'సెట్‌బాక్' గానే భావించక తప్పదు. అయితే 2021, 2023 ఏప్రిల్ మాసాలలో పారా మిలటరీ, పోలీసు బలగాలు మావోయిస్టుల 'యాంబుష్'ల్లో చాలామందిని కోల్పోయిన మాటవాస్తవం!అటు తర్వాత బలమైన వ్యూహాలతో మిలిటెంట్స్‌ను దారికి తెచ్చుకొని వారి సహకారంతో దెబ్బ మీద దెబ్బ మావోయిస్టుల మీదపోలీసు బలగాలు కొట్టడంతో పోలీసులది – అంటే ప్రభుత్వానిది పైచేయి అయింది. ఒక్క దక్షిణ ఛత్తీస్‌ఘడ్ ప్రాంతంలోనే మావోయిస్టులకు గణనీయమైన బలం వుంది. జార్ఖండ్,




బీహార్, ఒరిస్సా, మహారాష్ట్రలో మావోయిస్టులు యింకా ఉనికిని కాపాడుకుంటూనే వున్నారు. మావోయిస్టుల బేస్‌ను బలహీనపర్చటంలో ఇంటలిజెన్స్ విభాగాలు బాగా పని చేస్తున్న దాఖలాలు కనపడుతున్నాయి. మిలిటెంట్ల మధ్య చొచ్చుకొనిపోయి అత్యంత కీలకమైన మావోయిస్టుల సమాచారం సంపాదించటం వల్లనే ఈ విజయాలు పోలీసులు సాధించగలిగారు! అడవి ప్రాంతాలలో వుండే ట్రైబల్స్‌కు సరియైన రీతిలో ప్రభుత్వ సహాయం అందటం లేదన్నది ఎంతోకాలం నుంచి ప్రచారంలో వున్నమాట! కానీ ఇప్పుడు కొంతవరకు వారి విషయాలల్లో ప్రభుత్వాలు శ్రద్ధ వహిస్తూనే వున్నాయి. ముఖ్యంగా వారికి విద్య,వైద్యం, ఆహారం సమకూర్చటంలో కొంత సమర్థనీయంగానే ప్రభుత్వాలు పని చేస్తున్నాయి! అయినప్పటికిని కొన్ని వెసులుబాట్లు కల్పించటం లేదు అని ట్రైబల్ ఏరియాల్లోని ప్రజలు భావిస్తున్నారు. వారి నివాస ప్రాంతాలకు వెళ్లటానికి ప్రభుత్వ సంస్థలు వెనుకాడటానికి కారణం, మావోయిస్టుల దాడులే కాకుండా, సరియైన రహదార్లు, రవాణా సౌకర్యాలు లేకపోవటం వల్ల ట్రైబల్స్‌కు ప్రభుత్వపరంగా అందాల్సిన సహాయాలు అందటం లేదని అధికారులు అంటున్నారు! ఆ మధ్య ప్రభుత్వాధికారులతో పాటు పోలీసు బలగాలను కూడా తోడుగా పంపిన సంఘటనలు వున్నాయి. కానీ పోలీసులు ఉద్యోగస్తుల వెంబడి వుండటంతో ట్రైబల్స్ ఆ సహాయాలు అందుకోవటానికి వెనుకాడారు. అదీగాకుండా, మావోయిస్టులు, ఎవరైతే ఇలాంటి సహాయాలను కోరుతున్నారో వారిపై పగబట్టి హతమార్చటంతో ట్రైబల్స్ భయపడుతున్నారు. రోడ్లు వేసే విషయంలో కూడా మావోయిస్టులు కాంట్రాక్టర్లను బెదిరించి,అడ్డగించి నిర్మాణ పనులుజరుగకుండా చేసిన ఘటనలున్నాయి. అయితే ప్రస్తుతం పరిస్థితులు క్రమేపీ మారుతున్నాయి. నిత్యం మావోయిస్టుల వల్ల వారి ప్రాంతాలలో సంఘర్షణలు జరుగుతుండటం – ఆ ఏరియా వారు ఇష్టపడటం లేదు. రావలసిన బెనిఫిట్స్ కూడా రాకుండాపోతున్నాయని మావోయిస్టుల మీద కినుక వహిస్తున్నారని గూడా తెలుస్తున్నది. ఈ ఘర్షణల్లో ట్రైబల్ ప్రాంతవాసులే ప్రాణాలు పోగొట్టుకోవటం కూడా పల్లెల్లోని వారికి నచ్చటం లేదు. ఒక విధంగా అన్నలే దీనికి కారణం అన్న భావన కూడా క్రమేపీ పెరుగుతున్నది. ప్రభుత్వ బలగాలు,మావోయిస్టుల మధ్యవారి పరిస్థితి ముందు గొయ్యి వెనుక నుయ్యి అవటంతో వారు మావోయిస్టులకు దూరమవుతున్నారు. వారిలో కూడా విద్యావంతులు పెరుగుతుండటంతో ఈ సుదీర్ఘ పోరాటాలు అనవసరం అని వారి ద్వారా పరిస్థితులు అర్థం చేసుకొని మార్పు వైపు చూస్తున్నారు! మావోయిస్టు కేడర్లలో ఎక్కువమంది ట్రైబల్ యువకులే చనిపోవటంవారు భరించలేకపోతున్నారు! ఛత్తీస్‌ఘడ్ ప్రభుత్వం తలపెట్టిన 'ఆపరేషన్ ప్రహర్' వల్ల ఎక్కువమంది మావోయిస్టులు చనిపోవటం, సరెండర్ కావటం జరిగింది! అయితే ట్రైబల్ హక్కుల కోసం పోరాడుతున్న యాక్టివిస్టు కూడా ఘర్షణలలో ప్రాణాలు కోల్పోతుండటంతో సివిల్ సొసైటీ ఆర్గనైజేషన్స్ ప్రభుత్వానికి సమస్య పరిష్కారంలో 'యాక్టివిస్ట్స్ ప్రాణాలు కోల్పోతున్నారు మేము సహించం' అనికూడా హెచ్చరిస్తున్నారు. మావోయిస్టులుకూడా ఒక విషయాన్ని గుర్తించి వారి పోరాటాలు వృధా అవుతున్నాయని,వారనుకున్న లక్ష్యం నెరవేరటంలేదని తెలుసుకొని ఈ ఫలితంలేని పోరాటాన్ని ఆపుటే శ్రేయస్కరం! తుపాకి గొట్టం ద్వారా సామాజిక మార్పురావటం దాదాపుఅసాధ్యం అని ఇప్పటికైనా వారికి అర్థం అయ్యేవుంటుంది! అమాయకులు ముఖ్యంగా అడవుల్లో నివసించేవారు, పోలీసులకు మావోయిస్టులకు మధ్యజరిగే యుద్ధంలో అనవసరంగా బలవుతున్నారు.కాలానికి ఎదురీదటం అనవసరం! కళ్ల ముందు ఆవిష్కరించబడుతున్న మార్పులను,నిజాలను మావోయిస్టులు చూడక తప్పదు! ఈసమస్యకు పరిష్కారం వారే!. ●

# ప్రశ్నార్థకమవుతున్న పార్టీల ఉనికి!

జోస్యుల వేణుగోపాల్

ప్రజాస్వామ్య పునాదులపై నిర్మించబడని పార్టీల ఉనికి కొన్ని సందర్భాల్లో ప్రశ్నార్థకమవుతుంది. మన దేశాన్ని బ్రిటిష్ వారు పరిపాలించినంతకాలం వారి పరిపాలనా పైశాచికత్వాన్ని భరించలేని భారతదేశ ప్రజల్లో ఎక్కువశాతం నాడు నిస్వార్థంగా స్వాతంత్ర్యం కోసం పోరాడిన నాయకులతో కూడిన జాతీయ కాంగ్రెస్‌పై అభిమానాన్ని నరనరాన నింపుకుని ఆ పార్టీ అంటేనే ఒక వైబ్రేషన్‌గా పార్టీని అభిమానించే ప్రజలు నేటికీ చాలామంది ఉన్నారు. నాడు ఎప్పుడూనిస్వార్థంగా ప్రజాసమస్యలపైన పోరాటాలు చేసేకమ్యూనిస్టు పార్టీ, ఇంకా కొన్ని చిన్న పార్టీలు ఉన్నా, కాంగ్రెస్ ప్రాభవం ఎక్కువగా ఉండేది. పాలనాపరంగా కొన్ని అసంబద్ధ నిర్ణయాలు చోటుచేసుకున్నా దేశ సార్వభౌమాధికారం పట్ల రాజీ లేకుండా పనిచేయడం వల్ల ఇందిరాగాంధీ గారి కాలం వరకు ప్రజల్లో ఆ పార్టీపై అభిమానం తగ్గలేదు. తర్వాత తరంలో అన్ని పార్టీల్లో కొత్త నాయకత్వం వచ్చి ఆలోచనల్లో మార్పు కారణంగా ఏకాభిప్రాయం కుదరక అధికార కుమ్ములాటలో అనేక రాష్ట్రాల్లో ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీలో నాయకులే కొత్త పార్టీల పేరుతో పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చి అధికారంలోకి రావడం జరిగింది. తర్వాత అధికార జనతా పార్టీలో భాగమైన బి.జె.పి. జాతీయ పార్టీగా కొంతకాలానికి అధికారంలోకి వచ్చింది. కాలక్రమేణా జాతీయ భావం కొరవడిన కారణంగా జాతీయ పార్టీలు తమతానులో ముక్కలైన ప్రాంతీయ పార్టీలతో తామే అధికారం కోసం పోరాడాల్సి వస్తోంది. ఇక రాష్ట్రాల్లోని ప్రాంతీయ పార్టీలు ప్రాంతీయ రాజకీయంతో తామే అధికారంలో ఉండాలనే కాన్సెప్ట్‌తో ప్రజలతో పనిలేకుండా కార్పొరేట్ సంస్థల్లోని ఉత్పత్తుల్లా ప్రభుత్వాలను ప్రమోట్ చేసుకుంటూ, ఎదుటి పార్టీవాళ్ళ ఉనికిని ఊడలతో సహా పెకలించే ప్రయత్నం చేస్తున్నారు. ప్రజలకు చేసే మేలు తగ్గడంతో ప్రజల మనసుల్లో పార్టీలకు సుస్థిర స్థానంలేక 'ఎప్పటికెయ్యది ప్రస్తుతమో' అన్నట్లుగా గెలిపిస్తున్నారు. జాతీయస్థాయిలోనే ఫిరాయింపులను ప్రోత్సహించి వాటికి సరికొత్త భాష్యం చెప్పి ప్రభుత్వాలను కూల్చేయడం, ప్రశ్నించే వారి పెదవులను పదవులతో నొక్కేయడం, లేదా జైల్లో కుక్కేయడం లాంటి



పనులతో రాష్ట్రంలోనో,దేశంలోనో తామునాయకత్వం వహించకపోతే ప్రజలకు భవిష్యత్తే ఉండదనే భ్రమల్లో ఉంచాలనుకోవడంతో తాత్కాలికంగా గెలిచినా, ప్రజల మనస్సుల్లో శాశ్వతంగా ఏ పార్టీ నిలిచి ఉండడం లేదు. అనేక రాష్ట్రాల్లో అధికారమే పరమావధిగా పార్టీపరంగా శత్రువర్గంతో కూడా జతకట్టే జాతీయ పార్టీలు పైకి తిట్టుకుంటూ లోపల అధికారాన్ని పంచుకునే ప్రాంతీయ పార్టీలు, ప్రజా సమస్యలను సొంతం మరచిపోయి ఉచితాలఎరలో జనాన్ని ఉతికి ఆరేసి, ఎలక్షన్ల సమయంలో అంతకుమించి అంటూ ఆఫర్లు ప్రకటిస్తూ, ప్రతి నియోజకవర్గంలో నాయకులు కాకుండా పార్టీ వ్యూహకర్తలను మోహరిస్తూ, విజయంకోసం తపిస్తున్న కారణంగా ప్రజలలో ఏహ్య భావం ఏర్పడి అధికారంలో ఉన్నా, లేకున్నా నాయకులను ప్రజలు పట్టించుకోవడం మానేశారు. ఒకసారి నెత్తినబెట్టుకున్న ప్రజలు మరోసారి అధః పాతాళానికి విసురుతున్నారు. విశాలమైన దేశాన్ని లేదా రాష్ట్రాన్ని పరిపాలించేవారికి విస్తృతమైన ఆలోచనా పరిధి లేకుండా రాచరికపు పోకడలతో వందిమాగధ తనంతో తనచుట్టూ కోటగోడలాంటి కోటరీ నిర్మించుకుని నలుగురు సలహా సూచనదార్లు, నలుగురు కన్సల్టెంట్లు, మరో పది మంది కార్పొరేట్ వ్యాపారస్థుల దన్నుతోపార్టీని నడపాలను కోవడం, పరిపాలనా పరిధిని కుదించి పాత ప్రభుత్వాలపై, వ్యక్తులపై వ్యక్తిగత అసంబద్ధ విమర్శలతో తమ క్రియా శూన్యతను దాటవేస్తూ ఐదేళ్ళు నెట్టేయాలనుకోవడం, మళ్ళీ అధికారం పట్టేయాలనుకోవడంతో తెలివి మీరిన ప్రజలు తమ ఓటుతో లెక్కలు సరిచేసి చుక్కలు చూపిస్తున్నారు. పరిమితంగా ముగ్గురు, నలుగురుచేతుల్లో అధికారం మూట గట్టి అధికారులను, ప్రజా ప్రతినిధులను మూలనబెట్టి, ప్రజల కళ్ళకు పరదాలు అడ్డుపెట్టి, ఉచితాలు మూటగట్టి ఇంటికి పంపినంత మాత్రాన ప్రజల మనసు గెలవలేరనేది అనేక సందర్భాల్లో ఋజువైన సత్యం. అభిమానాన్ని కూడా మనసులో పెట్టుకొని మగ్గిపోవాల్సిన పరిస్థితులు కల్పిస్తున్న నేటి నాయకత్వాల్లో విభిన్న సమాహారమైన అనేక పార్టీ లలో ఇంకా మిగిలి ఉన్న పాతతరం నాయకులు విలువల తో కూడిన రాజకీయానికి ప్రాధాన్యతనిచ్చితద్వారా ప్రజా భిమానం చూరగొనే విధంగా మార్పు తీసుకురావాలి. పార్టీలతో పనిలేకుండా ప్రజలందరినీ తమవారుగా భావించే పాలకులు ఓడినా, గెలిచినా ప్రజల మనసుల్లో నిలిచే ఉంటారనేది మాత్రం సత్యం. ●

# ప్రజావాక్కు



### రైతులపై జరిగిన దమనకాండపై చర్యలేవి?

రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యాలయం, చంద్రబాబు ఇంటిపై వైకాపా నేతల దాడిపై ఎట్టకేలకు పోలీసులు చర్యలు ప్రారంభించారు. అయితే గత వైకాపా పాలనలో అయిదు సంవత్సరాలపాటు అమరావతి రాజధాని రైతులపై పాలకుల,పోలీసుల దమనకాండ కొనసాగింది. మహిళా రైతులనుపాశవికంగా హింసించారు. వారి కట్టుబట్టలపై సైతం హేళనగా నిత్యం వ్యాఖ్యలుచేశారు. వారిపై జరిగిన దమకాండను అప్పటి జాతీయ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రేఖాశర్మ స్వయంగా వచ్చి చూసి, చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. కానీఎటువంటి చర్యలు తీసుకోలేదు. పాలకుల నిరంకుశ, పాశవిక విధానాలతో మనోవేదనకు గురై, రెండువందల మందికిపైగా రైతులు ప్రాణాలు కోల్పోయారు. అక్కడ మానవ హక్కులకు, పౌరుల స్వేచ్ఛకు భంగం కలిగింది.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### పారాలింపిక్స్‌లో కొత్త చరిత్ర

పారిస్ వేదికగా జరిగిన పారాలింపిక్స్‌లో భారత పారా వీరులు కొత్త చరిత్రసృష్టించారు. అంతులేని ఆత్మవిశ్వాసంతో వైకల్యాలను బట్టి సంకల్పబలంతో ఈ విశ్వక్రీడలు చరిత్రలోనే అత్యుత్తమ ప్రదర్శనచేశారు. ఏడుస్వర్ణాలు, 9రజతాలు, 13కాంస్యాలతో మొత్తం 29పతకాలు తమ ఖతాలో వేసుకున్నారు. ఏడాదిగా అనారోగ్యంతో బాధపడుతున్నా అవనీ తుపాకీ గురితప్పి స్వర్ణంగెలుచుకుంది. వెన్నునొప్పితో బాధపడుతూనే సుమిత్ అంటిల్ జావెలెన్ త్రోలో అగ్రస్థానంలో నిలిచాడు. తెలుగమ్మాయి జీవాంజి దీప్తి కాంస్యం గెలుచుకుంది. ప్రతిభను గుర్తించి ప్రోత్సహిస్తే విజయాలు సాధించడం సాధ్యమే.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### విలవిల్లాడిన బెజవాడ నగరం

కృష్ణానదికి గతంలో ఎన్నడూ ఇంతటి భారీ స్థాయిలో సంభవించని విధంగా వరదనీరు పోటెత్తడంతో విజయవాడ నగరం ఒక్కసారిగా హృదయ విదారకంగా మారిపోయింది. అసలు ఈఆందోళనకరమైన పరిస్థితి తలెత్తడానికి మానవ తప్పిదంకూడా ఒక కారణమే. ఏదిఏమైనా ఇప్పుడు బెజవాడ వాసులకు కావలసింది ఏసానుభూతో, ఓదార్పోకాదు. వారినిఆపదలో ఆదుకునే ఆపన్నహస్తం కావాలి.

-దాసం వెంకటరెడ్డి, బెంగళూరు

### ప్రతిపక్షాల వైఖరి సరికాదు

ఇటీవల రెండు తెలుగు రాష్ట్రాలలో కనీవినీ ఎరుగని రీతిలో వర్షాలు కురిశాయి. వరదలకు రెండు రాష్ట్రాల ప్రజలు విలవిల్లాడారు. ఆంధ్రప్రదేశ్‌లో టిడిపి కూటమి నేతలూ రాత్రింబవళ్ల వరద బాధితుల కోసం కష్టపడుతున్నారు. ముఖ్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వయోభారాన్నికూడా లెక్క చేయకుండా అలుపెరగక పనిచేస్తున్నారు. ఇక్కడ తెలంగాణలో ఖమ్మంలో కూడా రేవంత్‌రెడ్డి తనదైన శైలిలో సేవలను చేస్తున్నారు. ఇక రెండు రాష్ట్రాల ప్రతిపక్షాలు ప్రభుత్వాలని తీవ్రంగా విమర్శించే పనిలో పడ్డాయి. ఇది ముమ్మాటికి మంచి పద్ధతి కాదు. ఎక్కడ రాజకీయం చేయాలోఎక్కడ కూడదో వారు తెలుసుకోవాలి. వీలైతేప్రజలకూ ప్రభుత్వానికి సహకరించాలి.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద

### క్రీడా ప్రాంగణాలు నిర్మించాలి

ఇటీవల పారిస్‌లో జరిగిన ఒలింపిక్స్‌లో తెలంగాణ రాష్ట్రానికి చెందిన మహిళా క్రీడారత్నాలు తెచ్చిన పథకాలు తెలుగు జాతికి గర్వకారణం. ప్రభుత్వం వారిని ఆర్థికంగా,ఉన్నతంగా నజరానాలు ఇవ్వడం భవిష్యత్తులో క్రీడాకారులకు ఒకపిలుపు. అదే మన రాష్ట్రంలో పతకాలు లేకపోయినా ఆస్థాయిలో క్రీడాకారులు పోటీలకు వెళ్లేటట్లు తయారు చేయడం ముఖ్యం. జిల్లా, రాష్ట్ర స్థాయిలో క్రీడాకారులకు సదుపాయాలు, ఉత్తమ శిక్షణ, ఆర్థికప్రోత్సాహం, తగినరీతిలో పెంచితేచాలు. క్రీడా ప్రాంగణాలు ఆటగాళ్లతో అన్నిఅంశాల్లో చూపరులను తిలకించే విధంగా కనిపించాలి. అది అందరి కృషితో సాధ్యం.

-బొల్లోజు మేఘనాథం, విశాఖపట్నం

### విఘ్నేశ్వరుడికే జరిమానాలా?


మనది లౌకికదేశం. రాజ్యం దృష్టిలో అన్ని మతాలుసమానమే అనేభావన మన రాజ్యాంగంలోనే ఉంది. అలాంటిది ఏ మతాల పండుగలకు లేని ఆంక్షలు ఒక్క హిందూమతం పండుగలకే ఎందుకుఈ ప్రభుత్వాలు వర్తింపచేస్తున్నాయి. ఈ ప్రభుత్వాలు మైనారిటీ మతాలకి ఇచ్చే ప్రాధాన్యత ఈ దేశంలో మెజారిటీ వర్గమైన హిందూ మతం ఆచార వ్యవహారాలని ఎందుకు నొక్కిపెడుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం హిందువులపై వివక్ష చూపుతూ వినాయక చవితి మండపాలకు వినాయక విగ్రహాల ఎత్తును బట్టి, అలాగే మైకు వాడినందుకు రుసుములు వసూలు చేసేప్రకటన జిజియాపన్నును తలపిస్తోంది. వెంటనే మంత్రి గారు ఈ ప్రకటనను ఉపసంహరించుకోవాలి.

-గణేష్, కర్నూలు

# పరిష్కారం లేని సమస్యలుండవు!

రుద్రరాజు

ప్రతి ఒక్కరి జీవితంలో మరణం అనేది తథ్యం అయితే ఆ మరణం అనేది సహజం అయితేనే ఆ జీవితానికి సార్థకత. అయితే నేటి సమాజంలో జీవితంలో ఎదురయ్యే ఆటుపోట్లను ఎదుర్కోలేక, మారుతున్న జీవన పరిస్థితులలో మనిషి మనోధైర్యాన్ని కోల్పోతున్నాడు. చిన్న అపజయాన్ని కూడా తట్టుకోలేకపోతున్నాడు. చిన్న చిన్న సమస్యలను సైతం భూతద్దంలో చూస్తూ భయపడిపోయి ఆత్మహత్యలకు పాల్పడేవారు ప్రస్తుత పరిస్థితుల్లో అధికమవుతున్నారు. ఆత్మహత్యలకు పాల్పడుతున్న వారిలో ఎక్కువ మంది క్షణికావేశంలో తీసుకుంటున్న నిర్ణయాలే ఎక్కువగా ఉంటున్నాయి. ఈ సృష్టిలో విచక్షణా శక్తి ఉన్న ఏకైక జీవి మనిషి మాత్రమే. ఇతర ఏ జీవులకు మేధస్సు లేదు. మేధస్సు కలిగిన మనిషి మాత్రం అవివేకంగా బలవంతంగా నిండు ప్రాణాన్ని తనకు తానుగా బలిపెట్టుకుంటున్నాడు. చిత్రం ఏమిటంటే సృష్టిలో ఏ ఒక్క ఇతర జీవి కూడా ఆత్మహత్యకు పాల్పడడం లేదు. ఓ కష్టం, ఓ నష్టం, ఓ ఆవేదన, ఓ ఆవేశం, ఆక్రోశం, అనిశ్చితి, అభద్రత, ఇలా ఏదో ఒక కారణంతో ఒత్తిడి పెంచుకుని ఒక్క క్షణంలో విలువైన ప్రాణాలను తీసుకుంటున్నాడు మేధస్సు కలిగిన మనిషి. కారణం పరిష్కారం ఉన్న సమస్యలను కూడా ఎదుర్కోలేని మానసిక బలహీనత. దాని కారణంగానే జీవన యానంలో నిండు ప్రాణాన్ని నిలువునా తీసుకుంటున్నాడు. ఏళ్ల తరబడి ఎంతో అపురూపంగా తీర్చిదిద్దుకున్న ఒక నిండు ప్రాణాన్ని ఎలా తీసుకోవాలనిపిస్తున్నది. చావడానికి ఎంత ధైర్యం కాదు కాదు ఎంత బలహీనత. మేధస్సు కలిగిన మనిషి ఎందుకు ఇలా పిరికివాడైపోతున్నాడు. కాలక్రమేణా కాలంతోపాటు జీవనశైలిలో చాలా మార్పులు వచ్చాయి. పూర్వం ఉండే ప్రేమలు అప్యాయతలు బంధాలు క్రమేపీ పలుచనైపోయాయి. వ్యక్తిగత కుటుంబాల ప్రాబల్యం పెరిగిపోయాయి. అందమైన జీవితంలో ఆనంద క్షణాలు కనుమరుగవుతున్నాయి. ఆర్థిక సమస్యలతో ఒకరు, కుటుంబ కలహాలతో మరొకరు, భర్త వేధిస్తున్నాడని తల్లిదండ్రులు మందలించారని ప్రేమ విఫలమైందని, ఆకతాయిలు వేధించారని, సెల్‌ఫోన్ కొనివ్వలేదని కారణమేదైనా కావచ్చు క్షణికావేశంతో ఎందరో మృత్యుఒడిని ఆశ్రయిస్తున్నారు. కుటుంబంలో ఎవరికి ఎలాంటి బాధలు వచ్చినా, ఆపదలు ఎదురైనా మిగిలిన కుటుంబ సభ్యులంతా మద్దతుగా నిలిచి సదరు వ్యక్తిలో ఆత్మస్థైర్యాన్ని నింపేవారు.ఒకరికొకరు తోడు



గా ఉండేవారు. కానీ ప్రస్తుతం వ్యక్తిగత కుటుంబాల విస్తృతి వలన ఆ వ్యవస్థ కనుమరుగైపోయింది. క్రమంగా సమస్యలు అధికమవుతున్నాయి. ధైర్యం చెప్పేవారు కరువవడంతో సున్నిత మనస్థత్వం కలిగిన వారు చిన్న ఒత్తిడులకే ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. దాంపత్యంలో అభిప్రాయబేధాలు, గృహహింస, నయంకాని జబ్బులు, అవాంఛిత గర్భం,కుటుంబ యజమాని చనిపోవడం, సంతానం, ప్రేమ వివాహం చేసుకోవడం అనువంశిక జన్యులోపాలు కుటుంబంలో ఎవరి అండదండలు లేకపోవడం ఇలా కుటుంబ నేపథ్యంలో జరిగే సంఘటనలు ఆత్మహత్యలను ప్రేరేపిస్తున్నాయి. ప్రేమించిన వ్యక్తి నిరాకరించారని, ప్రేమించి మోసం చేశారని, వివాహానికి తల్లిదండ్రులు అంగీకరించలేదని ఆత్మహత్యలు చేసుకునే యువత ఎంతోమంది తనకు ఎంతో ప్రేమను పంచిన జన్మనిచ్చిన తల్లిదండ్రులు తోబుట్టువులు, బంధువులు ఎందరో ఉంటారు. వారందర్నీ శోకంలో ముంచి ఆత్మహత్యకు పాల్పడి సాధించేదేముంది. ఇది గ్రహించక ఎందరో బలవంతాన ప్రాణాలు తీసుకుంటున్నారు. కాలక్షేపం కోసం సరదా కోసం ఆడే ఆటలు కూడా ప్రాణాలు తీసేస్తున్నాయి. బ్లూవెల్ వంటి కిల్లర్ గేమ్ ఇప్పుడు ఆత్మహత్యలకు పురిగొల్పుతోంది. సామాజిక మాధ్యమాల అందుబాటులోకి వచ్చిన తరువాత ఒంటరిగా ఉండేయువత వాటి మాయలో పడి ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. పరీక్షలలో ఫెయిల్ అయ్యామని, మంచి మార్కులు రాలేదని, మంచి ర్యాంక్ రాలేదని తల్లిదండ్రులు తమపై పెట్టుకున్న లక్ష్యాలు చేరుకోలేకపోయాఇ అని నిలువునా ప్రాణాలు తీసుకుంటున్నవారు అనేకులు. దీనికి ప్రధానంగా తల్లిదండ్రులది లోపం. పిల్లల సామర్థ్యాన్ని గుర్తించకుండా పొరుగు పిల్లతో పోల్చిపిల్లలకు లక్ష్యాలు ఇవ్వడం వలన ఇవి ఎక్కువగా జరుగుతున్నాయని మానసిక వైద్యులు చెబుతున్నారు. చిత్రం ఏమిటంటే నూటికి 98 శాతం మార్కులు వచ్చిన వాళ్లు కూడా 99 మార్కులు రాలేదని ఆత్మహత్యలు చేసుకున్నవాల్లు లేకపోలేదు. నేటి విద్యావిధానంలో అవాంఛనీయ పోటీ నెలకొని ఉంది. మాదక ద్రవ్యాలు తీసుకునేవారు, మద్యం తాగేవారు క్షణికావేశంలో ఆత్మహత్య చేసుకుంటున్న సందర్భాలు కోకొల్లలు. మద్యం, డ్రగ్స్ మనిషిలో విచక్షణ కోల్పోయేలా చేస్తాయి. క్షణికావేశంలో ఆత్మహత్యకు పాల్పడేలా పురిగొల్పుతాయి. ఈ మధ్యకాలంలో రైతు ఆత్మహత్యలు బాగా పెరిగిపోయాయి. పంట కోసం కుటుంబ పోషణ కోసం తీసుకున్న రుణాలు పెరిగి రుణగ్రస్తతకు గురైనప్పుడు అవి తీర్చలేం అనేభీతితో ప్రాణాలు తీసుకుంటున్న చిన్న రైతులు అనేక మంది. వరుసగా పంట నష్టపోతున్న రైతులు కూడా ఈ దురాఘాతానికి పాల్పడుతున్నారు. కుటుంబం మొత్తాన్ని అనాథులు చేస్తున్నారు. ప్రతి సమస్యకు కచ్చితంగా పరిష్కారం ఉంటుంది. పరిష్కారం లేకుండా ఏసమస్య ఉండదు అని గమనించాలి. ధైర్యాన్ని కోల్పోకుండా ప్రతి అడుగుని ఒక సవాల్‌గా తీసుకోవాలి. చావు దేనికీ సమాధానం కాదు. ●

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# వైద్యుల నిరసనలతో 23 మంది రోగులు మృతి

## సుప్రీంకు నివేదిక ఇచ్చిన బెంగాల్ ప్రభుత్వం



**కోల్‌కత్తా, సెప్టెంబరు 9:** ట్రైనీడాక్టర్‌పై హత్యాచారం కేసుకుసంబంధించి సుప్రీం సోమవారం విచారణచేపట్టింది. సిబిఐ దర్యాప్తు నివేదికను అందచేసేందుకు మరో వారం రోజులు గడువు పొడిగించింది. అంటే 17వ తేదీలోపు నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. రాష్ట్రవైద్యుల నిరసనలతో ఇప్పటివరకూ 23 మంది ప్రాణాలు కోల్పోయారని బెంగాల్‌ప్రభుత్వం సుప్రీంకోర్టుకు నివేదించింది. సిబిఐ తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా మాట్లాడుతూ ఫోరెన్సిక్ నివేదిక కోసం నమూనాలను ఢిల్లీ ఎయిమ్స్‌కు పంపాలనుకుంటున్నట్లు చెప్పారు. మావద్ద ఫోరెన్సిక్ నివేదిక ఉందని, ఆ మృతదేహాన్ని ఉదయం 9.30 గంటలకు గుర్తించారని, ఆమెను అర్ధనగ్న స్థితిలో గుర్తించారని, అప్పుడు అక్కడ నమూనాలు సేకరించి బెంగాల్‌లోని ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపారని అయితే ఇపుడు ఆ నమూనాలను ఎయిమ్స్‌కు పంపించాలని సిబిఐ నిర్ణయం తీసుకుందని తెలిపారు. దీనిపై కోర్టు స్పందిస్తూ మంగళవారానికి కేసు వాయిదా వేస్తున్నామని, కొత్తగా నివేదిక ఇవ్వాలని సిబిఐని ఆదేశిస్తున్నట్లు సుప్రీం న్యాయమూర్తులు వెల్లడించారు. దర్యాప్తులో ఎలా కొనసాగాలో మేం సిబిఐకి చెప్పదలుచుకోలేదని అన్నారు. బెంగాల్ తరపున వాదించిన సీనియర్ న్యాయవాది కపిల్ సిబాల్ మాట్లాడుతూ ఘటన వెలుగుచూసిన రోజున మధ్యాహ్నం 1.47గంటలకు డెత్ సర్టిఫికేట్ ఇచ్చారని తెలిపారు. తర్వాత 2.55 గంటలకు అసహజమరణంగా కేసు నమోదయిందని చెప్పగా ఆ అసహజ మరణం నివేదికపై స్పష్టత రావాలని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ అన్నారు. ఆరోజు రికార్డయిన సిసిటివి ఫుటేజిని సిబిఐకి ఇచ్చారా అని రాష్ట్రాన్ని ప్రశ్నించారు. గత విచారణలో వైద్యుల నిరసనలపై సుప్రీం కీలక వ్యాఖ్యలుచేసింది. ఎలాంటి చర్యలు తీసుకోవద్దని బెంగాల్ ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఆందోళన చేస్తున్న వైద్యులు వెంటనే విధుల్లో చేరాలని కోరింది. విధుల్లో చేరిన తర్వాత వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని అధికారులకు సూచించింది. ఈ అంశాన్ని మరోసారి ప్రస్తావించిన ధర్మాసనం వైద్యుల భద్రత కోసం ఎలాంటి చర్యలు తీసుకున్నారని బెంగాల్ ప్రభుత్వాన్ని ప్రశ్నించింది.

సుప్రీం ఆదేశాలతో ఆర్జీకర్ ఆసుపత్రివద్ద రక్షణ కల్పిస్తున్న సిఐఎస్ఎఫ్‌కు బెంగాల్ ప్రభుత్వం సహకరించడంలేదని కేంద్రం సుప్రీంకోర్టుకు వివరించింది. కనీస సదుపాయాలులేక మహిళా సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారని తెలిపింది. బెంగాల్‌ప్రభుత్వం, సిఐఎస్ఎఫ్ వెంటనే ఆ సమస్యను పరిష్కరించుకోవాలని ఈరోజు రాత్రిలోగా వారికి అన్ని సదుపాయాలు కల్పించాలని ఆదేశించింది. అన్ని సోషల్ మీడియాల్లోను మృతురాలికి సంబంధించిన దృశ్యాలను తక్షణమే తొలగించాలని కోర్టు ఆదేశించింది. అలాగే నిరసన చేస్తున్న వైద్యులు వెంటనే విధుల్లో చేరాలని చీఫ్‌జస్టిస్ ఆదేశించారు. మంగళవారం సాయంత్రంలోపు వైద్యులు విధుల్లో చేరితే వారిపై ఎలాంటిచర్యలు తీసుకోవద్దని కోర్టు స్పష్టం చేసింది. విధుల్లోకి రాకపోతే వారిపై చర్యలు తీసుకునే అధికారం ప్రభుత్వానికి ఉంటుందని వెల్లడించింది.



## తెలుగు కేవలం భాషకాదు.. ఒక సంస్కృతి, సంప్రదాయం భారత జాతీయగీతం అన్ని రాష్ట్రాలను ప్రతిబింబిస్తుంది: రాహుల్

**డల్లాస్, సెప్టెంబరు 9:** భారత దేశంభిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలుస్తున్నదని, భాషలు సంప్రదాయాలు పేరుతో ఎవరినీ వేరుచేసి చూడొద్దని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. తెలుగుభాషగురించి ఆయన ప్రత్యేకించి ప్రస్తావించారు. భారత జాతీయ గీతం అన్ని రాష్ట్రాలను ప్రతిబింబిస్తుందని, సమానంగా చూపిస్తుందని, అంతేకానీ ఒక రాష్ట్రం బెస్ట్ మరో రాష్ట్ర సెకండ్ బెస్ట్ అని అందులో ఎక్కడా ఉండదన్నారు. ఈ గీతం మన దేశాన్ని రాష్ట్రాల సమాఖ్యగా చెపుతున్నది,. అప్పుడు ఒక రాష్ట్రం కంటే ఇంకోరాష్ట్రం ఎక్కువా కాదు. తక్కువా కాదు. అలాగేభాష సాంప్రదాయాలు కూడా అని తమిళం మాట్లాడేవారు మాకు నచ్చరని, హిందీ మాట్లాడేవారే ఇష్టమనం మనం చెప్పడంసరికాదని రాహుల్ అన్నారు. ఇపుడు తెలుగునే తీసుకోంది.

మనం తెలుగు అని చెపుతున్నపుడు అది కేవలం భాషకాదు. ఒక చరిత్ర, ఒక సంప్రదాయం, సంస్కృతి. హిందీతోపోలిస్తే తెలుగుభాష అంతముఖ్యం కాదని ఒకవేళ ఆ రాష్ట్రప్రజలకు మీరు చెప్పి నట్లయితే వారిని మీరు అవమానించినట్లే. అలా పోలుస్తూ తెలుగు చరిత్ర అక్కడి సంప్ర దాయం, సంస్కృతి పూర్వీకులు ముఖ్యంకాదని మీరు చెప్పినట్లేనని కాంగ్రెస్ ఎంపి అన్నారు. ఈ చిన్న తేడాను కొందరు అర్థం చేసుకోక పోవడం వల్లే భారత్‌లో దీనికోసం పోరాటం జరుగుతోందంటూ బిజెపిపై రాహుల్ విమర్శల దాడి చేసారు.

## ఇజ్రాయెల్, హమాస్ యుద్ధంలో జోక్యం చేసుకోలేం

### వెల్లడించిన సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 9:** ఇజ్రాయెల్, హమాస్ మధ్య జరుగుతోన్న యుద్ధానికి సంబంధించిన అంశంపై దాఖలైన పిటిషన్‌ను సోమవారం సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఇజ్రాయెల్‌కు భారత్ ఆయుధాలు, మిలిటరీ పరికరాల ఎగుమతిని నిలిపివేయాలని కేంద్రాన్ని ఆదేశించాలని కోరుతూ కోర్టులో వ్యాజ్యం దాఖలైంది. దేశవిదేశాంగ విధానపరమైన నిర్ణయాల్లో తాము జోక్యం చేసుకోలేమని వెల్లడించింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ మేరకు వ్యాఖ్యానించింది. ఈ విధంగా ఆదేశిస్తే ఆయుధాల ఎగుమతిలో భాగమైన సంస్థలు ఒప్పందాలు ఉల్లంఘించాయంటూ దావాలను ఎదుర్కొనే ప్రమాదం ఉంటుందని, అందుకే ఆ సంస్థలను నిలువరించలేమని కోర్టు పేర్కొంది. ఇలాంటి విషయాలు విదేశాంగ విధానంపై ప్రభావం చూపుతాయని వ్యాఖ్యానించింది. అశోక్‌కుమార్ శర్మ, మరికొందరు వ్యక్తుల తరఫున సీనియర్ న్యాయవాది ప్రశాంత్‌భూషణ్ ఈ పిల్ వేశారు. ఇజ్రాయెల్‌కు ఆయుధాలు సరఫరా చేసే భారతీయ సంస్థల లైసెన్స్ రద్దు చేసేలా కేంద్రాన్ని ఆదేశించాలని అందులో పేర్కొన్నారు. గత ఏడాది అక్టోబర్ 7న హమాస్ దాడి చేయడంతో ప్రతీకారంగా ఇజ్రాయెల్ మొదలుపెట్టిన పోరు అంతర్జాతీయంగా తీవ్ర ప్రభావాన్ని చూపుతోంది. గాజాలో రెండు వర్గాల మధ్య జరుగుతోన్న ఈ యుద్ధంలో 40 వేల మందికిపైగా పాలస్తీనా వాసులు ప్రాణాలు కోల్పోయారని స్థానిక ఆరోగ్య విభాగం వెల్లడించింది. హమాస్ దాడిని ఖండించిన భారత్ చర్చల ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలని రెండు వర్గాలకు సూచిస్తోంది. అలాగే కాల్పుల విరమణ ఒప్పందం ఆలస్య మవుతుండటం, ఇటీవల ఆరుగురు బందీలు మృతి చెందడంపై తీవ్ర ఆందోళన వ్యక్తమవు తోంది. చర్చలు ఫలప్రదం కావడానికి తగిన ప్రయత్నాలను నెతన్యాహు చేయడం లేదన్న కోణంలో అధ్యక్షుడు జో బైడెన్ ఇటీవల వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే.

## వైద్యురాలి తల్లిదండ్రులకు లంచం ఇవ్వలేదు..

### ఆరోపణలు తోసిపుచ్చిన బెంగాల్ సిఎం మమతా బెనర్జీ



**కోల్‌కతా, సెప్టెంబరు 9:** కోల్‌కతాలో జూనియర్ వైద్యురాలి హత్యాచార ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. ఈ కేసు దర్యాప్తులో పోలీసులకు అక్రమాలకు పాల్పడ్డారంటూ బాధితురాలి తల్లిదండ్రులు చేసిన ఆరోపణలపై పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పందించారు. వారు చేసిన ఆరోపణలను దీదీ కొట్టిపారేశారు. తమ ప్రభుత్వంపై అపనిందలు వేసే ప్రయత్నమంటూ మండిపడ్డారు. బెంగాల్ ప్రభుత్వాన్ని అపనిందల పాలుచేసే ప్రయత్నం జరుగుతోంది. బాధితురాలి తల్లిదండ్రులకు మేము ఎప్పుడూ డబ్బు ఇవ్వలేదు. ఒక నిండు జీవితాన్ని డబ్బు ఎప్పటికీ భర్తీ చేయలేదు. కానీ వారి కుమార్తె జ్ఞాపకార్థం ఏదైనా మంచి పనిచేయాలని భావిస్తే వారికి మా ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చా. ఆ విషయంలో వారు నన్ను ఎప్పుడైనా సంప్రదించవచ్చు. ఎప్పుడే ఏం మాట్లాడాలో నాకు తెలుసు అని దీదీ పేర్కొన్నారు. ఇదంతా కేంద్రంలోని బిజెపి చేస్తున్న కుట్ర. ఇందులో వామపక్షాలు కూడా ఉన్నాయి. మా ప్రభుత్వంపై కుట్ర చేస్తున్నాయి. పొరుగు దేశంలోని పరిస్థితులను కూడా తమకు అనుకూలంగా మార్చుకుంటున్నాయి. భారత్, బంగ్లాదేశ్ రెండూ వేర్వేరు దేశాలు అనే విషయాన్ని కూడా మరిచిపోయారు అని మమతా బెనర్జీ ఆరోపించారు. నిరసనలు కొనసాగిస్తున్న వైద్యులు వెంటనే విధుల్లో చేరాలని సిఎం కోరారు. కాగా కేసులో దర్యాప్తులో పోలీసులు అక్రమాలకు పాల్పడ్డారంటూ బాధితురాలి తల్లిదండ్రులు సంచలన ఆరోపణలుచేసిన సంగతి తెలిసిందే. కేసును తప్పుదోవ పట్టించేందుకు పోలీసులు ప్రయత్నించారని హడావుడిగా తమ కుమార్తె దహన సంస్కారాలు పూర్తి చేయించారని తెలిపారు. తమకు లంచం కూడా ఇవ్వచూపారని ఆరోపించారు. ప్రజలకు వాస్తవాలు తెలియనీయకుండా కేసును అణగదొక్కేందుకు పోలీసులు మొదటి నుంచి ప్రయత్నిస్తున్నారని సంచలన ఆరోపణలు చేశారు. దీనిపై తాజాగా స్పందించిన దీదీ ఈ వ్యాఖ్యలు చేశారు.

## సిబిఐకి సవాల్‌గా మారిన బెంగాల్ హత్యాచార కేసు



**కోల్‌కతా, సెప్టెంబరు 9:** పశ్చిమబెంగాల్‌లో వెలుగు చూసిన ఘోర హత్యాచార ఘటన జరిగి సరిగ్గా నెల రోజులవుతోంది. తొలుత బెంగాల్ పోలీసులు ఈ కేసును దర్యాప్తు చేయగా ఇప్పుడది సిబిఐ పరిధిలో ఉంది. కానీ ఇంతవరకు ఈ విచారణ ఒక కొలిక్కి రాలేదు. దర్యాప్తు సంస్థకు ఈ కేసు సవాల్‌గా మారిందని తెలుస్తోంది. దీనిపై సిబిఐ అధికారి ఒకరు మీడియాతో మాట్లాడారు. నేరం జరిగిన ప్రాంతంలో తగిన ఆధారాలు లభించకపోవడంతో, ఆ ప్రభావం దర్యాప్తుపై పడుతోందన్నారు. ఆ డాక్టర్ మృతదేహం దొరికిన మరుసటి రోజు సెమినార్ హాల్ సమీపంలో ఉన్న రెస్ట్‌రూం, టాయిలెట్‌ను కూల్చివేయాలని ఆర్జీకర్ వైద్య కళాశాల మాజీ ప్రిన్సిపల్ సందీప్ ఘోష్ ఆదేశించినట్లు సిబిఐ గుర్తించింది. అప్పుడే కీలక ఆధారాలు మిస్ అయినట్లు తాము అనుమానిస్తున్నట్లు చెప్పారు. అలాగే మృతదేహాన్ని గుర్తించిన వెంటనే సెమినార్ హాల్ వద్ద భారీగా జనం గుమిగూడినట్లుగా ఉన్న ఒక వీడియో వైరల్ అయింది. ఈ ఘటనకు నిరసగా ఆగస్టు 14న అర్ధరాత్రి చేపట్టిన ఆందోళన ఆసుపత్రిలో విధ్వంసానికి దారితీసింది. ఈ రెండు సందర్భాల్లో ఆధారాలు ధ్వంసమయ్యాయా? అనే అనుమానాలు తలెత్తాయి. కానీ కోల్‌కతా పోలీసులు అలాంటిదేవీ లేదని వెల్లడించిన సంగతి తెలిసిందే. ఇదిలా ఉండగా ఈ ఘటనపై బాధితురాలి తల్లిదండ్రులు హైకోర్టులో వేసిన పిటిషన్‌లో గ్యాంగ్ రేప్ జరిగి ఉండవచ్చని అనుమానాలు లెవనెత్తారు. ఆధారాలు మొత్తం తారుమారయ్యాయని ఆరోపించారు. ఈ పరిణామాలన్నింటిని ఉద్దేశించి సిబిఐ అధికారి మాట్లాడుతూ ఈ కేసులో తగిన ఆధారాలు లేవు. అందుకే మా అధికారులు తొందరగా ఓ కొలిక్కి రాలేకపోతున్నారు. డిఎన్ఎ ఫలితం, ఘటనా స్థలంలో లభించిన ఆధారాలు, పలువురిని ప్రశ్నించిన మీదట లభించిన వివరాల ప్రకారం ఆ డాక్టర్‌పై జరిగిన దాడిలో ఒకరికి మించి వ్యక్తుల ప్రమేయం లేదని వెల్లడయింది. ఘటనా స్థలంలో సేకరించిన నమూనాలు, రాయ్ నమూనాలతో మ్యాచ్ అయ్యాయి అని అన్నారు. ఇదిలా ఉండగా అసలైన నేరస్తుల కాపాడేందుకు సంజయ్‌ను ఇరికించారని అతడి తరఫు న్యాయవాది వాదిస్తున్న సంగతి తెలిసిందే. మరోవైపు కేసు విచారణలో భాగంగా ఆసుపత్రిలో చోటుచేసుకున్న ఆర్థిక అవకతవకలు వెలుగులోకి వచ్చాయి. దాంతో మాజీ ప్రిన్సిపల్ ఘోష్‌తో సహా మరో ముగ్గురిని సిబిఐ అరెస్టు చేసింది. ఇడి కూడా ఈ అక్రమాలను విచారిస్తోంది. అర్జీకర్ ఆసుపత్రిలోని సెమినార్ రూమ్‌లో ఆగస్టు 9న పిజి విద్యార్థి విగత జీవిగా కనిపించి ఉండటాన్ని గుర్తించారు. తొలుత ఆత్మహత్య చేసుకుందని అధికారులు చెప్పినప్పటికీ హత్యాచారమని దర్యాప్తులో గుర్తించారు.

## వంతెనతోపాటు కొట్టుకుపోయిన ట్రక్కులు, కార్లు

### ఉత్తర వియత్నాంలో పెను వరద బీభత్సం



**హనోయ్, సెప్టెంబరు 9:** అత్యంత శక్తివంతమైన టైఫూన్ యాగి ప్రభావంతో వియత్నాం వణికిపోయింది. వరదలు, కొండచరియలు విరిగిపడిన ఘటనల్లో మరణించిన వారి సంఖ్య 59 కి చేరింది. ఉత్తర వియత్నాంలో అనేక నదులు ప్రమాదకరస్థాయిలో ప్రవహిస్తున్నాయి. వరదల కారణంగా ఓ ఉక్కు వంతెన కూలిపోయిన ఘటనలో అనేక కార్లు, ట్రక్కులు కొట్టుకుపోయాయి. మరో ఘటనలో 20 మంది ప్రయాణికులతో కూడిన బస్సు కూడా వరద ప్రవాహంలో కొట్టుకుపోయింది. ఉత్తర వియత్నాంలోని ఫుతో ప్రావిన్స్‌లో రెడ్ నదిపై నిర్మించిన ఉక్కు వంతెన కూలిపోయింది. ఈ ఘటనలో 10 కార్లు, ట్రక్కులు, రెండు బైక్‌లు నీళ్లలో పడిపోయినట్లు స్థానిక మీడియా వెల్లడించింది. ముగ్గుర్ని బయటకు తీసుకురాగా.. మరో 13 మంది గల్లంతయ్యారు. మరో ప్రావిన్సు కావో బాంగ్‌లో వరదలకు కొండచరియలు విరిగిపడ్డాయి. ఆ జల ప్రవాహంలో 20 మంది ప్రయాణికులతో కూడిన ఓ బస్సు కొట్టుకుపోయింది. సహాయక బృందాలు రంగంలోకి దిగినప్పటికీ ఘటన ప్రదేశానికి చేరుకోలేక ఆగిపోయాయి. యాగి టైఫూన్ శనివారం వియత్నాం తీరం దాటగా ఆ సమయంలో అక్కడి ఉత్తర తీరప్రాంతాలు వణికి పోయాయి. విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో 30 లక్షల మందికిపైగా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. లక్షల హెక్టార్లలో పంట నష్టం వాటిల్లినట్లు అంచనా. ఈ ప్రాంతాన్ని తాకిన అత్యంత శక్తివంతమైన టైఫూన్‌లలో 'యాగి'ని ఒకటిగా పేర్కొంటున్నారు.



## న్యూఢిల్లీలో బాణాసంచాపై నిషేధం

### కాలుష్యం కట్టడికి చర్యలు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 9:** రాబోయే శీతాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని ఢిల్లీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దేశ రాజధాని నగరంలో కాలుష్య నియంత్రణే లక్ష్యంగా బాణసంచా తయారీ, విక్రయాలపై నిషేధం విధిస్తున్నట్లు ప్రకటించింది. ఈ నిషేధం వచ్చే యేడాది జనవరి 1 వరకు అమలులో ఉంటుందని ఢిల్లీ పర్యావరణ శాఖమంత్రి గోపాల్‌రాయ్ వెల్లడించారు. బాణసంచా ఆన్‌లైన్‌లో విక్రయం, డెలివరీలకు సైతం ఈ నిషేధం వర్తిస్తుందని తెలిపారు. ఈ నిషేధాన్ని కఠినంగా అమలు చేసేందుకు ఢిల్లీ పోలీసు, ఢిల్లీ కాలుష్య నియంత్రణ కమిటీ, రెవెన్యూ శాఖల సమన్వయంతో కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఢిల్లీలో వాయు కాలుష్యాన్ని నియంత్రించడమే లక్ష్యంగా నిర్దేశించుకున్న 21 ఫోకస్ పాయింట్ల ఆధారంగా శీతాకాల కార్యాచరణ ప్రణాళికలో భాగంగానే తాజా నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు.

## భారత్‌తో పారదర్శక సత్సంబంధాలు అభిలషిస్తున్నాం

### బంగ్లా సారథి మహమ్మద్ యూనస్




**ఢాకా, సెప్టెంబరు 9:** భారత్‌తో సత్సం బంధాలను కోరుకుంటోందని బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ ప్రధాన సలహాదారు మహమ్మద్ యూనస్ పేర్కొన్నారు. ఈ సంబంధాలు సమాన హోదాతో పారదర్శకంగా ఉండాల న్నారు. ఈ విషయాన్ని అక్కడి ప్రభుత్వ న్యూస్ ఏజెన్సీ బిఎస్ఎస్ వెల్లడించింది. ఇటీవల ఉద్యమాల్లో పాల్గొన్న విద్యార్థులు, ఇతర వర్గాలతో మహమ్మద్ యూనస్ భేటీ అయ్యారు. దీనిపై అడిగిన ప్రశ్నకు ఆయన సహాయకుడు మహఫుజ్ ఆలం స్పందిస్తూ.. 'మేం భారత్‌తో మంచి సంబంధాలు నెరపాలని భావిస్తున్నాం. ఇవి కచ్చితంగా సమానత్వం, పారదర్శకంగా ఉండాల్సిన అవసరం ఉందని యూనస్ చెప్పారు' అని వెల్లడించారు. పొరుగు దేశాలతో సంబంధాల విషయంలో బంగ్లాదేశ్ పరస్పర గౌరవం ఇస్తుందని పేర్కొన్నారు. సార్క్ (సౌత్ ఏషియన్ అసోసియేషన్ రీజనల్ కోపరేషన్)ను పునరుద్ధరించాలని యూనస్ నొక్కి చెప్పినట్లు ఆలం తెలిపారు. భారత్‌తో కూర్చొని బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా రాజకీయ వ్యాఖ్యలు చేస్తున్నారని మహమ్మద్ యూనస్ ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ఆమెను అప్పగించాలని బంగ్లాదేశ్ ప్రభుత్వం కోరే వరకు ఆమె భారత్‌లో మౌనంగా ఉండాలన్నారు. లేకపోతే ఆమె వ్యాఖ్యలు ఇరుదేశాల సంబంధా లపై ప్రతికూల ప్రభావం చూపుతుందని హెచ్చరించారు.

**రాజ్‌నాథ్ ప్రకటనపై ఆశ్చర్యం:** మరోవైపు మన కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ మాట్లాడుతూ బంగ్లాదేశ్‌పై చేసిన వ్యాఖ్యలపై ఆ దేశ విదేశాంగ శాఖ సలహాదారు ఎండి తౌహిద్ హుస్సేనీ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. 'ఆ వ్యాఖ్యలను చూసి నేను ఆందోళన చెందడం కంటే.. ఆశ్చర్యపోయాను. ఆయన అటువంటి వ్యాఖ్యలు ఎందుకు చేశారో నాకు తెలియదు. వాటి వెనక నాకు బలమైన కారణమేదీ కనిపించలేదు' అని అన్నారు. ఇటీవల లఖ్‌నవూలో జరిగిన కమాండర్ కాన్ఫరెన్స్‌లో రాజ్‌నాథ్‌సింగ్ మాట్లాడుతూ.. గాజా, ఉక్రెయిన్‌లో పరిస్థితితోపాటు భవిష్యత్తులో వచ్చే సవాళ్లను ఎదుర్కోవడానికి వీలుగా సైనికాధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. అనుకోని ఘటనలు చోటుచేసుకొంటే వెంటనే ఎదుర్కొనేలా ఉండాలని పేర్కొన్నారు.

## మంకీపాక్స్ అనుమానితులకు పరీక్షలు..

### రాష్ట్రాలు అప్రమత్తంగా ఉండాలని కేంద్రం సూచన



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 9:** దేశంలో తొలిసారి మంకీపాక్స్ అనుమానితుడిని గుర్తించడంతో కేంద్రం అప్రమత్తమై రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు కీలక అడ్వైజరీ జారి చేసింది. ఇప్పటికే ప్రపంచ ఆరోగ్య సంస్థ ఈ వ్యాధిని పబ్లిక్ హెల్త్ ఎమర్జెన్సీగా ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా జారీచేసిన హెల్త్ అడ్వైజరీ ప్రకారం భారత్‌లో ఇప్పటి వరకు ఒక్క మంకీపాక్స్ కేసు కూడా నిర్ధారణ కాలేదు. కానీ దీని విషయంలో రాష్ట్రాలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఈ క్రమంలో ఆరోగ్య మంత్రిత్వ శాఖ సూచించిన వ్యూహాలను అమలు చేయాలని పేర్కొంది. దేశంలో మంకీపాక్స్ క్లస్టర్లను గుర్తించడానికి నేషనల్ ఇంటిగ్రేటెడ్ సర్వైలెన్స్ ప్రోగ్రామ్ పని చేస్తోందని పేర్కొన్నారు. ఎయిర్‌పోర్టుల్లో మంకీపాక్స్ స్క్రీనింగ్ మరింత వేగవంతం చేసినట్లు వెల్లడించింది. అనుమానిత కేసులను పరీక్షించేందుకు వీలుగా ఐసిఎంఆర్ ఆధీనంలోని పరిశోధనాశాలల నెట్‌వర్క్‌ను బలోపేతం చేస్తున్నట్లు హెల్త్ మినిస్ట్రీ పేర్కొంది. రాష్ట్రాలు చర్మ, ఎస్‌టిడి వ్యాధులకు చికిత్స చేసే క్లినిక్స్‌పై దృష్టి పెట్టాలని సూచించింది. వ్యాధి లక్షణాలు కనిపించిన పేషెంట్ల విషయంలో అప్రమత్తంగా వ్యవహరించాలి. ఈ వ్యాధి, దాని వ్యాప్తిపై అవగాహన కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలిన తెలిపింది. ప్రజల్లో అనవసర భయాలు పోగొట్టేందుకు కృషి చేయాలని కేంద్ర ఆరోగ్యశాఖ తన అడ్వైజరీలో పేర్కొంది. ఈ వ్యాధిని 1958లో తొలిసారి గుర్తించారు. 1970లో మొదటిసారిగా ఓ మనిషికి ఇది సోకింది. ముఖ్యంగా ఉష్ణమండల ఆఫ్రికా దేశాల్లోని మారుమూల గ్రామాల్లో మాత్రమే ఎక్కువగా కనిపించేది. అయితే ప్రపంచ వ్యాప్తంగా శాస్త్రవేత్తలు, ఆరోగ్య విభాగాలు దీనిని నిర్లక్ష్యం చేశాయి. తొలిసారి 2022లో భారీ స్థాయిలో మంకీపాక్స్ వ్యాపించింది. దీంతో ఉలిక్కిపడిన ప్రపంచదేశాలు దీనిపై పరిశోధనలకు నిధులను పెంచాయి. మంకీపాక్స్‌లో రెండు వేరియంట్లు ఉన్నాయి. క్లాడ్ 1, క్లాడ్ 2గా వర్గీకరించారు. ప్రసుత్తం ప్రపంచవ్యాప్తంగా క్లాడ్ 1 ఐబి వేరియంట్ వేగంగా వ్యాపించడమే ఆందోళనకు కారణం. లైంగిక సంబంధాల కారణంగా ఈ వేరియంట్ వేగంగా వ్యాపిస్తుంది.

### భారత్‌లో తొలి ఎంపాక్స్ కేసు నిర్ధారణ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 9:** భారత్‌లో మంకీపాక్స్ కేసు నిర్ధారణ అయింది. విదేశాలనుంచి వచ్చిన ఒక యువకుడి నమూనాలను పరీక్షించగా అది పశ్చి ఆఫ్రికాలో వ్యాప్తిలో ఉన్న క్లేడ్-2రకంగా తేలింది. అత్యయక స్థితికి కారణమైన క్లేడ్‌వన్ కాదని,ప్రస్తుతానికి ఆందోళన చెందాల్సిన పనిలేదని కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించింది. బాధితుడి ఆరోగ్యం ప్రస్తుతం నిలకడగానే ఉందని ఆ యువకుడిని ఐసొలేషన్‌లో ఉంచినట్లు తెలిపారు. సేకరించిన నమూ నాలను ప్రయోగశాలలకు పంపిస్తే మంకీపాక్స్ అని నిర్ధారణ అయింది. గతంలో భారత్‌లో వెలుగుచూసిన 30కేసుల తరహాలోనే ఈకేసు ఉందని కేంద్రం ప్రకటించింది. డబ్ల్యుహెచ్ఒ ఇటీవల ప్రకటించిన క్లేడ్‌వన్ ఆందోళనకర వైరస్ కాదని నిర్ధారించింది.



## రామమందిర ట్రస్టు అధ్యక్షుడు గోపాల్‌దాస్ ఆరోగ్యం విషమం

**లక్నో, సెప్టెంబరు 9:** శ్రీరామజన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్టు ప్రెసిడెంట్ మహంత్ నృత్యగోపాల్‌దాస్ ఆరోగ్యం క్షీణించింది. ప్రస్తుతం ఆయనను లక్నోలోని మేదాంత ఆసుపత్రిలో చేర్పించారు. ఐసియువార్డులో ఆయనచికిత్స పొందుతున్నారు. ఆయన ఆరోగ్యం విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. ఓ డాక్టర్ల బృందం ప్రస్తుతం ఆయన ఆరోగ్యాన్ని నిరంతరం పర్యవేక్షిస్తున్నది. మూత్రాశయ, ఉదర సంబంధిత రుగ్మతలతో ఆయన బాధపడుతున్నారు. ఆదివారం సాయంత్రమే ఆయన్ను మేదాంత ఆసుపత్రిలో చేర్చారు. కృష్ణ జన్మాష్టమి వేడుకల్లో పాల్గొనేందుకు మథు వెళ్లిన సమయంలో ఆయన అస్వస్థతకు గురయ్యారు. తొలుత గ్వాలియర్‌లో ఆయనకు చికిత్స అందించారు. కోలుకోకపోవడంతో ఆయన్ను లక్నోకు తరలించారు.

## హర్యానా ఎన్నికల్లో కాంగ్రెస్‌తో ఆప్ కటీఫ్..

### అన్ని స్థానాల్లోను అభ్యర్థులు పోటీకి..

**న్యూఢిల్లీ,సెప్టెంబరు 9:** హర్యానా అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి కాంగ్రెస్ పార్టీతో పొత్తులు లేనట్లేనని ఆప్ స్పష్టంచేస్తోంది. మొత్తం 90 స్థానాల్లోను తమ పార్టీ అభ్యర్థులను పోటీకి దించుతామని ప్రకటించింది. అంతేకాకుండా మొత్తం 20 మంది అభ్యర్థులతో మొదటి జాబి తాను విడుదలచేసింది. వీరిలో 11 స్థానాల కుగాను ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ తమ అభ్యర్థుల జాబితాను వెల్లడించిన సంగతి తెలిసిందే. ఆప్ హర్యానా మాజీ బాస్ సుశీల్‌గుప్తా మాట్లాడుతూ రెండో జాబితాను కూడా సత్వరమే విడుదల చేస్తామని ప్రకటించింది. ఇప్పటివరకూ వేచి చూసేధోరణిలో ఉన్న ఆప్ కాంగ్రెస్‌తో ఇక వీలు కాదని తెగతెంపులుచేసుకున్నట్లు స్పష్టం అవుతోంది. రెండుపార్టీలు కలిసి పోటీచేసి బిజెపిని కట్టడిచేయాలని అధికారంలోకి రాకుండా అడ్డుకోవాలని నిర్ణయించిన కొద్ది రోజులకే మళ్లీ బ్రేకులు పడ్డాయి. సీట్లపంపకాలవద్దనే క్లిష్టం అయింది. ఆప్ కనీసం పదిసీట్లు కావాలని కోరితే కాంగ్రెస్ పార్టీ ఏడుస్థానాలు మాత్రమే ఇవ్వగలమని చెపుతూ వచ్చింది. గత పార్లమెంటు ఎన్నికల్లో కురుక్షేత్ర స్థానం ఇస్తే పార్టీ తన అభ్యర్థిని గెలిపించుకోలేకపోయిందని ఆ తర్వాత ఈ స్థానం బిజెపికి చెందిన నవీన్‌జిందాల్ చేతిలో పెట్టిందని కాంగ్రెస్ విమర్శిస్తోంది. మాజీ సీఎం భూపీందర్‌సింగ్ హుడా సొంతప్రాంతం అయిన స్థానాలు కూడా ఆప్ కోరింది. అయితే ఈస్థానాలన్నింటినీ హుడా తన విధేయులకు ఇవ్వాలని భావించారు. పొత్తులు రాష్ట్ర పరిధిలోకాదని జాతీయ స్థాయిలో అని అందువల్లనే వారితో మాట్లాడటం లేదని ఇపుడు యుద్ధం బిజెపి, కాంగ్రెస్ పార్టీల మధ్యనేనని తేల్చేశారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన దీపక్ బబారియా మాట్లాడుతూ తమ పార్టీ కేవలం స్వల్పసంఖ్యలో మాత్రమే సీట్లు ఇవ్వగలదని, ఆప్ రాఘవ్‌చద్దా ఈ విష యమై మాట్లాడరని చెప్పారు. అయితే చివరకు డీల్ వీలుకాదని తేలిపోయింది. అందువల్లనే ఇపుడు ఆప్ అన్నిస్థానాలకు తన అభ్యర్థులను పోటీకి దించుతోంది. బిజెపిని కట్టడిచేసేందుకు ప్రతిపక్ష పార్టీలన్నీ మరోసారి సమైక్యం కావా లన్న భావనను రాహుల్ గాంధీ వ్యక్తంచేసారు. హిందీ బెల్ట్‌లో కాషాయ పార్టీని కట్టడిచేయా ల్సిందేనని, 2014 నుంచి పట్టుమీదున్న బిజెపిని ఈ సారి గద్దెదించాలన్న లక్ష్యంతో ఉన్నారు. అయితే ఆప్ లోక్‌సభ ఎన్నికల్లో విఫలం కావడంతో కాంగ్రెస్ పార్టీదే పైచేయి అయింది. ఇపుడు అదే అసెంబ్లీ ఎన్నికల పరంగా ప్రభావితంచేస్తోంది. కాంగ్రెస్ పార్టీపరిస్థితి ఇపుడు మరింత బలపడిందని, వినేశ్ ఫొగట్, బజ్‌రంగ్‌పూనియాలు పార్టీలో చేరడంతో మరింతగా మెరుగుపడినట్లు భావిస్తోంది.



వినేశ్‌ఫొగట్ జులానా స్థానంనుంచి పోటీ చేస్తుంటే పూనియా కాంగ్రెస్ పార్టీ రైతు విభాగాన్ని పర్యవేక్షిస్తారని తేలింది.

# 12 నుంచి దులీప్‌ట్రోఫీ రెండో రౌండ్ క్రికెట్ పోటీలు

## - టీంలను ప్రకటించిన బిసిసిఐ
## - రెండు మైదానాల్లో జరగనున్న మార్పులు



సోమవారం అనంతపురం చేరుకున్న భారత్ క్రికెట్ ప్లేయర్లు

**అనంతపురం, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త బ్యూరో** ఈ నెల 12నుంచి దిలీప్‌ట్రోఫీ క్రికెట్‌పోటీల్లో భాగంగా రెండో రౌండ్ పోటీలు ఈ నెల 12వ తేది నుంచి అనంతపురం ఆర్‌డిటి స్టేడియంలో రెండో రౌండ్ పోటీలు జరగనున్నాయి. ఇందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చురుగ్గా ఇప్పటికే దిలీప్ ట్రోఫీ క్రికెట్ పోటీల్లో భాగంగా మొదటి విడత సిడి టీంలు అనంతపురం స్టేడియంలో తలపడగా ఏబి టీంలు బెంగుళూరులోని చిన్న స్వామి స్టేడియంలో తలపడిన విషయం తెలిసిందే. రెండో విడత పోటీల్లో భాగంగా అనంతపురం ఆర్డిటి స్టేడియంలో 12వ తేది నుంచి నాలుగు టీంలు పోటీ పడుతున్నాయి.

దిలీప్‌ట్రోఫీలో భాగంగా టీం, భారత్ సీ టీంతోను, భారత్-ఏ టీం, భారత్-డి టీంతో తలబడుతున్నాయి. ఇందుకు రెండు మైదానాలను సిద్దం చేశారు. స్టేడియంలో జరిగే మ్యాచ్ మాత్రమే ప్రేక్ష కులు వీక్షించేందుకు అవకాశం ఉంది. స్టేడియం సమీపంలో మరో మైదానంలో జరిగే మ్యాచ్‌ను ప్రత్యక్షంగా అక్కడే కూర్చుని ప్రేక్షకులు వీక్షించేందుకు అవకాశం లేదు. టీవీలో లైవ్‌లో రెండు మ్యాచ్‌లను వీక్షించొచ్చు. ఇదిలా ఉండగా భారత్-ఎ టీం, భారత్-బి టీం జట్ల సభ్యులు రియాన్ పరాగ్, రింకు సింగ్, శివం, దూబే, ఖలీల్ అహ్మద్, వర్మ తదితరులు సోమవారం రోజు అనంతపురం చేరుకున్నారు. ఏబి జట్లు కూడా అనంతపురం చేరుకోవడంతో మంగళవారం ప్రాక్టీస్ చేసే అవకాశం ఉంది. భారత్ ఏ, బి జట్ల సభ్యులు వీరే.. దిలీప్ ట్రోఫీ క్రికెట్ పోటీల్లో భాగంగా ఈ నెల 12వ తేది నుంచి అనంతపురంలో జరిగే మ్యాచ్‌లకు భారత్ ఏ, బి జట్లను బిసిసిఐ సోమవారం అధికారికంగా ఆ జట్ల వివరాలు ఇలా ఉన్నాయి.

**జట్టు-ఎ :** మయాంక్ అగర్వాల్ (కెప్టెన్), రియాన్ పరాగ్, ఎస్‌కె రషీద్, తిలక్ వర్మ, శివమ్ దూబే, అక్షయ్, వాడ్కర్, థనుష్ కోటియన్, షమ్స్ ములానీ, ప్రసిద్ కృష్ణ, ఖలీల్ అహ్మద్, అవేష్‌ఖాన్, కుమార్ కుషగ్గా, శాశ్వత్‌రావత్, అక్విబ్‌ఖాన్, ప్రథమ్ సింగ్, కోచ్ సునీల్ జోషి.
**టీం-బి :** అభిమన్యు ఈశ్వరన్ (కెప్టెన్), ర ఇంకూ సింగ్, నవదీప్ సైనీ, వాషింగ్టన్ సుందర్, ముఖేష్‌కుమార్, ఆర్.సాయికిషోర్, ముషీర్‌ఖాన్, నితీష్‌కుమార్‌రెడ్డి, సుయాష్, ప్రభుదేశాయ్, రాహుల్‌చాహర్, ఎన్.జగదేషన్, హిమాన్షు, మంత్రి సౌరాశిష్ లహరి, మోహిత్ ఆవస్తి, సింగ్, కోచ్ సితాన్షు కోటక్ టీం డి-అక్సర్ స్థానంలో నిశాంత్, తుషార్ దేశ్ పాండే స్థానంలో కావరప్ప ఉన్నారు.

# జాతీయ విపత్తుగా విజయవాడ వరదనష్టం

## - తక్షణం రాష్ట్రానికి రూ.7 వేల కోట్లు సహాయం - పిసిసి మీడియా ఛైర్మన్ తులసిరెడ్డి డిమాండ్

**చిత్తూరు, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:** రాష్ట్రంలో విజయవాడలో సంభవించిన వరదలతో కనివినీ ఎరుగని నష్టం జరిగింది. బుడమేరు వరద వల్ల విజయవాడ, దాని పరిసర ప్రాంతాలు అల్లకల్లోలం అయ్యాయి. ఈ పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంను ఉదారంగా ఆదుకోవాలి. వియడవాడ వరదలను జాతీయ వరదలుగా పరిగణించి కేంద్ర ప్రభుత్వం జాతీయ విపత్తుగా సత్వరం ప్రకటించి తక్షణ సహాయం కింద రాష్ట్రానికి 7 వేల కోట్ల రూపాయలు విడుదల చేయాలని రాష్ట్ర ఎపిసిసి మీడియా ఛైర్మన్ తులసీరెడ్డి డిమాండ్ చేశారు. చిత్తూరు ప్రెస్‌క్లబ్‌లో నూతనంగా ఎన్నికైన జిల్లా కాంగ్రెస్ పార్టీ, నగర కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సభ్యులను ఆయన అభినందించిన అనంతరం విలేకరులతో మాట్లాడారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గత ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడానికి అనేక కారణాలు వున్నప్పటికీ అందులో ప్రధాన కారణం ప్రజలు ఆ పార్టీ ఎన్నికల హామీగా ఇచ్చిన సూపర్ సిక్స్ వాగ్దానాలు అన్నారు. రాష్ట్రంలో గత ప్రభుత్వంపై వున్న వ్యతిరేకతతో పాటు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే మరింత లబ్ది చేకూరుతుందని భావించిన ప్రజలు తెలుగుదేశం పార్టీని గెలిపించారన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి మూడు నెలలు పూర్తి అయినప్పటికీ సూపర్ సిక్స్ హామీల్లో ఒక్క సామాజిక పెన్షన్ల పంపిణీ మినహాయించి మిగిలిన ఐదు హామీలను ప్రభుత్వం అమలు చేయలేదన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన మిగిలిన ఐదు హామీల మాట ఏమిటని ఆయన నిలదీశారు. ఈ ఐదు హామీలను అధికారం చేపట్టి మూడు నెలలు కావస్తున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. యువగళం కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు నిరుద్యగ భృతి కింద ప్రతి నెల 3 వేల రూపాయలు చెల్లిస్తామని ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ హామీ ఇచ్చిందని, అయితే ఈ హామీకి సంబంధించి ఇప్పటి వరకు అతిగతి లేదన్నారు. దీనిని ఎప్పటి నుండి అమలు చేస్తారనేది స్పష్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే గత ప్రభుత్వంలో విద్యార్థులకు అమ్మఒడి పథకం అమలు అయ్యేదని తాము అధికారంలోకి వస్తే ఈ పథకంను తల్లికి వందనంగా మార్చి ఒక కుటుంబంలో ఎంత మంది విద్యార్థులు వుంటే అంతమందికి ఒకొక్కరికి ప్రతి ఏడాది 15 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తామని హామీ ఇచ్చారన్నారు. అర్ధ విద్యాసంవత్సరం కావస్తున్నప్పటికీ తల్లికి వందనం పథకం ఊసే ప్రభుత్వం ఎత్తడం లేదని విమర్శించారు. తల్లికి వందనం పథకం ఎప్పటి నుండి అమలు చేస్తారనే విషయంపై ప్రభుత్వం సత్వరం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే గత ప్రభుత్వంలో రైతులకు పంట సాగుకు భరోసా ఇవ్వడానికి రైతు భరోసా పథకం కింద ప్రతి ఏడాది 15 వేల రూపాయలు అందేదని, తాము అధికారంలోకి వచ్చే ఈ పథకం పేరును అన్నదాత సుఖీభవ పథకంగా మార్చి ప్రతి రైతుకు ఏడాదికి 20 వేల రూపాయలు చెల్లిస్తామని హామీ ఇచ్చారన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే ఖరీఫ్ ముగింపు దశకు చేరుకుందని, అయితే రైతులు మాత్రం అన్నదాత సుఖీభవ పథకం కోసం వెయ్యి కళ్ళలో ఎదురు చూస్తున్నారన్నారు.

ప్రస్తుత ప్రభుత్వం రైతుకు ఏడాదికి 20 వేల రూపాయలు కాదా కానీ 20 పైసలు సైతం సహాయం చేసింది లేదని ఈ విషయంను ప్రభుత్వం గమనించి అన్నదాత సుఖీభవ పథకంను సత్వరం అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# అర్ధరాత్రి విరిగిపడిన కొండచరియలు

## చట్రాపల్లిలో జనం బెంబేలు ఒకరు మృతి, ముగ్గురు గల్లంతు, నలుగురిని రక్షించిన గ్రామస్తులు



**గూడెంకొత్తవీధి, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త** మండలంలో గాలికొండ పంచాయితీ చట్రాపల్లి గ్రామంలో విషాదం చోటుచేసుకుంది గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు అర్ధరాత్రి కొండ చరియలు విరిగిపడడంతో గ్రామం అతలకుతలమైంది వరద ఉధృతికి ముగ్గురు గల్లంతయ్యారు. హుటాహుటిన గ్రామస్తులు గాలింపు చర్యలు చేపట్టగా కొర్ర కుమారి, అనే గృహిణి మృతదేహం లభించింది. గ్రామానికి సహాయక చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరగా విషయం తెలుసుకున్న జిల్లా కలెక ్టర్ దినేష్‌కుమార్ గ్రామానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టాలని ఐటీడీఏ పీవో, అధికారులను ఆదేశించారు. హుటాహుటిన బయలుదేరిన ఐటీడీఏ పీవో అభిషేక్ గ్రామానికి చేరుకునుందుకు త్రీవంగా ప్రయత్నించారు. మార్గమధ్యంలో రహదారులు ధ్వంసం కావడం వంతెనలు కొట్టుకుపోవడంతో మరో మార్గం లేక సంపంగిగొంది నుంచి వెనుదిరిగారు. చరవాణి ద్వారా గ్రామంలో పరిస్థితిని ఎప్పటికప్పుడు ఆరాతీస్తూ గ్రామస్థులకు పురావాస కేంద్రాలకు తరలించే ఏర్పాట్లు చేపట్టారు. గాయాలైన వారికి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిచికిత్స అందించాలని ఆదేశించారు. గిరిజన ఆదివాసి గ్రామాలలో ఇటువంటి ఘటనలు జరగడం బాధాకరమన్నారు. ఎవరు అధైర్యపడవద్దని రహదారుల తాత్కాలికంగా రాకపోకలకు ఇబ్బందులను తొలగిస్తున్నామన్నారు. చిట్రాపల్లి గ్రామంలో 30కుటుంబాలు 120మంది జనాభా ఉన్నారని రెవెనూ ్య అధికారులు పిఒ దృష్టికి తీసుకుని వచ్చారు. చట్రాపల్లి గ్రామస్తులను సప్పర్ల ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలకు తరలించి పునరావాసం ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అందరకి భోజన వసతి సదుపాయాలు కల్పించాలన్నారు. ప్రభుత్వ భవనాలను రెవెన్యూ అధికారులు ఆధీనంలోకి తీసుకుని బాదితులకు ప్రత్యామ్నయ ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. రెవెనూ ్య అధికారులు ఆధీనంలోకి తీసుకుని బాధితులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. వైద్యసేవలు అవసరమైన వారిఇ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి వైద్యం అందించాలని సూచించారు. జాతీయ రహదారి అధికారుల సహాయం తీసుకుని యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ప్రాతిపదికన మరమ్మత్తులు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.లంకపాకలు గ్రామం వద్ద కల్వర్టు దగ్గర బారి కేడింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. అదేవిధంగా నేషనల్ హైవే అధికారుతో మాట్లాడి రహదారుల మరమ్మత్తులకు సహాకారం అందించాలన్నారు రింతాడ గ్రామం వద్ద వర్షాలకు దెబ్బతిన్న రహదారిని పరిశీలించారు. కొండ చరియలు విరిగిపడి మృతిచెందిన కొర్ర కుమారి కుటుంబానికి జాతీయ విపత్తుల సంస్థ నిభంధనల ప్రకారం ఐదు లక్షల ఎక్స్ గ్రేషియా అల్లూరి జిల్లా కలెక ్టర్ దినేష్‌కుమార్ ప్రకటించారు. గాయపడిన వారికి సప్పర్ల ఆరోగ్య కేంద్రంలో చికిత్స అందిస్తున్నామని పరిస్థితి నాలకడగా ఉందని కలెక్ట ర్ తెలిపారు. ఈకార్యక్రమంలో రహదారులు భవనాల శాఖ బాల సుందరబాబు, గిరిజన సంక్షేమ శాఖ డి ఇ చాణక్యరావు, ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, డిప్యూటీ తహసిల్దార్ కుమారస్వామి ఎంపీపీ బోయిన కుమారి, వైసీపీ మండల అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్, ఎస్పై అప్పలసూరి ఈవోపీ ఆర్బీ పాపారావు జనసేన తెదెపా నాయకులు ఇతరప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# వినాయకచవితి ఉత్సవాలకు పూర్ణాహుతి


నృత్యనీరాజనంతో అలరిస్తున్న కళాకారులు

**ఇంద్రకీలాద్రి, సెప్టెంబర్ 9, ప్రభాత'వార్త' :** దుర్గమ్మ ఆలయంలో ఈనెల 7 నుండి జరుగుతున్న వినాయకచవితి ఉత్సవాలకు సోమవారం పూర్ణాహుతిని నిర్వహించి ముగింపు పలికారు. శ్రీ నటరాజస్వామివారి ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన ఈ పూర్ణాహుతి అనంతరం సాయంత్రం 5 గంటలకు గణపతి స్వామివారి మూర్తిని పవిత్ర కృష్ణానదిలో నిమజ్జనం చేశారు. **- కూచిపూడి నృత్యంతో నీరాజనం:** దుర్గమ్మ ఆలయంలో ధర్మపథంలో భాగంగా సోమవారం కళావేదికపై విజయవాడకు చెందిన నాట్య తరంగిణి డ్యాన్స్ ఇన్సిట్యూట్ కు చెందిన నాట్యాచార్యులు ఎం అనూష నాయుడు నేతృత్వంలో కళాకారులు నారాయణాచ్యుత, కృష్ణం కలయసఖి, తరంగం, శబ్దాలు, భావములోన, కొండలలో, అయిగిరినందిని, చక్కటితల్లికి చాంగుభళా, ముద్దుగారే, జయజనార్ధన, శ్రీనివాస కళ్యాణం, నందగోప తదితర కీర్తనలకు కూచిపూడి నృత్యం భక్తులను అలరించింది.

# చిట్టి చేతుల పెద్ద సాయం - చంద్రబాబు ప్రశంస

## - భారీగా విరాళాలను ముఖ్యమంత్రికి అందించిన దాతలు

**విజయవాడ.సెప్టెంబరు9,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలో వరద భాధితులకు పలు విద్యాసంస్థలకు చెందిన చిన్నారులు తమ తల్లిదండ్రులు ఇచ్చే చిన్నపాటి మొత్తాలను వరద బాధితులకు అందిస్తున్నారు.వారందిస్తున్న సేవల పట్ల సీఎం చంద్రబాబు ఎంతె సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.పసి మనస్సులో సేవ గుణం,తమ చిన్నపాటి ఖర్చులకు తల్లిదండ్రుల ఇచ్చే డబ్బును తనకు అందించడం పట్ల ఆయన సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.పశ్చిమ గోదావరి జిల్లా పడమర విప్పర్రు గ్రామం లోని శ్రీ విద్యా నికేతన్ పాఠశాల విద్యార్ధులు విరాళం ఇచ్చారు. వారి పాకెట్ మనీని విరాళంగా ఇస్తు వీడియోను సిఎం చంద్రబాబు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. చిట్టిచేతులు పెద్ద సాయం చేశాయంటూ ప్రశంసించారు. ఆ వీడియో తనకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. విద్యార్ధులకు ఉన్నత విలువలు నేర్పుతున్న స్కూల్ యాజమాన్యాన్ని సిఎం అభిపందించారు. ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం,ఇతరులను గౌరవంగా చూడటం లాంటి లక్షణాలు మావత్వాన్ని పెంచుతాయని, చిన్నారులను భాధ్యత గల పౌరులుగా తీర్ది దిద్దుతాయని ఆయన పేర్కొన్నారు. విజయవాడలో ఎన్టీఆర్ జిల్లాకు చెందిన విద్యాసంస్థలు చేయూతను అందిస్తున్నాయి. నందిగామ కాకతీయ విద్యాసంస్థల అధినేతలు కాపారవీంద్రనాథ్,కార్తీకేయ తమ సంస్థ తరుపున,వ్యక్తిగతంగాను,విద్యార్థుల తమ చేతి ఖర్చులకు తల్లిదండ్రులు ఇచ్చి డబ్బును విరాళంగా ఇచ్చిన డబ్బుతో ఆహర పదార్దాలు. పాలు.పండ్లు,బాధితులకు విజయవాడ ముంపు ప్రాంతాల్లో తిరిగి అందించారు.ఇక వరద బాధితులను ఆదుకునేందుకు ప్రజల నుంచి అనుహ్యంగా స్పందన లభిస్తోంది. ముఖ్యమంత్రి సహాయనిధికి విరివిగా విరాళాలను నేరుగా ఆయన చేతులకు చెక్కుల రూపంలో అందిస్తున్నారు. విశాఖ పట్టణం చెందిన జీఎంఆర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చల్లా ప్రసన్న.సీఈఓ మనోమేరాయ్ రూ.2.5 కోట్లు. ఏఐజీ హస్పిటల్స్ డాక్టర్ డి.నాగేశ్వరరెడ్డి రూ.1కోటి,వెల్ జాన్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ అధినేత వేలమాటి జనార్దన్‌రావు రూ.కోటి చెక్కులను సీఎంకు అందించారు.మెప్మా తరుపున తేజ్‌భరత్ రూ.1కోటి, ప్రసాద్ సీడ్స్ అధినేత ప్రసాద్ రూ.50లక్షలు, తణకు ఎమ్మెల్యే అరిమిల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో సింగపూర్ ప్రవాస తెలుగువారు రూ.17.5లక్షలు,సిద్దార్ద మెడికల్: కాలేజీ పూర్వ విద్యార్ది డాక్టర్ అమ్మన్న రూ.15లక్షలు, పాతపట్టణం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు రూ.10లక్షలు,ఎన్ఆర్ఐ సురేష్ మానుకొండ, ఉప్పు వినోద్‌బాబు,వరదా అమర్ రూ.10 లక్షలు అందించారు.

ఏపీ ప్రభుత్వ డాక్టర్స్ అసోషియేషన్ నుంచి డాక్టర్ ఐ.బాబ్జి శ్యామ్‌కుమార్ రూ.6లక్షలు, బెస్ట్ ఆగ్రో లైవ్ లిమిటెడ్ యాజమాన్యం సూర్యదేవరం బాబు,వెంకట రమా ప్రసాద్

రూ.5లక్షలు,వల్లూరి రవీంద్రనాథ్,తేజ్ రూ.5లక్షలు,మండపేట రైస్ మిల్లర్స తరపున రూ.5లక్షలు, చాంబర్ ఆఫ్ కామర్స్ తరుపున రూ.1,5లక్షలు,రోటరీ క్లబ్బు తరపున రూ.75వేలకు సంబంధించిన చెక్కులను ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు అందించారు.

# ప్రకాశం బ్యారేజీని ఢీకొన్న బోట్లు వైఎస్సార్సీ నేతలవే సిఎం చంద్రబాబుకు అధికారుల నివేదిక..

**విజయవాడ సెప్టెంబరు 9 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రకాశం బ్యారేజీకి బోట్లు ఢీకొన్న ఘటనపై సీఎం చంద్రబాబుకు విచారణ అధికారులు నివేదిక సమర్పించారు. ఈ సంఘటనలో కుట్ర కోణం ఉందనినివేదికలో స్పష్టం చేసారు.గేట్లును ఢీకొన్న బోట్లు వైకాంగ్రెస్‌పార్టీ నేతలు కార్యకర్తలకు చెందినవని నిర్ధరించారు. వైకాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ తలశిల రఘురామ్ ,బాపట్ల మాజీ ఎంపీ నందిగం సురేష్ అనుచరులు బోట్లుగా గుర్తించినట్లు నివేదికలో వెల్లడించారు. ఇసుక అక్రమ తవ్వకాలకు నందిగం సురేష్ ఉషాద్రికి చెందిన బోట్లనే వినియోగించుకునే వారని చెప్పారు. బోట్ల రిజిస్ట్రేషన్ నెంబర్ల ద్వారా యజమానులను గుర్తించామన్నారు. ప్రకాశం బ్యారేజీని ఢీకొన్న బోట్లను ఉషాద్రి కర్రి నరసింహ్ స్వామి గూడూరు నాగమల్లేశ్వరీలకు చెందినవిగా గుర్తించారు. ఉషాద్రికి చెందిన మూడు బోట్లను కలిపి కట్టడం వెనుక కుట్ర కోణం ఉందని చెప్పారు. సహజంగా మూడింటిని కలిపి కట్టరని నివేదికలో వ్యాఖ్యానించారు. వాటికి ఇనుప చైన్ల లంగరు వేయకుండా ప్లాస్టిక్ తాళ్లతో కట్టేసినట్లు పేర్కొన్నారు. తమ బోట్లతో పాటు సమీపంలోని మరో రెండింటిని కూడా కొట్టుకెళ్లేలా కుట్ర చేశారని తెలిపారు. సెప్టెంబరు 2న తెల్లవారు జామున 3 గంటల సమయంలో 5 బోట్లు ప్రకాశం బ్యారేజీ గేట్లను ఢీ కొట్టినట్లు నివేదికలో స్పష్టం చేశారు. అవి గేట్లకు ఉండే కౌంటర్ వెయిట్‌లకు కాకుండా బ్యారేజీ పిల్లర్లను బలంగా ఢీకొడితే ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉండేదని తెలిపారు. మరోవైపు పోలీసులు నిందితుల కాల్ డేటాను విశ్లేషిస్తున్నారు.

# బాధితులపై చేయి చేసుకున్న విఆర్ఓపై ప్రభుత్వం సీరియస్

## విధుల నుండి తొలగింపు

**విజయవాడ,సెప్టెంబరు 9,ప్రభాతవార్త ప్రతినిధి:** వరద భాధితులపై చేయి చేసుకున్న విఆర్ఓ జయలక్ష్మి తీరుపై ప్రభుత్వం సీరియస్ అయ్యింది. విఆర్ఓను విధుల నుండి తప్పిస్తున్నట్లు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ సృజన వెల్లడించారు. ఆమెకు షోకాజ్ నోటీసులను ఇచ్చినట్లు తెలిపారు. బాధితులతో సంయమ్వరంగా వ్యవహరించాలని ఇప్పటికే చంద్రబాబు అధికారులకు సూచించారు. బాధలో ఉన్న బాధితులు ఓ మాట అన్నా ఓపిగ్గా సమాధానం చెప్పాలని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. సీఎం స్వయంగా హెచ్చరించినా పలువురు ఉద్యోగుల తీరు మారట్లేదనే అభియోగాలు ఉన్నాయి. దీంతో అలాంటి వారి విషయంలో ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోంది. ఎక్కడైన బాధితుల పట్ల అనుచితంగా వ్యవహరించిన వారి సమాచారం వెలుగులోకి వస్తే వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు నేరుగా ఆదేశించారు. ఈ నేపథ్యంలో మంచినీరు, ఆహారం తమ వీధిలోకి అందలేదని విజయవాడలో వరద భాధితులు ప్రశ్నించినందుకు విఆర్ఓ జయలక్ష్మి ఒకరి చెంప పగులగొట్టారు. అక్కడితో ఆగకుండా పోలీసుల ముందు భాధితుడిని దుర్భాషలాడారు. నన్నే ప్రశ్నిస్తావా? అంటూ భాధితులపైనే అధికారులకు ఫిర్యాదు చేశారు. భోజనాలు, మంచినీరు అందటం లేదని ప్రశ్నించినందుకు ఇలా ఓ విఆర్ఓ,వరద భాధితులపై చేయి చేసుకోవడం వివాదానికి దారి తీసింది. ఆమె వైఖరిపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలోనే ఉన్నతాధికారులు చర్యలు తీసుకున్నారు.

# ఇడబ్ల్యుఎస్ లేకుండా మెడికల్ అడ్మిషన్లు

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు హైకోర్టు నోటీసులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 9:** ఎంబిబిఎస్, బిడిఎస్,పిజీ కోర్సుల్లో ఈడబ్లుఎస్ రిజర్వేషన్ల కల్పనకు మార్గదర్శకాలు రూపొందించక పోవడంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. మార్గదర్శకాలపై వివరణ ఇవ్వాలని ఆదేశిస్తూ విచారణను ఈనెల 18వ తేదీకి వాయిదా వేసింది. 2024-25 విద్యా సంవత్సరానికి ఎంబిబిఎస్,పీజీ కోర్సుల్లో ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్ల కల్పనకు మార్గదర్శకాలు జారీ చేయాలంటూ జనవరి 1న కాళోజీ నారాయణరావు మెడికల్ సైన్స్ యూనివర్సిటీ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు లేఖ రాసినా స్పందించకపోవడాన్ని సవాలు చేస్తూ బిజెపికి చెందిన కామారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే కాటేపల్లి వెంకటరమణారెడ్డి హైకోర్టులో పిటీషన్ దాఖలు చేశారు. ఈ పిటీషన్‌పై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ ఆరాధే,జస్టిస్ జె.శ్రీనివాసరావులతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది.

ఈడబ్లుఎస్ రిజర్వేషన్లు కల్పించామంటూ ఆగస్టు 28న తాను వినతి పత్రం ఇచ్చినా పట్టించుకోలేదని పిటీషనర్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఎన్ఎంసీ నోటిఫికేషన్ ప్రకారం ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్లు 10శాతం అమలు చేయాల్సి ఉందన్నారు. అయితే రాష్ట్రంలో ఈ ప్రస్తావనే లేకుండా అడ్మిషన్లు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.

వాదనలను విన్న ధర్మాసనం ప్రతివాదులైన కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ,విద్యాశాఖ,రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి,కాళోజీ నారాయణరావు యూనివర్సిటీలకు నోటీసులు జారీ చేసింది. పూర్తి వివరాలతో కౌంటర్లు దాఖలు చేయాలని ఆదేశిస్తూ విచారణను 18వ తేదికి వాయిదా వేసింది.

# ఫోన్ ట్యాపింగ్ నిందితుడు భుజంగరావుపై మరోకేసు నమోదు

**హైదరాబాద్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడుగా ఉన్న మాజీ అదనపు ఎస్‌పి భుజంగరావుపై సైబరాబాద్ పరిధిలో మరోకేసు నమోదయింది. గతంలో ఆయన కూకట్ పల్లి ఎసిపిగా ఉన్న సమయంలో భూవివాదంలో ఓ వ్యక్తిని బెదరించినట్లు ఆరోపణలు రాగా ఇప్పుడు అదే వ్యక్తి సైబరాబాద్ పోలీసు కమిషనర్ అవి నాష్ మొహంతిని కలిసి ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై సైబరాబాద్ ఆర్థిక నేరాల విభాగం భుజంగరావుపై కేసు నమోదుచేసి విచారణ చేబట్టింది. భుజంగరావును గత మార్చి నెలలో హైదరాబాద్ పశ్చిమ మండల పోలీసులు అరెస్టు చేయడం తెలిసిందే. అప్పటి నుంచి ఆయన చంచల్‌గూడ జైల్లో రిమాండు ఖైదీగా ఉండగా ఇటీవలే ఆయనకు నాంపల్లి కోర్టు అనారోగ్య కార ణాలతో మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. గుండెసంబంధ వ్యాధి కార ణంగా ఆయన హైదరాబాద్‌లో ఉంటూ వైద్యం చేయించుకుంటున్నారు.

# శివార్లలో వేగంగా గ్రీన్ ఫార్మాసిటీ

## కాలుష్యరహితంగా ఉండేలా అన్ని చర్యలు తీసుకోవాలి
## భూములు కోల్పోయిన వారికి ఫార్మాసిటీలో భాగస్వామ్యం
## పరిశోధన,శిక్షణ,నైపుణ్యాల కోసం ప్రత్యేక విశ్వవిద్యాలయం
## ఫార్మాసిటీ అభివృద్ధిపై సమీక్షించిన సిఎం రేవంత్‌రెడ్డి


సోమవారం సాయంత్రం సచివాలయంలో గ్రీన్ ఫార్మా సిటీ ప్రణాళికలపై మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి అధికారులతో మాట్లాడుతున్న సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 9:** హైదరాబాద్ శివార్లలో (ముచ్చెర్లలో)గ్రీన్ ఫార్మాసిటీ అభివృద్ధిని వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం సచివాలయంలో ముఖ్యమంత్రితో పాటు రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు గ్రీన్ ఫార్మా సిటీ ప్రణాళికలపై సుదీర్ఘంగా చర్చించారు. పర్యావరణ హితంగా కాలుష్య రహితంగా ఉండేలా గ్రీన్ ఫార్మాసిటీ అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గ్రీన్ ఫార్మా సిటీ అభివృద్ధికి అవసరమైతే నూతన సాంకేతికతను ఉపయోగించు కోవాలని సిఎం సూచించారు. గ్రీన్ ఫార్మాసిటీలో భూములు కోల్పోయిన వారికి గ్రీన్ పార్మాసిటీ అభివృద్ధిలో భాగస్వామ్యం కల్పించాలని ముఖ్యమంత్రి చెప్పారు. అందుకు అవస రమైన ప్రణాళికలు రూపొం దించాలని అధికా రులను ఆదేశించారు. పరిసర ప్రాంతాల ప్రజలకు ఇబ్బంది లేకుండా పరిశ్రమల అభివృద్ధి జరగాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు. అక్కడ అభివృద్ధికి అవసరమైన రోడ్లు, తాగునీరు, విద్యుత్, డ్రైనేజీలు,తదితర మౌలిక సదుపాయాల నిర్మాణాలను వీలైనంత తొందరగా చేపట్టాలని సిఎం ఆదేశించారు. భవిష్యత్తుకు అవసరాలను అంచనా వేసుకొని,వాటికి అనుగుణంగా మౌలిక సదుపాయాలు ఉండాలని సిఎం అధికారులను అప్రమత్తం చేశారు. పక్కాగా ప్రణాళికలు సిద్దం చేసుకొని పనులు చేయాలని సూచించారు. గ్రీన్ ఫార్మాసిటీలో పెట్టుబడులకు ఇప్పటికే పేరొందిన ఫార్మా కంపెనీలు ముందుకు వస్తున్నాయని, త్వరలోనే ఆ కంపెనీలతో సంప్రదింపులు జరుపుతామని సిఎం తెలిపారు. ఔషదాల తయారీ కంపెనీలు,బయెటెక్ అండ్ లైఫ్ సైన్సెస్ కంపెనీలకు కొత్తగా నెలాకొల్పే అత్యాధునిక గ్రీన్ ఫార్మా సిటీ సింగిల్ స్టాప్‌గా ఉండాలని ముఖ్య మంత్రి అభిప్రాయపడ్డారు. యాంటీ బయాటిక్స్, ఫెర్మంటేషన్ ఉత్పత్తులు, సింథటిక్ డ్రగ్స్, రసాయి నాలు, విటమిన్లు, వ్యాక్సిన్లు, డ్రగ్ ఫార్ము లేషన్, న్యూట్రా స్యూ టికల్స్, హెర్బల్ ఔషధ ఉత్పత్తులు,ప్రత్యేక రసాయనాలు, కాస్మోటిక్స్ తదితర సంబంధిత ఉత్పత్తులన్నింటికీ ఫార్మా సిటీలో ప్రాధాన్యముంటుందని చెప్పారు.

# అధికారుల్లో 'హైడ్రా' వణుకు

## ముందస్తు బెయిల్ పిటిషన్‌కు అప్పీలు
## ప్రభుత్వ అధికారులకు బెయిల్ ఇవ్వొద్దని కోరిన పోలీసులు

**హైదరాబాద్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారిన హైడ్రా అక్రమ నిర్మాణాలపై దృష్టి పెడుతూనే అనుమతులు ఇచ్చిన అధికారులపై కొరడా ఝులిపిస్తుంది. ఈ నేపథ్యంలో పలువురు ప్రభుత్వ అధికారులపై సైబరా బాద్ ఆర్థిక నేరాల విభాగానికి హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఫిర్యాదు చేశారు. దీంతో సైబరాబాద్ ఆర్థిక విభాగం పోలీసులు కేసులు నమోదు చేసి చందానగర్, బాచుపల్లిలోని గవర్నమెంట్ ఉద్యోగులపై చర్యలు తీసుకున్నారు. దీంతో మరోవైపు కేసుల నమోదుతో పలువురు అధికారులు ముందస్తు బెయిల్‌కు దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో బాచుపల్లి తహసీల్దార్ పూల్‌సింగ్, లాండ్ అండ్ రికార్డ్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాసులు, హెచ్ఎండీఏ అసిస్టెంట్ ప్లానింగ్ ఆఫీసర్ సుధీర్‌కుమార్ ముందస్తు బెయిల్‌కు పిటిషన్ దాఖలు చేసుకున్నారు. ఈక్రమంలో ప్రభుత్వ అధికారులకు బెయిల్ ఇవ్వొంద్దంటూ కోర్టును సైబరాబాద్ ఆర్థికవిభాగం పోలీసులు కోరారు.





# బాధితులకు అండగా ఎన్డీఏ ప్రభుత్వం..

## - ఎమ్మెల్యే గిడ్డి..



**అంబాజీపేట,సెప్టెంబర్ 9 ప్రభాతవార్త..** విజయవాడ వరద బాధితులకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అన్నారు. ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు విజయవాడలో వరద బాధితులకు అండగా నిలిచి తన వంతు సహాయక చర్యలను అందిస్తున్నానని ఎమ్మెల్యే గిడ్డి తెలిపారు. ఈ మేరకు బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ, శానిటేషన్ నిర్వహణ, ప్రజా సమస్యలు తెలుసుకోవడం వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు.

# జగనన్న కాలనీలో పర్యటించిన ఉప ముఖ్యమంత్రి పవన్

## బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలింపు - కాలనీ ముంపు సమస్యకు త్వరలో శాశ్వత పరిష్కారం



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, సెప్టెంబరు 9(ప్రభాతవార్త):** గొల్లప్రోలు మండలంలోని ఏలేరు రిజర్వాయర్ వరద ప్రాంతాల్లో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సోమవారం పర్యటించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రిజర్వాయర్లు పొంగి కాలనీలో ముంపుకు గురి కావడం పట్ల పవన్ ఆవేదన వ్యక్తం చేశారు. ముంపు ప్రాంతాల వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు.

ఈ పరిశీలనలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తో పాటు జిల్లా కలెక్టర్ షణ్మోహన్, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, జిల్లా పంచాయతీ రాజ్ డైరెక్టర్ కృష్ణతేజ మైలవరపు, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎస్ఎన్ వర్మ, జనసేనా నాయకులు మర్రెడ్డి శ్రీనివాసు, బిజెపి నాయకులు కృష్ణమ రాజు అధికారులతో కలిసి గొల్లప్రోలులోని జగనన్న కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన కాలనిలోని ప్రజలతో మాట్లాడి, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ఏలేరు రిజర్వాయర్ పరిస్థితిపై ఎప్పటికప్పుడు కాకినాడ కలెక్టర్ షణ్మోహన్ తో మాట్లాడడం జరిగిందని, సుద్దగడ్డ వాగు సమస్యకు శాశ్వతంగా పూర్తి స్థాయి పరిష్కారం చూపుతానని హామీ ఇచ్చారు.

గత ప్రభుత్వం జగనన్న కాలనీల పేరుతో చేసిన తప్పులకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గొల్లప్రోలులో జగనన్న కాలనీ స్థలాన్ని లోతట్టు ప్రాంతంలో రూ.30 లక్షల ఎకరా భూమి మార్కెట్ ధరను రూ. 60 లక్షలు చెల్లించి కొనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. వైసిపి పాలనలో పంచాయతీ వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యం చేశారన్నారు. కష్టాల్లో ఉన్న పంచాయతీలను ఆదుకోవడం బాధ్యతగా తీసుకొని పంచాయతీలకు ప్రత్యేక నిధులు ఇవ్వడం జరిగిందన్నారు.



బుడమేరు ఆక్రమణల పై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వరద బాధితులను ఆదుకోవడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేస్తున్న కృషిని అభినందించారు.. అధికారులను అప్రమత్తం చేసి అలాగే వరద బాధితులకు సహాయం చేయడంలో కూటమి ప్రభుత్వం చొరవ చంద్రబాబు కృషికి నిదర్శనం అన్నారు. ఈ పర్యటనలో డ్వామా పీడీ ఎ వెంకటలక్ష్మి, కాకినాడ ఆర్డీవో ఇట్ల కిషోర్, జిల్లా సమాచార పౌర సంబంధాల డీడీ డీ.నాగార్జున ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.







### కాలువలు, చెరువుల వెంబడి

# ఆక్రమణలు తొలగించాల్సిందే...

## - కోనసీమ ప్రాంతం ముంపు బారిన పడకుండా చర్యలు తీసుకోవాలి

**కొత్తపేట టౌన్. సెప్టెంబర్ 9 ప్రభాతవార్త** విజయవాడ వరదలను దృష్టిలో పెట్టుకొని కోనసీమ ప్రాంతంలో కాలువలు, చెరువుల వెంబడి ఉన్న ఆక్రమణలు తొలగించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి ముత్యాల బాబ్జి సూచించారు. విస్తారంగా కురుస్తున్న భారీ వర్షాలు, వరదలకు పల్లపు ప్రాంతాలు జలమయం కావడం చూస్తున్నామని దీనికి కారణం చెరువులు, కాలువలు



ఆక్రమణలకు గురి కావడమే అన్నారు. చెరువులు కబ్జాలకు గురి కావడం, కాలువలు వెంబడి ఆక్రమణలు పెరిగిపోవడంతో నీరు సక్రమంగా ప్రవహించక సమీప ప్రాంతాలు జలమయం కావడం రాష్ట్రంలో తాజాగా వచ్చిన వరదలతో తేటతెల్లమైందన్నారు. చుట్టూ గోదావరి, బంగాళాఖాతం మధ్యలో ఉన్న కోనసీమ ప్రాంతంలో ప్రధాన పంట కాలువలు, బోదెలు, చెరువులు ద్వారా నీటి ప్రవాహం కొనసాగుతుందని, ఎన్నో దశాబ్దాలుగా చెరువులు నివాస స్థలాలుగా మారడం, పంట కాలువలు వెంబడి అక్రమ కట్టడాలతో అవి కుదించుకుపోయి పల్లపు ప్రాంతాలన్నీ జలమయం అవుతున్నాయన్నారు. కొత్తపేట నియోజకవర్గంలో ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామం వద్ద నుంచి రావులపాలెం, కొత్తపేట మీదుగా గంటి పెదపూడి వద్ద గోదావరిలో కలుస్తున్న 14 కిలోమీటర్ల పొడవు కలిగిన మురుగు కాలువ ఆక్రమణలతో కుంచించుకు పోయిందన్నారు. పంట కాలవల్లో గృహాలకు సంబంధించిన మురుగుదొడ్లు, మురుగునీరు గొట్టాల ద్వారా కలిపేస్తున్నారన్నారు. దీంతో పంట కాలువలన్ని కాలుష్యం బారిన పడ్డాయని, కోనసీమ శివారు ప్రాంతాలకు నీరందించే ఈ కాలువలు మురుగునీరుతో విషతుల్యమవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేసారు. రాష్ట్రంలో పరిస్థితిని గుర్తించి ఇప్పటికైనా అధికారులు మేల్కొని కాలువలు వెంబడి ఆక్రమణలు తొలగించాలని, తూడు, గుర్రపు డెక్కతో నిండిన కౌశిక పాయను ప్రక్షాళన చేయడంతో పాటు ఆధునీకరించాలని, మురుగు నీరు సక్రమంగా పారేలా చర్యలు తీసుకోవాలని ఆక్రమణలకు గురైన చెరువులను కాపాడే ప్రయత్నం చేయాలని సూచించారు. కోనసీమ ముంపు బారిన పడకుండా కలెక్టర్, జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు.

# ఏలేరు ముంపు ప్రభావిత ప్రాంతాల వారిని సురక్షిత ప్రాంతాల తరలించాలి

## - ముంపు ప్రాంతాల్లో బాధితులతో మాట్లాడిన పవన్
## - బాధితులను అన్ని విధాలా ఆదుకుంటాం
## - రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 9 (ప్రభాతవార్త):** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ సోమవారం మధ్యాహ్నం కాకినాడ జిల్లాలోని ఏలేరు రిజర్వాయర్ వరద ప్రాంతాల్లో పర్యటించారు. పిఠాపురం నియోజక వర్గం గొల్లప్రోలులోని జగనన్న కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ఏలేరు రిజర్వాయర్ పరిస్థితిపై ఎప్పటికప్పుడు కాకినాడ కలెక్టర్ షణ్మోహన్ సగిలితో మాట్లాడుతూనే ఉన్నానని ముంపు ప్రభావిత ప్రాంతాలలో ఉన్నవారిని సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశానన్నారు. సుద్ధగడ్డ వాగు సమస్యకు ఇక్కడి ఎమ్మెల్యేగా పూర్తి స్థాయి పరిష్కారం చూపుతానని పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం జగనన్న కాలనీలు పేరుతో చేసిన తప్పులకు ప్రజలు నష్టపోయారని ఆ తప్పులను కూటమి ప్రభుత్వంలో మేము సరి చేయాల్సిన అవసరం ఏర్పడిందని చెప్పారు.

గొల్లప్రోలులోని జగనన్న కాలనీ స్థలాన్ని లోతట్టు ప్రాంతంలో కొనేశారు. రూ.30 లక్షలకు ఎకరా భూమి మార్కెట్ ధరను రూ.60 లక్షలు చెల్లించి కొన్నారని విమర్శించారు. ఏలేరు రిజర్వాయర్ వరద పరిస్థితిపై ఎప్పటికప్పుడు సమీక్షించి తగు సూచనలు ఇస్తున్నామని ప్రజల బాధలు వెతలు స్వయంగా పరిశీలించేందుకే ఈ రోజు ఆరోగ్యం సరిగా లేకపోయినా క్షేత్రస్థాయి పరిశీలనకు వచ్చానని పవన్ కళ్యాణ్ తెలిపారు. గత ప్రభుత్వంలో పంచాయతీలు పూర్తిగా నిర్వీర్యం అయ్యే పరిస్థితి వచ్చిందని కష్టాల్లో ఉన్న పంచాయతీలను ఆదుకోవడం బాధ్యతగా తీసుకున్నానన్నారు. బుడమేరుకు సంబంధించిన అక్రమ నిర్మాణాలపై హైడ్రా వంటి వ్యవస్థ కంటే ముందుగా ఆక్రమణలు చేసిన వారితో మాట్లాడాలని



బుడమేరు ఆక్రమణలు చాలా మంది తెలిసో తెలియకో చేసిన వారు ఉన్నారు.ఆక్రమణ స్థలం అని తెలియక కొన్నవారు కూడా ఉన్నారు.ముందుగా ఆక్రమణలు గుర్తించి అందరితో కలిసి కూర్చుని మాట్లాడి చర్యలు తీసుకుంటే మంచిది అన్నది నా వ్యక్తిగత అభిప్రాయమన్నారు. నదీ పరివాహక ప్రాంతాలు వాగు పరివాహక ప్రాంతాల్లో కట్టడాలపై ప్రజల్లో చైతన్యం రావాలని అనుకోకుండా వచ్చిన భారీ వర్షాలతోనే ఈ పరిస్థితి ఏర్పడిందని రాష్ట్రమంతటా ఈ వర్షాలున్నాయని. వరద విపత్తు నుంచి కోలుకోవడానికి విజయవాడకు కాస్తఝు సమయం పట్టొచ్చు. అమెరికా వంటి అభివృద్ధి చెందిన దేశాలలో కూడా వరదలు విపత్తులు వచ్చిన వేళ కోలుకోవడానికి సమయం పడుతుంది. వరద బాధితులనున ఆదుకోవడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాత్రింబవళ్లు పని చేస్తున్నారని చెప్పారు. అధికారులను దగ్గరుండి అప్రమత్తం చేసి వరద బాధితులకు సహాయం చేయడంలో ప్రభుత్వం చొరవ చూపిందని పవన్ కళ్యాణ్ తెలిపారు.





# పునరావాస కేంద్రల ఏర్పాట్ల పరిశీలన

**నిడదవోలు, సెప్టెంబర్ 9,ప్రభాతవార్త :** ఎర్రకాలువ వరద ఉధృతి కారణంగా ముందస్తు చర్యల్లో భాగంగా ముంపు ప్రాంతాల ప్రజల కోసం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను మండల ప్రత్యేకధికారి ఎ. దుర్గేష్ సోమవారం పరిశీలించారు. నిడదవోలు మండలం పరిధిలోని తిమ్మరాజుపాలెం, రావిమెట్ల, కంసాలిపాలెం, సింగవరం మరియు ,తాళ్లపాలెంలో కలెక్టర్ పి ప్రశాంతి ఆదేశాల మేరకు ముందస్తు జాగ్రత్త చర్యలలో భాగంగా ఏర్పాటు చేసిన 5 సహాయ శిబిరాలను సందర్శించడం జరిగిందని మండల ప్రత్యేక అధికారి, జిల్లా మైక్రో ఇరిగేషన్ అధికారి ఏ. దుర్గేష్ ఒక ప్రకటనలో తెలియ చేశారు. ఆయా పునరావాస కేంద్రాల్లో వైద్య శిబిరాలు కూడా నిర్వహిస్తున్నారు. నందమూరు అక్విడెక్ట్ వద్ద ప్రస్తుతం నీటి మట్టం 29.2 అడుగులు చేరిందని, ప్రస్తుతం ఎటువంటి ప్రమాద తీవ్రత లేదని ఆయన తెలియ చేశారు.



# గర్భిణీలకు అన్నదానం చేసిన జనసేన నేత గొర్లి నాగేశ్వరరావు

**శంఖవరం సెప్టెంబర్ 9,ప్రభాత వార్త** మండల కేంద్రం శంఖవరంలో గల ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధాన మంత్రి సురక్షిత్ మాతృత్వ అభియాన్ (పిఎమ్ఎస్ఎమ్ఏ) కార్యక్రమంలో పరీక్షలకు హాజరైన గర్భిణీ స్త్రీలకు కొంతంగి కొత్తూరు గ్రామానికి చెందిన జనసేన నేత గొర్లి నాగేశ్వరరావు అన్నదానం సోమవారం నిర్వహించారు. స్థానిక పిహెచ్సీలో ప్రతీ నెల 9వ తేదిన జరిగే పిఎమ్ఎస్ఎమ్ఏ కార్యక్రమంలో మండల వైద్యాధికారి ఆర్వీవి సత్యనారాయణ, వైధ్యులు ఎస్ శ్రీరామ్ రాజీవ్ కుమార్ గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షల్లో ఆరుగురు గర్భిణీ స్త్రీలను హై రిస్క్ ప్రెగ్నెన్సీ కేసులుగా గుర్తించారు. వారికి సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆహారపు అలవాట్లపై అవగాహన కల్పించారు. అనంతరం జనసేన నేత గొర్లి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో గర్భిణీలకు అన్నదానం గావించారు. కార్యక్రమంలో గుణపర్తి అపురూప్, బత్తిన తాతాజీ, బూర్తి దుర్గాప్రసాద్, గొల్తి జాన్ తదితరులు పాల్గొన్నారు.



# వరద ప్రభావిత గ్రామాలపై అప్రమత్తంగా ఉండాలి

## - పంచాయతీ రాజ్ శాఖ డైరెక్టర్ కృషతేజ

**యు.కొత్తపల్లి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త :** వరద ప్రభావిత గ్రామాల ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ కృషతేజ హెచ్చరించారు. ఏలేరు ప్రాజెక్టు నుంచి దిగువకు విడుదల చేసిన నీటి కారణంగా మండలంలో ముంపునకు గురయ్యే నాగులాపల్లిలో ఎస్సీ పేట సమీపంలో సోమవారం ఆయన జిల్లా అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరద కారణంగా ప్రభావితం అయ్యే ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి వారికి కావాల్సిన అన్ని వసతులు కల్పించాలని ఆదేశించారు. వరద ఉధృతిని బట్టి చర్యలు చేపట్టాలని సూచించారు. ఆయన వెంట వైఎస్సార్ సీపీ నాయకుడు వడిశెట్టి నారాయణ రెడ్డి, ఉప సర్పంచి గుర్రాల చిరంజీవి కుమార్, జిల్లా పంచాయతీ అధికారి భారతీ సౌజన్య, డ్వామా పీడీ అడపా వెంకట లక్ష్మి, జిల్లా పరిషత్ కార్యనిర్వహణాధికారి శ్రీరామ చంద్రమూర్తి, డీఎల్ డీఓ పాఠంశెట్టి నారాయణ మూర్తి, మండలస్థాయి అధికారులు ఉన్నారు.



# వరద బాధితులకు సాయం కోసం... సిఎంకు చెక్కు అందజేసిన ఎమ్మెల్యే వేగుళ్ళ...

**కోనసీమ బ్యూరో, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త** వరద బాధితులకు సాయం కోసం మండపేట నియోజక వర్గం లో తనకు అందిన చెక్కులను మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు సి ఎం చంద్ర బాబు నాయుడు కు అందజేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను విజయవాడలో సోమవారం వేగుళ్ళ జోగేశ్వరరావు కలిశారు. విజయవాడ వరద బాధితుల సహాయార్థం మండపేట ది ఆలమూరు తాలూకా రైస్ మిల్లర్స్ అసోషియేషన్, మండపేట ఛాంబర్ ఆఫ్ కామర్స్, మండపేట రోటరీ క్లబ్ లు ముఖ్యమంత్రి సహాయనిధికి ఇచ్చిన రూ.7 లక్షల 20 వేల రూపాయలు గల మూడు చెక్కులను సి ఎం కు అందజేసారు. ఈ కార్యక్రమంలో అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు వున్నారు.



# ముంపు ప్రాంతాలలో పర్యటించిన ఎమ్మెల్యే పంతం నానాజీ

**కాకినాడ రూరల్, సెప్టెంబరు 9(ప్రభాతవార్త ) :** ఇటీవల ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ముంపుకు గురైన ప్రాంతాలలో సోమవారం ఎమ్మెల్యే నానాజీ పర్యటించారు. ఏలేరు రిజర్వాయర్ కు సామర్థ్యానికి మించి వర్షపు నీరు చేరడంతో నిన్నటి నుండి ఆ వర్షపు నీటిని ఏలేరు రిజర్వాయర్ కాలువల ద్వారా క్రిందికి వదులుతున్న కారణంగా ఆ నీటి ప్రభావంతో కాకినాడ రూరల్ నియోజకవర్గంలోని కొన్ని లోతట్టు ప్రాంతాలు ముంపుకు గురయ్యే అవకాశాలు ఉన్నందున ఆ ప్రాంతాలను గుర్తించి



తిమ్మాపురం, తమ్మవరం, పి వెంకటాపురం, సర్పవరం, కాకినాడ రూరల్ 48వ డివిజన్ మధురా నగర్, గోకులం సాయి ధరణి నగర్ లో నానాజీ సందర్శించి బాధితులను రక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు. ముంపు ప్రాంతాల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మాదారపు తాతాజీ, సిరంగు శ్రీనివాస్, భత్తుల దొరబాబు, తెలుగుదేశం పార్టీ ఎన్నికల సమన్వయకర్త నులుకుర్తి వెంకటేశ్వరరావు, టీడీపీ , బీజేపీ పార్టీల నాయకులు కార్యకర్తలు జన సైనికులు, వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# వరద ప్రాంతాల పంచాయతీలకు చెక్కులు పంపిణీ

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 9(ప్రభాతవార్త):** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ముంపునకు గురైన 400 గ్రామ పంచాయితీలకు ఒక్కొక్క గ్రామ పంచాయితీకి 1 లక్ష రూపాయలు చొప్పున 4 కోట్ల రూపాయలు విరాళంగా ప్రకటించడం జరిగింది. అందులో భాగంగా సోమవారం కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం శ్రీ సాయి వేదిక నందు జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు తుమ్మల బాబు అధ్యక్షతన నిర్వహించిన చెక్కులు పంపిణీ కార్యక్రమం జరిగింది. కాకినాడ రూరల్ నియోజకవర్గ శాసన సభ్యులు పంతం నానాజీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం 7 గ్రామ పంచాయితీలకు చెక్కులు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే పంతం నానాజీ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ తన కష్టంతో సంపాదించిన ధనాన్ని నేడు వరద పీడిత గ్రామ పంచాయితీలకు 4 కోట్ల రూపాయలు విరాళంగా ప్రకటించడం ఆయన విశాల హృదయానికి అద్దం పడుతుంది అని కొనియాడారు. ధాతృత్వాన్ని ప్రదర్శించడంలో తనకు తానుగా ప్రవర్తించే పవన్ కళ్యాణ్ కి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ మంత్రి వర్యులు యనమల రామకృష్ణుడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన, టీడీపీ మరియు బీజేపీ పార్టీల నియోజకవర్గ ఇంచార్జీలు, మాజీ శాసన సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు జన సైనికులు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.






# సమనస గురుకుల పాఠశాల ఆవరణలో చక్కని పారిశుద్ధ్యం నిర్వహించేలా చర్యలు తీసుకోవాలి

## - సకాలంలో సిలబస్ పూర్తి చేసి ప్రతి విద్యార్థి పై ప్రత్యేక దృష్టి సారించాలి

## - జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్

**కోనసీమ బ్యూరో, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త**

సమనస బాలుర గురుకుల పాఠశాల ఆవరణలో చక్కని పారిశుద్ధ్యం నిర్వహించి విద్యార్థులు రోగాల బారిన పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ పేర్కొన్నారు. అమలాపురం రూరల్ మండలం సమనసలోని మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ సోమవారం ఉదయం సందర్శించారు. పాఠశాలలోని విద్యార్థులు చదువుకునే తరగతి గదులు ,నిద్రించే గదులు, మరుగుదొడ్లు, వంటశాల,త్రాగునీటి ప్లాంట్లు తదితరాలను పాఠశాల ఆవరణలో కలియతిరిగి పరిశీలించారు.

పాఠశాలలో ఎంతమంది విద్యార్థులు చదువుతున్నారు.. ఏ ఏ ప్రాంతాల నుంచి వచ్చి గురుకుల పాఠశాలలో చదువుకుంటున్నారు.. సమయానికి సిలబస్ పూర్తి చేస్తున్నారా..అని పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై టి ఎస్ రాజును వివరాలు అడిగారు. తరగతి గదులలోని డిజిటల్ క్లాస్ బోర్డ్ ను పరిశీలించి విద్యార్థులను సిలబస్ ఎంతవరకు అయింది అని ప్రశ్నించారు. గురుకుల పాఠశాలలో సీబీఎస్ఈ సిలబస్ అమలు చేస్తున్న నేపథ్యంలో పాఠాలు అర్థమవుతున్నాయా లేదా అని విద్యార్థులను ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పాఠశాల ఆవరణ లో చక్కని పారిశుద్ధ్యం నిర్వహించాలన్నారు. జిల్లాలో వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పాఠశాల ఆవరణలో నీరు చేరి దోమలు పెరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులు రోగాల బారిన పడకుండా చూడాలన్నారు.మరుగుదొడ్లు, స్నానాలు గదులకు మరమ్మత్తులు నిర్వహించాలన్నారు.వంట గదులను పరిశుభ్రంగా ఉంచుతూ ఆహారం కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మంచినీటి ప్లాంట్లను ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తూ కలుషితం కాని తాగునీటిని అందించాలన్నారు. సకాలంలో సిలబస్ పూర్తి చేసి ప్రతి విద్యార్థి పై ప్రత్యేకంగా దృష్టి సారించి ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేయాలని ప్రిన్సిపల్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై టి ఎస్ రాజు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కరించాలి

## - జాయింట్ కలెక్టర్

**కోనసీమ బ్యూరో, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త**

ప్రజా సమస్యలకు అర్జీ దారులు సంతృప్తి చెందే విధంగా పూర్తి స్థాయిలో పరిష్కారమార్గాలు చూపాలని జిల్లా స్థాయి అధికారులకు జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషా%శీ%తి ఆదేశించారు సోమ వారం స్థానిక కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అర్జీదారులతో మర్యాద పూర్వకంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మా ట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకోని అర్జీలు స్వీకరించారు ఈ ప్రజాస మస్యల పరిష్కార వేదికలో సుమారుగా 115 అర్జీలను జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషా%శీ%తి డిఆర్డి ఏ పిడి డాక్టర్ శివశంకర్ ప్రసాద్ జిల్లా నీటి యజమాన్య సంస్థ పిడి వి మధుసూదన్, ఎస్ డి సి వి మదన్ మోహన్ రావు జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఎం ఝాన్సీరాణి లు స్వీకరించారు ఈ సంద ర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరి ష్కార వేదికలో అందిన ఫిర్యాదులను క్షేత్రస్థా యిలో క్షుణ్ణంగా విచా రించి నిర్దేశిత గడువు లోగా పరిష్కరించాలని సూచించారు. ఒకసారి సమర్పించిన అర్జీలు మరల పునరావృతం కాకుండా జిల్లా స్థాయి అధికారులు పటిష్ఠమైన చర్యలు చేపట్టాలన్నారు. పెండింగ్లో ఉన్న అర్జీలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అధికారు లందరూ అంకితభావంతో పని చేసి ప్రజా సమస్యల పరిష్కారంలో కీలకంగా వ్యవహరించాలని సూచిం చారు. కొన్ని సమస్యలకు అందుబాటులో ఉన్న అధికారులతో చర్చించి తగు పరిష్కార మార్గాలు అక్కడికక్కడే చూపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి మరింత ప్రాధాన్యతనిచ్చి త్వరితగతిన పరిష్కరించాలన్నారు. శాఖల వారీగా వచ్చిన సమస్య లను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, ఏ స్థాయిలో పరిష్కరించా ల్సిన సమస్య లకు ఆ స్థాయిలోనే పరిష్కార మార్గాలు చూపాలని జిల్లా కేంద్రం వరకు అర్జీదారులు రావాల్సిన అవసరం లేకుండా అధికారులు పటిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు జిల్లా స్థాయిలో నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన అర్జీల పరిష్కా రంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. మండల స్థాయిలో సమ స్యలను మండల స్థాయిలోనే పరిష్కరించేందుకు అధికారులు అంతా ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి బి. బోసుబాబు,జిల్లా మత్స్య శాఖ అధికారి ఎన్ శ్రీనివాస్, డి సి హెచ్ ఎస్ కార్తీక్ రెడ్డి, డీఈవో కమల కుమారి, డిఎస్ఓ పాపా రావు, సిపిఓ వెంకటేశ్వ ర్లు, డి ఐ పి ఆర్ ఓ కె లక్ష్మీనారాయణ, వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు,వికాస జిల్లా మేనేజర్ జీ రమేష్ తదిత రులు పాల్గొన్నారు.

# బివిసి కాలేజీలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే.వేడుకలు

**అమలాపురంరూరల్ ప్రభాతవార్త సెప్టెంబర్ 9**

ఓడలరేవు బివిసి ఇంజనీరింగ్ కళాశాల 20 -24 వ బ్యాచ్ నాలుగేళ్ల ఇంజనీరింగ్ విద్యాభ్యాసం పూర్తి చేసిన బి.టెక్ డిగ్రీ పొందడానికి అర్హులైన విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి కాకినాడ జెఎన్టియు ప్రో వైస్ ఛాన్సెలర్ డాక్టర్ కె.వి రమణ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. పట్టభద్రులు ఆసక్తిగల రంగాలను ఎంచుకొని రాణించాలన్నారు. సమాజానికి అవసరమయ్యే పరిశోధనలు చేయాలని సూచించారు. పారిశ్రామికవేత్తలుగా ఎదిగి ఇతరులకు ఉద్యోగాలు కల్పించాలని సూచించారు.అలానే పట్టభద్రులు అంకితభావంతో పనిచేసి ఎంచుకున్న లక్ష్యాలను చేరుకోవాలన్నారు. సమాజాభివృద్ధికి సమయాన్ని కేటాయించాలని కోరారు.మరో ముఖ్య అతిథిగా విచ్చేసిన కాకినాడ ఓఎన్జిసి చీఫ్ జిఎం డ్రిల్లింగ్ హెడ్ జి. భాస్కరరావు మాట్లాడుతూ విద్యార్దులు కాలానుగుణంగా వచ్చే సాంకేతిక అంశాలను అందిపుచుకోవాలని, చిన్న స్థాయి ఉద్యోగాల్లో. ఉండిపోకుండా నూతన శిక్షణ ద్వారా ఉద్యోగ స్థాయిని పెంపొందించుకోవాలని సూచించారు.




అనంతరం ఇంజనీరింగ్ పూర్తి చేసిన 588 విద్యార్థినీ విద్యార్థులకు డిగ్రీ పట్టాలను మరియు అకడమిక్ టాపర్స్ కు మెడల్స్ ను ఈ గ్రాడ్యుయేట్ డే కార్యక్రమంలో పట్టాలను ముఖ్య అతిధులు చేతుల మీదుగా ప్రదానం చేశారు . ఈ కార్యక్రమానికి సెక్రటరీ కరెస్పాండంట్ బోనం కనకయ్య, చైర్మన్ బోనం కృష్ణ సతీష్, గవర్నింగ్ బాడీ మెంబెర్స్ బోనం కనకదుర్గ,బోనం కృష్ణ,బివిసి కాలేజీల ప్రిన్సిపల్స్ వి..ఎస్.ఏ చంద్ర మౌళి,టివి జనార్ధన రావు, జీ.వి.జె రామారావు,కాలేజీ విభాగఅధిపతులు ఆకుల ప్రవీణ్, ఆలపాటి రామకృష్ణ,శ్రీకాంత్,ధనరాజు,రమణమూర్తి, దుర్గా మాధురి,బి.ఎస్.ఎన్ మూర్తి, మీరా షరీఫ్ ఏఓ ఆకుల యేసు ప్రసాద్, ప్రొఫెసర్లు ఎన్ శివ కుమార్, ఏ.నాగేశ్వరరావు, ఎస్టీ నాయుడు,పీడీ కుంపట్ల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలను మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృషి

## - రాష్ట్ర టిడిపి తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ

**రావులపాలెం, సెప్టెంబర్ 09 (ప్రభాతవార్త) :** అంగన్వాడీలను మరింత బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ అన్నారు. సోమవారం మండలపరిధి గోపాలపురం సూపర్ వైజర్ ఫాతిమా ఆధ్వర్యంలో జరిగిన పౌష్టికాహార మాసోత్సవాలు కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, కొత్తపేట సిడిపిఓ పి శారద పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆకుల రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలను మరింతగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించారని,గతంలో అంగన్వాడీలకు తెలుగుదేశం ప్రభుత్వం పక్కా బిల్డింగ్ లు కట్టించి కార్యకర్తలకు జీతాలు అధికమొత్తంలో పెంచడం జరిగిందన్నారు.అంగన్వాడీలకు అవసరమైన చోట బిల్డింగ్ లు నిర్మించటానికి ఎన్డీఏ కూటమి సంసిద్ధం గా ఉందన్నారు. అనంతరం కార్యక్రమంలో భాగంగా సీమంత వేడుకలు,అన్న ప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీయే నాయకులు మైగాపుల గురవయ్య నాయుడు,అధికారి నాగేశ్వరరావు,ఓదూరి శివ,సూపర్ వైజర్ నాగ సత్యవేణి, పంచాయితీ కార్యదర్శి అన్వర్, ఎఎన్ఎమ్ లు,అంగన్వాడీ కార్యకర్తలు ఇందిర, స్వర్ణలత, భూలక్ష్మి,ఝాన్సీ రాణి,సత్యవేణి,సత్యభవాని,నాగేశ్వరి,కవిత,లక్ష్మీ, విజయలక్ష్మి,ఆశాలు, అధికసంఖ్యలో తల్లుల పాల్గొన్నారు.



# పార్టీ సభ్యత్వ నమోదులో జిల్లా ప్రథమ స్థానంలో నిలవాలి

## - బిజెపి జిల్లా అధ్యక్షులు దొరబాబు..

**అంబాజీపేట,సెప్టెంబర్ 9, ప్రభాతవార్త..**

భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదులో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలవాలని జిల్లా అధ్యక్షులు యాళ్ళ దొరబాబు అన్నారు.మండలంలోని మొసలపల్లి గ్రామంలో పి.గన్నవరం అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ చీకురిమిల్లి వెంకటేశ్వరరావు,మండలశాఖ అధ్యక్షులు కముజు శ్రీనివాసరావుల ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు సమావేశం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు దొరబాబు మాట్లాడుతూ జిల్లాలో అత్యధిక సభ్యత్వాలు నమోదు చేసేలా గ్రామ, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు.జిల్లా ప్రధాన కార్యదర్శి మోకా సుబ్బారావు, జిల్లా యువ మోర్చా అధ్యక్షుడు ఈశ్వర్ గౌడ్, రాష్ట్ర ఓబిసి మోర్చా కార్యవర్గ సభ్యులు కోపనాతి శ్రీరామచంద్రమూర్తి, గనిశెట్టి వెంకటేశ్వరరావు, గుంటూరు సత్యవరం, పేరాబత్తుల సుబ్బారావు,బొక్కా శ్రీహరి, పవన్,అంబాజీపేట మండల బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.






# అధికారులు , క్షేత్ర స్థాయి సిబ్బంది విధి నిర్వహణలో నిబద్ధత కలిగి ఉండాలి

## - కలెక్టర్ పి..ప్రశాంతి

**ఉమ్మడితూర్పుగోదావరిజిల్లా బ్యూరో, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త**

సోమవారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరం నుంచి జిల్లా డివిజన్ మండల స్థాయి అధికారులతో అధిక వర్షపాతం నమోదు, ముందస్తు చర్యలు, ఓటర్ల హౌస్ హోల్డ్ సర్వే, మైనర్ ఇరిగేషన్ చెరువుల నిర్వహణ, స్కూల్స్ శానిటేషన్ నిర్వహణ, ఉపాధి హామీ, రెవెన్యూ అంశాలపై కలెక్టర్ పి ప్రశాంతి, జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, డిఆర్ఓ జి .నరసింహులు ఇతర అధికారులు సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ అధిక వర్షపాతం నమోదు వలన గ్రామస్థాయిలో చెరువుల నిర్వహణ పరిస్థితులు గండ్లు పడేందుకు అవకాశం ఉన్న ప్రాంతాల గుర్తింపు నీటి సదుపాయం పై సమగ్ర నివేదికలో అందజేయాలన్నారు. ఇరిగేషన్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలోని చెరువు గట్ల యదార్ధ స్థితి, వాడికి వాటికి చెంది గండ్లు పడే అవకాశం ఉన్నాదా లేదా వంటి అంశాలపై సమగ్ర వివరాలు అందచేయాలని ఆదేశించారు. ప్రతి చెరువు పరిధిలో సాగు భూమి ఆధారంగా వివరాలను సిద్ధం చేయాలన్నారు. అధిక వర్షపాతం వల్ల ముందుకు గురి అయ్యే గృహాలు వసతి గృహాలను గుర్తించి అక్కడ ఉన్న వారిని సురక్షిత కేంద్రాలకు తరలించేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ఇప్పటికే మండల స్థాయిలో ఉన్న పునరావాస కేంద్రాలలో సంబంధిత ఏర్పాటులను చేసుకోవాలని మెడికల్ క్యాంపులను సిద్ధం చేసుకోవాలని తెలిపారు. గోపాలపురం దేవరపల్లి నల్లజర్ల సీతానగరం పెరవలి నిడదవోలు తదితర మండలాల తాసిల్దారులతో క్షేత్రస్థాయిలోని పరిస్థితులపై కలెక్టర్ ఆరా తీశారు. సంక్షేమ వసతి గృహాలలో ఉన్న విద్యార్థులను తరలించే సమయంలో వేరొక వసతి గృహంలో మాత్రమే పునరావాసం కల్పించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

ఇటీవల కాలంలో నిరంతరం వర్షాలు కూరవడం వల్ల వివిధ పాఠశాలల ప్రాంగణాలు ముంపుకు గురి అయ్యయాని, వాటిని పంచాయతీ పరిధిలోని శానిటేషన్ సిబ్బంది సేవలు ఉపయోగించుకుని శుభ్రపరచాలన్నారు. ఇంటింటి సర్వే ద్వారా ఓటర్ల నమోదు గుర్తింపు విషయంలో జవాబు దారితనంతో వ్యవహరించాలని కలెక్టర్ ప్రశాంతి పేర్కొన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 87.19% ఇండ్ల సందర్శన పూర్తి అయిందని, రాజమండ్రి రూరల్ 78.20% మాత్రమే పూర్తి చెయ్యడం పై వివరణ కోరారు. ఓటరు జాబితా లో సరిగ్గా లేని ఫోటోలు, డూప్లికేట్ వోటర్ గుర్తింపు పై బి ఎల్ ఓ వారీగా సమీక్ష చేయాలన్నారు. ఉపాధి హామీ సంబంధించి "అకిరా మియావాకీ" మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టి కనీసం ప్రతి మండలంలో ఐదు నుంచి పది వరకు ప్రదేశాలను గుర్తించాలన్నారు.

# డిసెంబర్ చివరి నాటికి క్రిటికల్ కేర్ భవనాన్ని అందుబాటులోకి తీసుకురావాలి

## - జిజిహెచ్ లో బెడ్స్ 350 నుంచి 635 పెంచాలి

## - వైద్య కళాశాల భవన నిర్మాణ సమీక్ష లో కలెక్టర్ పి.ప్రశాంతి

**తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త**



ఈ ఏడాది డిసెంబర్ చివరి నాటికి క్రిటికల్ కేర్ విభాగపు భవన నిర్మాణాన్ని పూర్తి చేసి, ప్రజలకి అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఆదేశించారు. సోమవారం స్థానిక జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో వైద్య కళాశాల భవన నిర్మాణాల పురోగతి, వైద్య విద్యార్థులకు వసతులు, ప్రజలకు అందిస్తున్న వైద్య సేవ పై జి జి హెచ్ సూపరింటేండెంట్, డి ఎం హెచ్ ఓ, డి సి హెచ్ ఎస్ వివిధ విభాగాల వైద్యాధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి సమీక్షిస్తూ ప్రస్తుతం జిల్లా ప్రధాన ఆసుపత్రిలో వైద్య సేవలు అందించే 350 బెడ్స్ స్థాయిని 635 కి చెంది అందుబాటులోకి తీసుకుని రావాలన్నారు. వైద్య కళాశాలకు సంబంధించి ఇంకా నిర్మాణ దశలో ఉన్న భవనాల పురోగతిని వేగవంతం చేసి అప్పగించాలని ఆదేశించారు. క్రిటికల్ కేర్ విభాగం డిసెంబర్ నాటికి భవన నిర్మాణాన్ని పూర్తిచేసి ప్రజలకు అందుబాటులో వైద్య సేవలను తీసుకుని రావాలన్నారు. ప్రస్తుతం ఉన్న ఆసుపత్రిలో అదనపు సౌకర్యాలు కల్పించేందుకు, అదనపు షెడ్లను నిర్మించాలని ప్రతిపాదించగా సమావేశంలో ఆమోదించడం జరిగిందన్నారు.



జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్, జనరల్ సర్జరీ, అత్యవసర రోగులు బెడ్స్, జి జీ హెచ్ ఎమర్జెన్సీ బ్లాక్, ఎమ్ సి హెచ్ భవనం మూడు నాలుగు అంతస్తుల నిర్మాణం, ఓపి విభాగం, గైనిక్, పీడియాట్రిక్స్, ఈఎన్ టి, సైకియాట్రీ, డెర్మటాలజీ,క్రిటికల్ కేర్ బ్లాక్ విభాగాల ద్వారా అత్యవసర వైద్య సేవలు అందించే విధంగా భవన నిర్మాణాలను త్వరితగతిన అందుబాటులో తెచ్చేలా ఇంజనీరింగ్ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం మొదటి, రెండవ సంవత్సరం విద్యార్థులకు ఉపయోగిస్తున్న భవనాలను, శాశ్వత వైద్య కళాశాల భవనం పూర్తయిన తర్వాత వీటిని నర్సింగ్ కళాశాల & నర్సింగ్ విద్యార్థుల హాస్టల్ కోసం ఉపయోగించవచ్చునన్నారు. బాలుర, బాలికల వసతి వసతి గృహ భవనాలను నిర్మాణాన్ని వేగవంతం చేసి అందుబాటు లోకి తీసుకురావాలన్నారు. ఈ సమావేశంలో డిఎంహెచ్వో డాక్టర్ కే వెంకటేశ్వరరావు, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ ఎన్. వసుంధర, జిజిహెచ్ సూపరింటెండెంట్ డా. లక్ష్మీ సూర్యప్రభ, ఎన్టీఆర్ వైద్య కో ఆర్డినేటర్ డాక్టర్ పి. ప్రియాంక, ఇతర వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఆరాధ్యుడు బలరామస్వామి..

## - బీకేఎస్ కేంద్ర కార్యవర్గ సభ్యులు కుమారస్వామి..

**అంబాజీపేట,సెప్టెంబర్ 9, ప్రభాతవార్త..**

వ్యవసాయ రంగంలో రైతులందరికి ఆరాధ్య దైవం బలరామస్వామేనని బీకేఎస్ కేంద్ర కార్యవర్గ సభ్యులు జలగం కుమారస్వామి అన్నారు. మండలంలోని మాచవరం పంచాయతీ పరిధి పోతాయిలంకలో భారతీయ కిసాన్ సంఘ్ (బీకేఎస్) కార్యాలయం వద్ద బలరాముడు జయంతిని బీకేఎస్ నాయకులు,రైతులు సోమవారం ఘనంగా నిర్వహించారు.వేద పండితులు కళ్యాణ్ శర్మ ఆధ్వర్యంలో రైతు ముత్యాల సత్యనారాయణ (సత్తిబాబు)చే బలరాముని విగ్రహం వద్ద హలపూజ, గోపూజ,బలరామ పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ బలరామ జయంతి వేడుకలను జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామాల్లో బి.కె.ఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బికేస్ జిల్లా అధ్యక్షులు యాళ్ళ వెంకటానందం, బికేస్ నాయకులు బొక్కా ఆదినారాయణ,దొంగ నాగేశ్వరరావు,అడ్డాల గోపాలకృష్ణ,మాకిరెడ్డి పూర్ణిమ, ఉప్పుగంటి భాస్కరరావు, మట్టపర్తి భాస్కరరావు, ముత్యాల బాబురావు, కాదంబరి ఫణి, కేతా అర్జునరావు తదితరులు పాల్గొన్నారు.





# బెంగళూరులో దక్షిణ భారత రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల మంత్రుల సదస్సులో పాల్గొన్న మంత్రి కందుల దుర్గేష్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త**

దక్షిణాది రాష్ట్రాల్లో కేంద్ర ప్రభుత్వం పర్యాటక రంగం అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, సాంస్కృతిక వారసత్వాన్ని ప్రోత్సహించడం వంటి కీలక ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టిని సారించి సమీక్ష నిర్వహించారని రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమా టోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. సోమవారం కేంద్ర పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర షెకావత్ దక్షిణ భారత రాష్ట్రాలు మరియు కేంద్ర పాలిత ప్రాంతాల మంత్రుల సదస్సును బెంగళూరులో పెట్రోలియం మరియు సహజవాయువు,పర్యాటక శాఖ సహాయ మంత్రి సురేష్ గోపీ సమక్షంలో ప్రారంభించారు. ఈ సదస్సుకు పర్యాటక మంత్రిత్వ శాఖ, దక్షిణ భారత రాష్ట్రాల నుండి గౌరవనీయమైన పర్యాటక మంత్రులు, లెఫ్టినెంట్ గవర్నర్లు పాల్గొన్నారు. ఈ సమావేశంలో వివిధ పర్యాటక సంబంధిత ప్రాజెక్టులపై దృష్టి సారించారు. దక్షిణాది రాష్ట్రాల్లో కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాల కింద అన్ని కీలక ప్రాజెక్టులపై సమీక్షించారు. ఈ కార్యక్రమాలు పర్యాటక మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడం మరియు సాంస్కృతిక వారసత్వాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకున్నాయి. దక్షిణాది రాష్ట్రాల్లో పర్యాటక సంబంధిత మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంపై దృష్టి సారించడం జరిగిందన్నారు. ముఖ్యంగా ఈ సమావేశం యొక్క ఫలితం పర్యాటక పరిశ్రమను గణనీయంగా ప్రభావితం చేస్తుందన్నారు. దేశీయ అంతర్జాతీయ స్థాయిలో పర్యాటక రంగ అభివృద్ధి , సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడటం మరియు స్థిరమైన అభివృద్ధిని ప్రోత్సహించడం జరుగుతుందన్నారు.

# ఒక్కో పంచాయతీకి లక్ష రూ.ల ఉప ముఖ్యమంత్రి సాయం....

**సఖినేటిపల్లి సెప్టెంబర్ 9, ప్రభాత వార్త:**

రాష్ట్రవ్యాప్తంగా వరదల కారణంగా దెబ్బతిన్న దాదాపు 400 గ్రామ పంచాయతీలకు, తన స్వార్జితం నుండి ఒక్కో పంచాయతీకి లక్ష రూపాయల చొప్పున ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రకటించిన విరాళంను మండలంలో మూడుగ్రామాలకు చెక్కులు పంపిణీను ముమ్మిడివరం నియోజకవర్గం జనసేన పార్టీ ఆధ్వర్యంలో శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు చేతుల మీదుగా కేశవదాసుపాలెం, అంతర్వేది కర, అంతర్వేది దేవస్థానం గ్రామ పంచాయతీలకు చెక్కులను సఖినేటిపల్లి మండల జనసేన పార్టీ అధ్యక్షులు గుబ్బల ఫణి కుమార్ ఆధ్వర్యంలో గ్రామ అధ్యక్షులు, సర్పంచ్లు, ఎంపీటీసీలు తీసుకోగా, దేవస్థానం జనసేన పార్టీ గ్రామశాఖ దంగేటి బాబీ, ఎంపీటీసీ బైరా నాగరాజు, సర్పంచ్ కొండా జాన్ బాబు, గుండుబోగుల సాయి నరసింహ తీసుకున్నారు.



Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# ఇ-ఫాస్టింగ్ అవసరమే !

**డైటింగ్ కోసమో, భక్తి పేరుతోనో అప్పుడప్పుడూ ఓ పూట అయినా ఉపవాసం చేస్తుంటాం. అలానే మన మానసిక ఆరోగ్యం కోసం వారంలో ఓ రోజు ఈ-ఉపవాసమూ చేయమంటున్నారు నిపుణులు. అసలేమిటిది? ఎందుకో తెలుసుకుందామా!**



ఆ మధ్య మధ్యప్రదేశ్ బేగంగంజ్ ప్రాంతంలో కొందరు జైనులు.. పర్యూషణ్ పర్వ్ సందర్భాన్ని పురస్కరించుకుని ఆ రోజు డిజిటల్ ఫాస్టింగ్ చేశారు. ఆధ్యాత్మిక భావనలో గడిపేశారు. ఆత్మశుద్ధి చేసుకోగలగడం, ఆత్మ పరిశీలనకు అవకాశం కలగడంతోపాటు ఆధ్యాత్మికంగా తమను తాము మెరుగుపర్చుకోవడానికి అవకాశముంటుందని ఈ ప్రయోగం చేశారట.

**అసలేంటిది:** కొన్ని గంటలు లేదా ఒరోజు పూర్తిగా ఎలక్ట్రానిక్ వస్తువులు, గ్యాడ్జెట్లకు దూరంగా ఉండటమే ఈ-ఫాస్టింగ్! దీనివల్ల ఒత్తిడి అదుపులో ఉంటుంది. అశాంతి ఆమడ దూరం పారిపోతుంది. అందుకే, నెలలో కనీసం రెండు రోజులైనా దీన్నిపాటించాలంటున్నారు నిపుణులు.

**ఏం చేద్దాం ...** ఈ ఫాస్టింగ్‌కు అలవాటు పడటం అంత సులువేం కాదు. ముందు మీ రోజువారీ అవసరాలేంటి? ఎలక్టానిక్ వస్తువులైన ఫోన్, ల్యాప్‌టాప్, స్మార్ట్ వాచ్.. ఇలా ఏదీ లేకుండా ఉండగలమా లేదా? అన్నది గమనించుకోండి. దానికి కొన్ని రోజుల ముందు నుంచే చిన్నగా ఒక్కో అలవాటునీ తప్పించుకోండి. ఉదయం నిద్ర లేవడానికి గడియారంలోనే అలారం పెట్టండి. ఫోన్‌లో కాలక్షేపానికి వినియోగించే అనవసరమైన యాప్స్‌ను తొలగించండి. సామాజిక మాధ్యమ ఖాతాలను సైన్‌అవుట్ చేసేయండి.

**ప్రయోజనాలెన్నో..** నిద్రలేచిన వెంటనే ఫోన్ లేకుండా.. ఆరుబయట అందాలను ఆస్వాదించొచ్చు. నులివెచ్చని సూర్యోదయాన్ని చూస్తూ కాఫీ తాగుతూ ఉల్లాసంగా గడిపేయొచ్చు. చిన్న చిన్న స్ట్రెచ్‌లు, నడక, యోగాసనాలు ప్రయత్నిస్తూ శరీరాన్ని దృఢంగా ఉంచుకోవచ్చు.

- ఆపై రోజువారీ ప్రణాళిక చేసుకోవడం, సకాలంలో పనులు పూర్తిచేయడం వంటివన్నీ చకచకా పూర్తయిపోతాయి.
- పత్రికలు, మ్యాగజీన్‌లు చదవండి. చుట్టుపక్కల వారితో మాట్లాడండి. ఇవన్నీ మీకో కొత్త ప్రపంచాన్ని పరిచయం చేస్తాయి. అదీ లేదంటే ఆసక్తి ఉన్న మరో అంశంపై దృష్టిపెట్టండి.
- విరామమో, విశ్రాంతో అంటూ.. గ్యాడ్జెట్స్‌తో గడిపేసిన మీరు కుటుంబానికి తగిన సమయం కేటాయించి ఉండకపోవచ్చు. ఇందుకు ఈ టైమ్‌ని వాడండి. కలిసి భోజనం చేయండి. అంతా కలిసి ఆటలాడండి. ఇవన్నీ మీలో ఆందోళనల్ని దూరం చేస్తాయి. ఆత్మవిశ్వాసాన్ని నింపుతాయి. నిద్రలేమి సమస్యను తగ్గించి మానసిక ప్రశాంతతను అందిస్తాయి. ◻

# పూల అమ్మకంతో రూ.80 కోట్లు !

**మల్లెపూలు దుబాయిలో ఎవరు కొంటారు?... వ్యాపారం మొదలు పెట్టినప్పుడు ఆమెకు వచ్చిన విమర్శ ఇది. ఆ మాటలు పట్టించుకుని ఉంటే ఆవిడ కూడా ఓ సాధారణ పూల వ్యాపారిలా మిగిలి ఉండేవారేమో! కానీ, సవాళ్లనే మెట్లు ఎక్కుతూ, అనుభవాల్నే ఊహతంగా మలుచుకున్నారామె. కాబట్టే, పూలతో రూ.80 కోట్ల టర్నోవర్ అందుకుంటున్నారు 'శ్రీ వెన్‌గార్డ్ ఎక్స్‌పోర్ట్స్' కంపెనీ వ్యవస్థాపకురాలు ఉమాశంకరి. ఆ అనుభవాలు మనతో పంచుకున్నారిలా..**



మాది కేరళలోని పాలక్కాడ్. 1997 వివాహమయ్యాక నా భర్త సేతుమాధవన్ ఊరైన దిండుక్కల్‌కు వచ్చేశాను. ఆయన ఎలక్ట్రికల్ వస్తువులు విక్రయించేవారు. కానీ కొన్ని కారణాల వల్ల దాన్ని కొనసాగించలేకపోయారు. అప్పుడు కోయంబత్తూరులో పూలవ్యాపారం జోరుగా సాగుతుండేది. దాంతో మేమూ అక్కడికి వెళ్లాలని నిర్ణయించుకున్నాం. పూల వ్యాపారం గురించిన ఓనమాలు అక్కడే నేర్చుకున్నాను. 2000వ సంవత్సరంలో రూ.5 లక్షల పెట్టుబడితో దిండుక్కల్‌లో పూల ఎగుమతి వ్యాపారాన్ని ప్రారంభించాను. అప్పట్లో పూలను తమిళనాడు నుంచి ఎగుమతి చేసేవారెవరూ లేరు. దుబాయిలో తెలిసిన వ్యాపారులు ఉండడంతో అక్కడికే వీటిని ఎగుమతి చేయాలనుకున్నాం. మొదట్లో 30 కిలోల మల్లెపూలను మాలకట్టి వెదురుబుట్టల్లో పేర్చి దుబాయికి పంపించేవాళ్లం. దుబాయిలో మల్లెపూలు ఎవరు కొంటా'రని చాలామంది ఎగతాళిగా మాట్లాడారు. అవేమీ పట్టించుకోలేదు. ఒక్కో సవాలు దాటుకుంటూ అనుభవం పెంచుకోవడానికి రెండేళ్లు పట్టింది.

**ఐదు ప్యాకింగ్ హౌస్‌లతో...** మల్లెపువ్వు జీవిత కాలం చాలా తక్కువ. దాంతో అవి త్వరగా వాడిపోయేవి. అప్పుడే ఎలాగైనా తాజా పూలను గమ్యస్థానానికి చేర్చాలనుకున్నాం. దీనికోసం ముందు మల్లె మొగ్గలను సాధారణ నీటిలో నానబెడతాం. ఆ తరవాత ఐస్‌క్యూబ్‌లు వేసిన చల్లటి నీటిలో ఒకసారి వేసి తీస్తాం. దీని వల్ల మొగ్గలు త్వరగా వికసించకుండా ఉంటాయి. అంతేకాదు, సూర్యోదయానికి ముందు తెంపిన, నాణ్యమైన మొగ్గలను మాత్రమే స్థానిక రైతుల నుంచి కొంటాం. వీటన్నింటివల్లా మల్లెపూలను తాజాగా గమ్యస్థానానికి చేర్చడంలో విజయవంతమయ్యాం. దాంతో మిగిలిన రకాల పువ్వులూ పంపాలని ఆర్డర్లు వచ్చాయి. మల్లె, చామంతి, బొండుమల్లి, సంపంగి, తామర, గులాబీ.. వంటి పూలను సింగపూర్, మలేషియా, అమెరికా వంటి దేశాలకూ ఎగుమతి చేయడం ప్రారంభించాం. హోసూర్, ఊసిలంబట్టి, నిలకోట్టై, సత్యమంగలం, కర్ణాటకల్లో ప్యాకేజింగ్ హౌస్‌లు ఏర్పాటుచేసుకున్నాం. ఇక్కడి నుంచే విడిపూలు, మాలలుగా కట్టిన వాటిని దగ్గర్లో ఉన్న విమానాశ్రయానికి తీసుకెళ్లి వెంటనే ఎగుమతి చేసేస్తాం. దుబాయికి సాయంత్రం వేళల్లోనే పూలు పంపిస్తాం. అక్కడ తనిఖీలు ముగిసి తెల్లవారు జామునకు షార్జాకు చేరుకుంటాయి. అదే అమెరికాకు పంపాలంటే మాత్రం రెండు రోజులు పడుతుంది. దానికి తగ్గట్టుగా థర్మాకోల్ బాక్స్‌ల్లో మధ్యన, అడుగున ఐస్‌క్యూబ్స్ పెట్ట పువ్వులను ప్యాక్ చేస్తాం. దుబాయి, అమెరికాకు కలిపి వారానికి 20-24 టన్నులు చొప్పున పంపిస్తున్నాం. ప్రస్తుతం 10 ఎకరాల్లో మల్లెపూలను సాగు చేస్తున్నాం. మనదేశంలో అయితే, పెళ్లిళ్లకూ, ఆలయ వేడుకలకూ, ఆర్డర్లు ఎక్కువగా వస్తుంటాయి. ఏడాది మొత్తం వ్యాపారం జరుగుతూనే ఉంటుంది. రూ.80 కోట్ల టర్నోవర్‌కి చేరుకున్నాం. ప్యాకింగ్, డెలివరీ పనులు నేను చూసుకుంటే, పూల కొనుగోలు మావారు చూసుకుంటారు. పార్ట్‌టైమ్‌గా వందమందికిపైగా, ఫుల్‌టైమ్‌గా 30మంది దాకా ఉపాధి కల్పించగలుగుతున్నందుకు ఆనందంగానూ, గర్వంగానూ ఉంది. ◻



# టైమ్‌కు ప్రాధాన్యత ఇవ్వాలి..



మనం స్నేహితులను కలవడానికి వెళ్తున్నప్పుడు ట్రాఫిక్ జామ్ అయిదనుకోండి. అప్పుడు మీకు ఏమనిపి స్తుంది? అబ్బా ఈ ట్రాఫిక్‌లో ఎంతసేపూ సమయం గడవదే అనే కదా! అదే మరి స్నేహితులతో సరదాగా ముచ్చట్లాడు తుంటే ఏమనిపిస్తుంది. అప్పుడు టైమ్ అయిపోయిందా!

అని కదా. సమయం ఎప్పుడూ ఒకలానే ఉంటుంది. మరిమనికి ఎందుకు అలా అనిపిస్తుందో తెలుసా! 'సమయమే డబ్బు', 'సమయాన్ని ఆదా చేయడం, ఖర్చుచేయడం' లాంటి మాటలు ప్రస్తుత జీవనశైలిలో మనం సమయానికి ఇచ్చే ప్రాధాన్యతను తెలియజేస్తున్నాయి. ముఖ్యంగా ఇవి పట్టణ వాతావరణంలో నివసించే వారికి బాగాసరిపోతాయి.

ఎందుకంటే వీళ్లు ప్రకృతి సూచనల కంటే ఇంట్లో గడియారాన్ని అనుసరించే రోజువారీ పనులు చేసుకుంటారు కాబట్టి. నిజానికి సమయంపై ఇంతలాధారపడడం, మన ఆరోగ్యంపైనా ప్రతికూల ప్రభావం చూపిస్తుందని టుర్కూ యూనివర్సిటీ చేసిన పరిశోధనల్లో వెల్లడైంది. సమయం సరిపోవట్లేదు అనే భావనా ఇందులో నుంచి వచ్చిందేనట. అందుకే నగారల్లో ఉండేవారు ఎక్కువగా ప్రకృతిలో ఎక్కువ సమయం గడిపేలా చూసుకోవాలి. అప్పుడే మనకు 'బ్యాలెన్స్‌డ్ సెన్స్ ఆఫ్ టైమ్ వస్తుంది. సహజసిద్ధ వాతావరణంలో ఉండేవారికీ, పట్టణ వాతావరణంలో ఉండేవారికీ సమయాన్ని గడపడంలో తేడా ఉంటుందట. అంతేకాదు కొంతమందిని గతంలో జరిగిన చేదు విషయాలూ, చెడు సంఘటనలూ వర్తమానంలో పదేపదే గుర్తుకు వస్తూ వేధిస్తుంటాయి. అటువంటి వారూ ప్రకృతిలో గడపడం వల్ల వాటినుంచి బయటపడ గలుగుతారట. ◻

# ఇంట్లోనే పాప్‌కార్న్ !

సినిమాకి వెళ్లాలంటే ఇంటర్వెల్లో పాప్‌కార్న్ ఉండాల్సిందే లేదంటే.. ఏదో వెలితిగా, చక్కగా ఉంటుంది. ఈ పేలాలు థియేటరుకే పరిమితం కాదు. ఇంట్లోనూ ఇష్టంగా తినేస్తాం. అంత ఇష్టమైన పాప్‌కార్న్ బయట కొనుక్కుంటే. ప్యాకెట్ తెరిచాక వెంటనే తినేయాలి. లేదంటే క్రిస్పీనెస్ ఉండదు. సాగినట్లవుతాయి. అంతకంటే ముఖ్యంగా.. అవి నిలవుండేందుకు రసాయనాలు ఉపయోగిస్తారు. అలాంటి ఇబ్బందులు లేకుండా ఇంట్లోనే చేసుకుంటే బాగుంటుంది కదూ! ఎలాగంటారా.. ఎండు మొక్కజొన్న గింజలు కొన్నిటిని ఒక పాత్రలోకి తీసుకుని.. అందులో ఆలివ్ నూనె లేదా వెన్న, కొంచెం ఉప్పు వేసి కలియ తిప్పాలి. వీటిని అవెన్‌కు అనుకూలమైన పేపర్ బ్యాగ్‌లో వేసి, చివర్లో మూసేయాలి. ఇప్పుడు అవెన్‌లో పెట్టి, నిమిషం పాటు ఉంచితే సరి. ఘుమఘుమలాడే వేడి వేడి పాప్‌కార్న్ సిద్ధం. ఇక తిని ఆనందించడమే తరువాయి. ◻



# ఉలవలు తింటున్నారా ?

**ఉలవలు అనగానే.. వాటిని పశువులకు దాణాగా పెడతారనీ, కొన్ని ప్రాంతాల్లో ఉలవచారు తయారు చేస్తారనీ మాత్రమే అనుకుంటాం.** కానీ, పోషకాలు పుష్కలంగా ఉండే ఈ సూపర్‌ఫుడ్‌తో చాట్‌లు, వడలు.. వంటి మరెన్నో రకాల వంటకాలనూ చేసుకోవచ్చు. ఉలవల్లో సాల్యుబుల్ ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. ఈ గింజల్ని డైట్‌లో చేర్చుకోవడం వల్ల మలబద్ధకం, గ్యాస్‌వంటి జీర్ణ సంబంధిత సమస్యలూ ఎదురు కావు. ఆకలినీ

పెంచుతాయి. అధికబరువునీ నియంత్రిస్తాయి. పైగా వీటిల్లో గ్లైసమిక్ ఇండెక్స్ తక్కువగా ఉండటం వల్ల రక్తపోటు, చక్కెర వ్యాధి అదుపులో ఉంటాయి.



- ఉలవల్ని, కొత్త బియ్యాన్ని సమానంగా తీసుకుని జావ చేసుకుని తాగితే కాల్షియం లభిస్తుంది. ఎముకలకు కండరాలకు తక్షణ శక్తి లభిస్తుంది. అలానే, వీటికి యాంటీ మైక్రోబియల్ లక్షణాలు ఉండటం వల్ల గాయాలు త్వరగా మానతాయి.
- ఈ గింజల్లోని ఫెనోలిక్ సమ్మేళనాలు కొలెస్ట్రాల్‌ని కరిగిస్తే, ఇవి యాంటీ లిథోజెనిక్‌గా పనిచేయడం వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. అలానే ప్రొటీన్లు, కార్బోహైడ్రేట్లు, కాల్షియం, ఐరన్, ఫాస్ఫరస్ వంటివాటితో పాటు బి1,బి2, బి6, సి విటమిన్లు సమృద్ధిగా లభిస్తాయి. దీనివల్ల మాంసాహారానికి సమానంగా ప్రొటీన్ కూడా దొరుకుతుంది. ఇక, రక్తహీనతతో, ఎముకల బలహీనతతో బాధపడే మహిళలు, చిన్నారులు రోజూ సుప్‌లా తాగితే సరి. సమస్యలు తగ్గుముఖం పడతాయి. వ్యాధినిరోధకశక్తీ మెరుగ్గా పనిచేస్తుంది. ◻

# ఏ ఫేస్‌వాష్ వాడుతున్నారు?

స్కిన్‌కేర్ రొటీన్‌లో మొదట గుర్తొచ్చే ఉత్పత్తి ఏది? ఫేస్‌వాష్ కదూ! అత్యంత ప్రధానమైనది కూడా. కానీ దాన్ని ఎంచుకోవడంలోనే సమస్య. ఎవరినో గుడ్డిగా అనుసరించక.. మీకు అనువైనదేదో మీరే ఎంచుకోండిలా.. ముఖం శుభ్రం చేసుకోవడానికేగా..ఏదైతేనేం



చాలామంది ఇలాగే అనుకుని అశ్రద్ధ చేస్తారు. క్రీములపై పెట్టన శ్రద్ధ దీనిపై పెట్టరు. కానీ అదే తగదు. మీది జిడ్డుచర్మం, యాక్నే కూడా ఉంటే జెల్, క్లే రకాలను ఎంచుకోండి. ఇవి నూనెల విడుదలనుతగ్గించడమే కాదు..యాక్నేకి కారణ మయ్యే బ్యాక్టీ రియానూ దూరం చేస్తాయి.

పొడి, సెన్సిటివ్ చర్మాల వాళ్లకి క్రీమ్ తరహావి నప్పుతాయి. ఫోమ్ క్లెన్సర్లు కాంబి నేషన్ చర్మం ఉన్నవారికి సరిపోతాయి. అదే మిసెల్లర్ రకాలనుకోండి.. ఏచర్మరకమైనా ఎంచుకోవచ్చు. ఇక యాక్నే, బ్లాక్, వైట్ హెడ్స్ ఇబ్బంది పెడుతోంటే సాల్సిలిక్ యాసిడ్, బెంజైల్ పెరాక్సైడ్ ఉండేలా చూసుకోవాలి. టీట్రీ ఆయిల్ రకాల్లోని యాంటీ మైక్రరోబియల్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలూ యాక్నేకి చెక్ పెడతాయి. చర్మం పొడిబారి ముడతలు, గీతలు వస్తోంటే హైలురోనిక్ యాసిడ్, సెరమైడ్ రకాలు కావాలి. ఇవైతే కావాల్సిన తేమను అందించి, స్కిన్ నిగనిగలాడేలా చేస్తాయి. చరనమం నునుపుగా కనిపించాలి. పిగ్మెంటేషన్ పోవాలంటే నియాసినమైడ్ చక్కని పరిష్కారం.. మీ ఫేస్‌వాష్‌లో దీనికి చోటివ్వాల్సిందే. చర్మం తీరేదైనా.. ఎంచుకున్నా క్లెన్సర్‌లో సల్ఫేట్స్, కృత్రిమ, సింథటిక్ సువాసనలు, ఆల్కహాల్, థాలేట్స్, పారాబెన్స్ వంటివి ఉండకుండా చూసుకోండి. ఇవి చర్మానికి హాని కలిగించడమే కాదు.. అప్పటికే ఉన్న సమస్యలనీ తీవ్రతరం చేయగలవు. కాబట్టి.. ఎంచుకునేప్పుడే సరిచూసుకోండి. మీకు తగినదే వాడండి. ◻

# భగవంతుడి దగ్గరకు..



మనసు మాట విన్నామంటే పిల్లవాడు చెప్పిన సలహా పండితుడు పాటించినట్లుంటుంది. 18 క్షణాల పాటు ఆలోచనా రహిత స్థితిని సాధిస్తే ఆత్మజ్ఞానం సిద్ధించినట్లే అన్నాడో ఆధ్యాత్మికవేత్త. అదంత సులభం కాదు మరి. అందుకెంతో సాధన అవసరం. కోపతాపాలు శరీరంతోపాటు మనసునూ ప్రభావితం చేస్తాయి. కోపం, కామం విశ్వామిత్రుణ్ణి సైతం సాధనలో ఆటంకపరిచాయి. వందల సంవత్సరాల కఠోర తపస్సు నిరుపయోగమైంది. తీవ్ర తపస్సు వల్ల లోకానికి ముప్పు వాటిల్లుతుందని వశిష్టుడు వచ్చి చెబితే అప్పుడు తపస్సు విరమించాడు. విజయ గర్వితుడయ్యాడు. తర్వాత నిజానిజాలు గ్రహించి తనకన్నా అతడే గప్పవాడని తెలుసుకున్నాడు.

సాధనాలు సదా ప్రశాంతంగా ఉండేందుకు ప్రయత్నిస్తారు. ఇతరులు ఏమైనా ఇబ్బంది కలిగించినా సహనం చూపి ఔదార్యాన్నీ, ఔన్నత్యాన్నీ చాటు కుంటారు. ముఖ్యంగా ఈర్ష్య, ద్వేషాలు మనిషిని దిగజారుస్తాయి. ఉద్వేగస్థితిలో ఎదుటివారి సంపద, పదవి, గౌరవాలు చూస్తే ఈర్ష్య కలుగు తుంటుంది. రాజసూయ యాగంతో పాండవులకు లభించిన సంపదలు, గౌరవాలు చూసి అసూయ చెందిన దుర్యోధ నుడు వైరానికి దిగడంతో కురుక్షేత్ర సంగ్రామం సంభ వించింది. వినాశనానికి దారితీసే అసూయను తృప్తితో, అశాంతి కలిగించే ద్వేషాన్ని ప్రేమతో జయించాలి. ప్రేమ శత్రువులను కూడా మిత్రులుగా మారుస్తుంది. సుఖాలకు ఆనందం, దుఃఖాలకు విచారం సాధకుడికి కూడదు. అవి అంటని ద్వంద్వాతీత స్థితి వస్తేనే సాధకుడి ప్రయాణం గాడిలో పడినట్లవుతుంది. అలాగే పుట్టుకను మరణం వెంటాడు తుందనే ఆలోచన భయాన్ని కలిగిస్తుంది. అది సహజమని అర్థంచేసుకుని ఆధ్యాత్మికంగా పురోగమిస్తే ప్రేమ, సహనం, కరుణ, శాంతి లభిస్తాయి. జీవుడు, దేవుడు ఒకరేనన్న భావన ఏర్పడాలి. ఆ అద్వైతం లోంచి సర్వవ్యాపకత్వం వస్తుంది. అక్కడే ఆత్మజ్ఞాన అంకురం మొల కెత్తు తుంది. అదే సాధనలో మహావృక్షమై భగవంతుడి దగ్గరకు చేరుస్తుంది. ◻

ఆధ్యాత్మికం

# పిల్లలకు తాజా పాలు

పిల్లల పోషణ.. పాలతో పరిపూర్ణమవుతుంది. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో తాజా పాలు దొరకడం కొంచెం కష్టమే. దాంతో చాలా మంది.. ముఖ్యంగా పట్టణాలూ, నగరాల్లోని వాళ్లు ప్యాకెట్ పాలను వాడటానికే మొగ్గు చూపుతుంటారు. అయితే వీటి ఎంపికలో ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్నా అనారోగ్యాలు తప్పవని హెచ్చరిస్తున్నారు నిపుణులు. దీని మీద కార్నెల్ యూనివర్సిటీ చేసిన పరిశోధనలో ఎన్నో ఆశ్చర్యకర విషయాలు వెల్లడయ్యాయి. పేపర్‌బోర్డు లేదా టెట్రా ప్యాకింగుతో తయారైన పాల డబ్బాల్లో బ్యాక్టీరియా శాతం అధికంగా ఉన్నట్లు శాస్త్రవేత్తలు గుర్తించారు. కారణాలను అన్వేషిస్తే.. పాలను శుద్ధిచేసిన తరవాత వాటిని డబ్బాల్లో నింపడానికి వినియోగించే మెషిన్లే ఇందుకు కారణమని తేల్చిరు. ఇందులో భాగంగా మిల్క్ ప్రాసెసింగ్ యూనిట్లలో పాల శాంపిళ్లను తీసుకుని పరీక్షించారు. వారం తరవాత వాటిల్లోని పాలు 30 శాతం పాడైతే, రెండు వారాలకల్లా 41 శాతం పాడైనట్లు గుర్తించారు. అంతే కాదు రుచిలోనూ తేడాను గమనించారట. మరో విషయం ఏంటంటే.. పెద్ద కంటైనర్లలోని పాలకంటే చిన్న కంటైనర్లలోని పాలు త్వరగా పాడవుతున్నాయనీ చెబుతున్నారు.యంత్రాల వాడకం పెరగడం, వాటిని శుభ్రం చేయడం క్లిష్టతరంగా ఉండటమే ఈ పరిస్థితికి దారితీస్తోంది. ఈ మెషిన్లను మరింతశ్రద్ధతో శుభ్రం చేయాలనీ, అవసరమైతే వాటి డిజైన్‌లోనూ మార్పులు చేయాలని ఆయా సంస్థకు సూచిస్తున్నారు పరిశోధకులు. వినియాఎగదారులు ఈ టెట్రా ప్యాకెట్లనూ, పేపర్‌బోర్డు కంటైనర్లునూ వినియోగించడంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలంటున్నారు. ముఖ్యంగాగర్భిణులూ, పిల్లలూ వీటిని వాడేటప్పుడు అప్రమత్తంగా ఉండాలట. ◻

# వర్షాల్లో కురులు పదిలమిలా !

**ఎన్నిసార్లు శుభ్రం చేసుకున్నా ముఖం జిడ్డుగా మారడం, ఎంత దువ్వుకున్నా జుట్టు పిచ్చుక గూడులా తయారవడం.. వర్షాకాలంలో అధిక హ్యుమిడిటీ వల్ల తలెత్తే సమస్యలివి!** ఇలాంటి వాతావరణాన్ని ఎదుర్కొని అందాన్ని సంరక్షించుకోవడమంటే సవాలనే చెప్పాలి. ముఖ్యంగా కుదుళ్ల జిడ్డుగా మారడం, జుట్టు రాలడం, గడ్డిలా తయారవడం.. వంటి కేశ సంబంధిత సమస్యలు ఈ కాలంలో అమ్మాయిలకు ఎక్కువగా ఎదురవు తుంటాయి. అయితే జుట్టు ఆరోగ్యాన్ని సంరక్షించుకునే క్రమంలో కొన్ని చిట్కాలు పాటిస్తే హ్యుమిడిటీలోనూ కేశాల పట్టులా మెరిపించచ్చని చెబుతున్నారు సౌందర్య నిపుణులు. మరి, ఆ చిట్కాలేంటో తెలుసుకుందాం..




**వానలో తడిశారా? ...** వానలో తడవడమంటే అందరికీ ఇష్టమే.. ముఖ్యంగా అమ్మాయిలైతే వర్షానినన మరింతగా ఎంజాయ్ చేస్తారు. అయితే ఇలా తడిసిన తర్వాత జుట్టును అలాగే ఆరబెట్టుకోవడం మనలో చాలామందికి అలవాటు. కానీ అలా చేయకుండా చల్లటి నీటితో ఓసారి తలస్నానంన చేసి జుట్టు ఆరబెట్టుకోమంటున్నారు నిపుణులు. ఎందుకంటే సాధారణంగానే వర్షపు నీటిలో కొన్ని ఆమ్ల గుణాలుంటాయయట! అసలే ఈ కాలంలో హ్యుమిడిటీ వల్ల కుదుళ్లు జిడ్డుగా మారి వివిధ రకాల ఇన్ఫెక్షన్లకు కారణమవుతాయి. వీటికి ఈఆమ్ల గుణాలుతోడవడం వల్ల సమస్య మరింత పెరుగుతుందని, అందుకే వర్షంలో తడిసిన తర్వాత శుభ్రంగా తలస్నానం .చేసి జుట్టును పొడిగా ఆరబెట్టుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. తద్వారా వర్షంలో తడిసినా జుట్టు ఆరోగ్యం దెబ్బతినకుండా జాగ్రత్తపడచ్చు.



**స్టైలింగా..?ఐ వద్దే వద్దు....** జుట్టుతో రోజుకో రకమైన కొప్పు వేసుకోవడం లేదంటే వివిధ హెయిర్‌స్టైల్స్ ప్రయత్నించడం మనకు అలావాటే! అయితే ఈ క్రమంలో వేడి ఉత్పత్తి చేసే హెయిర్ స్టైలింగ్ టూల్స్ వాడక తప్పదు. అలాగని వాడితే జుట్టు ఆరోగ్యందెబ్బతినడం ఖాయం. అసలే హ్యుమిడిలీ కారణంగా జుట్టు గడ్డిలా తయారవుతుంది. దానిపై నుంచి హెయిర్‌స్టైలింగ్ చేశామంటే అది పిచ్చుక గూడులా మారిపోతుంది. కాబట్టి స్టైల్ అంటూ జుట్టును అలాగే వదిలేయడం, వివిధ రకాల హెయిర్ స్టైల్స్ ప్రయతిననంచడం, హెయిర్ స్టైలింగ్ టూల్స్ వాడడంకంటే.. చక్కగా పైకి ముడే సుకోవడం/బన్ వేసు కోవడం లేదంటే నీట్‌గా జడ వేసు కోవడం మంచిది.

**నూనె పెట్టుకోవద్దు !.....** జుట్టు, కుదుళ్ల ఆరోగ్యంగా ఉండానికి తరచే నూనె పెట్టుకోమని సూచిసుంటారు., నిపుణులు. అయితే వర్షాకాలంలో మాత్రం ఈ అలవాటును కాస్త తగ్గించుకోవడం మంచిదంటున్నారు. ఎందుకంటే నూనెకు వర్షాకాలంలో ఉండే హ్యుమిడిటీ కూడా తోడవడంతో జట్టు మరింత జిడ్డుగా మారుతుంది. దీనివల్ల కుదుళ్లలో చుండ్రు, ఇన్ఫెక్షన్లు వచ్చే ప్రమాదం ఎక్కువ మరి, జుట్టుకు నూనె లేకపోతే ఎలా? అనుకోకడి. నూనెకు బదులు నీటి ఆధారిత సీరమ్స్ వాడవచ్చు. తద్వారా జిట్టుజిడుడ్డగా మారకుండా జాగ్రత్తపడచ్చు. అయితే మరీ అంతగా నూనె పెట్టుకోవాలనుకునే వర్షానిరాత్రి పడుకునే ముందు కుదుళ్ళుజిట్టుకు నూనె పట్టించి.. ఉదయాన్నే గాఢత తక్కువగా ఉండే షాంపూతో తలస్నానం చేసేయాలి.



**ఇలాంటప్పుడు సీరమ్ మంచిదే !..** కొంతమంది జుట్టు ఎంత దువ్వినా కాసేపటికే చెదిరిపోతుంది. దీంతో పదే పదే దువ్వుకోవడం, ఎక్కడికక్కడ హెయిర్ పిన్స్/క్లిప్స్ పెట్టేయడం.. వంటివి చేస్తుంటారు. నిజానికి దీనివల్ల జుట్టు చెదిరిపోకుండా ఉండడమేమో గానీ.. పిన్స్/క్లిప్స్ పెట్టేయడం.. వంటివి చేస్తుంటాయి నిజినాకి దీనివల్ల జుట్టు చెదిరిపోకుండా ఉండడమేమో గానీ.. పిన్స్ తీసేశాక మరింత గడ్డిలాగా మారుతుంది. అందుకే అలాటి వారు జడ/హెయిర్‌స్టైల్ వేసుకోవడానికి ముందు కాస్త హెయిర్ సీరమ్‌ని అప్లై చేసుఎకుంటే ఫలితం ఉంటుందంట! అంతేకాదు.. ఈ కాలలలో జుట్టు, కుదుళ్లలో ఉన్న తేమ, జిడ్డును తొలిగించి జుట్టును మృదువుగా మార్చడంలోనూ ఇది సమాయపడుతుంది. ◻

# 'కాంత' షూటింగ్ షురూ

రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా, దుల్కర్ సల్మాన్ వేఫేరర్ ఫిల్మ్స్ కొలాబరేషన్లో మోస్ట్ ఎవైటెడ్ మల్టీ లింగ్వల్ ప్రాజెక్ట్ 'కాంత' హైదరాబాద్‌లోని రామానాయుడు స్టూడియోస్ లో పూజా కార్యక్రమాలతో గ్రాండ్‌గా ప్రారంభమైంది. విక్టరీ వెంకటేష్ ముహూర్తపు సన్నివేశానికి క్లాప్ ఇచ్చారు. ఈ కొలాబరేషన్ గ్రేట్ సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్‌ని అందించడానికి రెండు క్రియేటివ్ పవర్‌హౌస్‌లను ఒకచోట చేర్చింది. సెల్వమణి సెల్వరాజ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో దుల్కర్ సల్మాన్‌కు జోడిగా భాగ్యశ్రీ నటిస్తున్నారు. సముద్రఖని కీలకపాత్ర పోషిస్తున్నారు. ఈ సినిమా చిత్రీకరణకు కూడా ప్రారంభమైంది. 1950 మద్రాస్ డ్రాప్‌లో హ్యూమన్ రిలేషన్స్, సోషల్ ఛైంజెస్‌ని ఎక్స్‌ప్లోర్ చేసే గ్రేట్ సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్‌గా ఈ సినిమా వుండబోతోంది. రానా దగ్గుబాటి మాట్లాడుతూ, కాంత కోసం వేఫేరర్ ఫిల్మ్‌తో భాగస్వామ్యం కావడం ఈ ప్రాజెక్ట్‌కి కొత్త డైమెన్షన్‌ని యాడ్ చేసింది. క్వాలిటీ సినిమా పట్ల మా విజన్ ఒకేలా వుంటుంది. సురేష్ ప్రొడక్షన్స్ 60వ యూనివర్సరీని పురస్కరించుకుని, స్పిరిట్ మీడియాతో కొత్తశకానికి నాంది పలికేందుకు పర్ఫెక్ట్ మూవీ 'కాంత'. అన్నారు. హీరో దుల్కర్ సల్మాన్ మాట్లాడుతూ, 'స్పిరిట్ మీడియాతో 'కాంతా'తో జర్నీ ప్రారంభించడం పట్ల ఉత్సాహంగా ఉన్నాను. ఇది మానవ భావోద్వేగాల లోతులను ఆవిష్కరించే అందమైన లేయర్డ్ కథ. ఒక నటుడికి పెర్ఫార్మెన్స్ చేయడానికి చాలా స్కోప్ ఇస్తుంది. ఈ సినిమాకి ప్రాణం పోసినందుకు నేను థ్రిల్ అయ్యాను' అన్నారు. డైరెక్టర్ సెల్వమణి సెల్వరాజ్ మాట్లాడుతూ, ఇటువంటి



ప్రతిభావంతులైన నిర్మాతలు, క్రియేటివ్ టీంతో కలిసి పని చేయడం ఆనందంగా వుంది. కాంతతో, మేము ప్రేక్షకులను గొప్ప సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ఇవ్వాలని లక్ష్యంగా పని చేస్తున్నాం అన్నారు. ప్రశాంత్ పొట్లూరి, రానా దగ్గుబాటి, దుల్కర్ సల్మాన్, జోమ్‌వర్గీస్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి టెక్నికల్‌గా టాప్ లెవల్‌లో వుండబోతోంది. డాని శాంచెజ్ లోపెజ్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. జాను సంగీతం సమకూరుస్తున్నారు. రామలింగం ఆర్ట్ డైరెక్టర్, రైటర్ తమిళ్ ప్రభ. లెవెల్లిన్ ఆంథోనీ గొన్సాల్వేస్ ఎడిటర్. ఈ చిత్రం తెలుగు, మలయాళం, తమిళం, కన్నడ భాషలలో విడుదల కానుంది. త్వరలోనే ప్రాజెక్ట్‌కి సంబంధించిన మరిన్ని వివరాలు తెలియ జేయనున్నారు మేకర్స్. తారాగణం: దుల్కర్ సల్మాన్, సముద్రఖని, భాగ్యశ్రీ బోర్సే. సాంకేతిక సిబ్బంది: దర్శకత్వం: సెల్వమణి సెల్వరాజ్.

# మత్తువదలరా2" థియేట్రికల్ ట్రైలర్

బ్లాక్‌బస్టర్ మత్తువదలారాకు సీక్వెల్ 'మత్తువదలరా2' హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తోంది. శ్రీ సింహా కోడూరి, సత్య లీడ్ రోల్స్‌లో రితేష్ రానా దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి సంబంధించిన ఫస్ట్‌లుక్, టీజర్, ప్రమోషనల్ సాంగ్ ప్రతి ప్రమోషన్ మెటీరియల్‌కు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. మైత్రీ మూవీ మేకర్స్ సమర్పణలో క్లాప్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై చిరంజీవి (చెర్రీ), హేమలత పెదమల్లు ఈ చిత్రానికి నిర్మించారు. ఈ రోజు రెబల్‌స్టార్ ప్రభాస్ థియేట్రికల్ ట్రైలర్‌ను లాంచ్ చేశారు. హెచ్‌ఈ టీమ్‌లో స్పెషల్ ఏజెంట్లుగా పనిచేస్తున్న శ్రీ సింహా, సత్య,




వారు పట్టుకున్న కిడ్నాపర్‌ల నుండి డబ్బును గుంజుతుంటారు. అనుకోకుండా జరిగిన ఓ మర్డర్‌తో వారి జీవితం మలుపు తిరుగుతుంది. స్పెషల్‌టీం వారిని కోల్డ్ బ్లడెడ్ మర్డర్స్‌గా నమ్మి వెంటపడుతుంది. దర్శకుడు రితేష్ రానా సీక్వెల్‌కోసం మరొక అద్భుతమైన నేపథ్యాన్ని ఎంచుకున్నాడు. ప్రతి పాత్రకీ రోల్ ప్లే చేస్తుంది. నెరేటివ్ రేసీ అండ్ క్రేజీగా ఉంటుంది. స్లేవ్ డ్రగ్ కాన్సెప్ట్ యూనిక్ టర్న్‌ని యాడ్ చేస్తోంది. ముఖ్యంగా, టీవీ సీరియల్ ఎపిసోడ్‌లు హిలేరియస్‌గా అలరించింది. శ్రీ సింహా కోడూరి, సత్యపాత్రలు మోస్ట్ ఎంటర్‌టైనింగ్‌గా వున్నాయి. ఫరియా అబ్దుల్లా, సునీల్, అజయ్ ప్రజెన్స్ నెరేటివ్‌కి అదనంగా ఉత్సాహాన్ని, క్రేజీని తెస్తుంది. రోహిణి, ఝాన్సీ సీరియస్ రోల్స్‌లో కనిపించారు. సినిమాటోగ్రాఫర్ సురేష్ సారంగం, సంగీత దర్శకుడు కాలభైరవ ఎడిటర్ కార్తీక శ్రీనివాస్ ఆర్ కలిసి వండర్‌ఫుల్ ఎక్స్‌పీరియన్స్ అందించారు. ఓవరాల్‌గా సెప్టెంబర్ 13న విడుదల కానున్న ఈ సినిమాపై ట్రైలర్ మరింతగా అంచనాలని పెంచింది.

తారాగణం: శ్రీ సింహాకోడూరి, సత్య, ఫరియా అబ్దుల్లా, సునీల్, వెన్నెలకిషోర్, అజయ్, రోహిణి, రాజా చెంబోలు, ఝాన్సీ, శ్రీనివాస్‌రెడ్డి, గుండు సుదర్శన్.

సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: రితేష్ రానా, బ్యానర్లు: క్లాప్ ఎంటర్‌టైన్మెంట్ అండ్ మైత్రీ మూవీ మేకర్స్, నిర్మాతలు: చిరంజీవి (చెర్రీ) అండ్ హేమలత, సంగీతం: కాలభైరవ, డిఓపి: సురేష్ సారంగం, సహ రచయిత: తేజఆర్, అసిస్టెంట్ రైటర్: సాయి సోమయాజులు, ఎడిటర్: కార్తీక్ శ్రీనివాస్ ఆర్, ప్రొడక్షన్ డిజైనర్: నార్ని శ్రీనివాస్, యాక్షన్ కొరియోగ్రఫీ: వింగ్‌చున్ అంజి, లిరిసిస్ట్: ఫరియా అబ్దుల్లా, వీఎఫ్‌ఎక్స్ సూపర్‌వైజర్: జూలూరి అనిల్‌కుమార్, మోషన్ గ్రాఫిక్స్/ విజువల్ ఎఫెక్ట్స్: ఎఆర్‌కె డబ్ల్యూ ఆర్‌ఎక్స్, స్టిల్స్: నిఖిల్ వైహెచ్‌ఎస్, పబ్లిసిటీ డిజైన్స్: శ్యామ్ పాలపర్తి, మేకప్ చీఫ్ కొండా రమేష్, మార్కెటింగ్: ఫస్ట్‌షో, పబ్లిసిటీ: బాబా సాయికుమార్ మామిడిపల్లి, పీఆర్వో: వంశీ-శేఖర్, కాస్ట్యూమ్ డిజైనర్: తేజ ఆర్.

# 'ప్రొడక్షన్ నం 58 పొల్లాచ్చి' షెడ్యూల్ కంప్లీట్

విక్టరీ వెంకటేష్, బ్లాక్ బస్టర్ మెషిన్ అనిల్ రావిపూడి వెంకీఅనిల్03 ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ పై నిర్మిస్తున్న ఈ మూవీ పొల్లాచ్చి షెడ్యూల్ పూర్తయింది. 30 రోజుల లెన్తీ షెడ్యూల్‌లో, మేకర్స్ లీడ్ యాక్టర్స్‌పై, పాటలు, యాక్షన్ పార్ట్‌తో కూడిన కీలక సన్నివేశాలను చిత్రీకరించారు. ఈ సందర్భంగా సెట్‌లోని ఛీర్ ఫుల్ ఎట్మాస్ఫియర్ చూపించే గ్లింప్స్ ద్వారా అందరికీ వినాయక చతుర్థి శుభాకాంక్షలు తెలియచేశారు. మేకింగ్ విడియోలో వెంకటేష్ సంప్రదాయ దుస్తులలో కళ్లద్దాలతో కనిపిస్తుండగా, ఐశ్వర్య రాజేష్, అతని భార్య పాత్రలో, క్లాసిక్ చీరను ధరించింది. మీనాక్షి చౌదరి, ఎక్స్ లవ్ మీనాక్షి పాత్రలో మోడరన్ అవాతర్‌లో కనిపించింది. మున్నార్ దగ్గర ఇంటర్వెల్ సీక్వెన్స్ చిత్రీకరించారు దర్శకుడు అనిల్ రావిపూడి. ఈ విడియో అనేక ఆనందమైన క్షణాలను కలిగిఉంది. ఈ చిత్రం సంక్రాంతి సందర్భంగా విడుదల కానుందని టీం చెప్ప డంతో వీడియో ఎండ్ అవు తుంది.



దిల్‌రాజు సమర్పణలో శిరీష్ నిర్మిస్తున్న ఈ ట్రై యాంగిల్ క్రైమ్ డ్రామాకి భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు. సమీర్ రెడ్డి సినిమాటోగ్రఫీ, ప్రకాష్ ప్రొడక్షన్ డిజైనర్, తమ్మిరాజు ఎడిటింగ్ నిర్వహిస్తున్నారు. ఎస్ కృష్ణ, జి ఆదినారాయణ కో-రైటర్స్ వి వెంకట్ యాక్షన్ డైరెక్టర్. నటీనటులు: వెంకటేష్, మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్, ఉపేంద్ర లిమాయే, రాజేంద్ర ప్రసాద్, సాయి కుమార్, నరేష్, విటి గణేష్, మురళీధర్‌గౌడ్, పమ్మిసాయి, సాయి శ్రీనివాస్, ఆనంద్ రాజ్, చైతన్య జొన్నలగడ్డ, మహేష్ బాలరాజ్, ప్రదీప్ కాబ్రా, చిట్టి.




# 'సారంగపాణి జాతకం' షూటింగ్ పూర్తి

జెంటిల్‌మన్, సమ్మోహనం వంటి విజయవంతమైన సినిమాల తర్వాత మోహనకృష్ణ ఇంద్రగంటి, శివలెంక కృష్ణప్రసాద్ కలయికలో రూపొందుతున్న చిత్రం 'సారంగపాణి జాతకం'. ప్రియదర్శి, రూప కొడువాయూర్ జంటగా నటించారు. ఈ సినిమా చిత్రీకరణ పూర్తి అయ్యింది. చిత్రనిర్మాత శివలెంక కృష్ణప్రసాద్ మాట్లాడుతూ, ఇటీవల ప్రియదర్శి బర్త్‌డే సందర్భంగా విడుదల చేసిన ఫస్ట్ లుక్, టైటిల్ పోస్టర్‌కు అద్భుతమైన స్పందన లభించింది. మనిషి భవిష్యత్తు అతని చేతి రేఖల్లో ఉంటుందా? లేదా అతను చేసే చేతల్లో ఉంటుందా? అనే ప్రశ్నకు జవాబు ఇచ్చే ఓ పరిపూర్ణ హాస్యరస చిత్రం 'సారంగపాణి జాతకం'. హైదరాబాద్, రామోజీ ఫిల్మ్ సిటీ, విశాఖ పరిసర ప్రాంతాల్లో 5 షెడ్యూళ్లలో సినిమా పూర్తి చేశాం. ఈ నెల 12 నుంచి డబ్బింగ్ కార్యక్రమాలు ప్రారంభిస్తాం. నాకు ఎప్పటి నుంచో పూర్తి స్థాయి వినోదాత్మక సినిమా తీయాలని ఉండేది. మా సంస్థలో జంధ్యాల డైరెక్షన్‌లో ఓ



సినిమా చేయాలని అనుకున్నాను. కానీ కుదరలేదు. ఆయన మా సంస్థలో రెండు విజయవంతమైన చిత్రాలకు డైలాగ్స్ రాశారు అన్నారు. తారాగణం: ప్రియదర్శి, రూప కొడువాయూర్, నరేష్ విజయకృష్ణ, తనికెళ్ల భరణి, శ్రీనివాస్ అవసరాల, వెన్నెల కిశోర్, వైవా హర్ష, శివన్నారాయణ, అశోక్ కుమార్, రాజా చెంబోలు, వడ్లమాని శ్రీనివాస్, ప్రదీప్ రుద్ర, రమేష్ రెడ్డి, కల్పలత, రూప లక్ష్మి, హర్షిణి, కె.ఎల్.కె, మణి, ఐమ్యాక్స్ వెంకట్.


# 'గేమ్ ఛేంజర్' మూవీ నుంచి సెకండ్ సింగిల్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, సెన్సేషనల్ డైరెక్టర్ శంకర్ కాంబినేషన్‌లో రూపొందుతోన్న భారీ బడ్జెట్ చిత్రం గేమ్ ఛేంజర్ మీదున్న అంచనాలు రో జురోజుకీ పెరుగుతున్నాయి. అనిత సమర్పణలో శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ జీ స్టూడియోస్ బ్యానర్‌పై దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తోన్న ఈ సినిమాలో కియారా అద్వాని హీరోయిన్‌గా నటిస్తోన్న విషయం విదితమే. 2024 క్రిస్మస్ సందర్భంగా సినిమాను తెలుగు, తమిళ్, హిందీ భాషల్లో విడుదల చేస్తున్నారు. మూవీ నుం ఇప్పటికే వదిలిన పోస్టర్స్, జరగండి జరగండి సాంగ్ వస్తోన్న అప్ డేట్లతో గేమ్ ఛేంజర్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ క్రమంలో వినాయక చవితి సందర్భంగా ఈ మూవీ నుంచి మరో క్రేజీ అప్‌డేట్ వచ్చేసింది. ఈ సెప్టెంబర్ నెలలో సినిమా నుంచి మరో సాంగ్‌కి సంబంధించిన అప్‌డేట్ ఇవ్వబోతున్నట్లు మేకర్స్ తెలియ చేశారు. ఇప్పటిగే గేమ్ ఛేంజర్ నుంచి తమన్ సంగీత సారథ్యంలో వచ్చిన జరగండి జరగండి సాట ఎంత సెన్సేషన్ అయ్యిందో అంద రికీ తెలిసిందే. తాజాగా వినాయక చవితికి ఇచ్చిన అప్‌డేట్ పోస్టర్, అందులోని న్యూస్ అభిమానులు సహా అందరిలోనూ మరింత ఉత్సాహాన్ని నింపేలా ఉంది. పోస్టర్‌ను గమనిస్తే, తలకు ఎర్రటి టవల్ చుట్టుకుని స్టైలిష్ అవతార్‌లో కనిపిస్తున్నారు. రామ్ చరణ్, ఆయన బ్యాగ్రౌండ్‌లను గమనిస్తే, ఉత్సవంలో వేషధారణ చేసుకున్నట్లు ఉండేలా కొందరు ఉన్నారు. అందరూ సంతోషంగా డాన్స్ చేస్తూ కనిపిస్తున్నారు.



# '35 - చిన్న కథ కాదు' సక్సెస్ హ్యాపీ

నివేదథామస్, ప్రియదర్శి, విశ్వదేవ్, గౌతమి, భాగ్యరాజ్ లీడ్ రోల్స్‌లో నటించిన ఫీల్ గుడ్, హోల్సమ్ ఎంటర్‌టైనర్. '35- చిన్న కథ కాదు'. సురేష్ ప్రొడక్షన్స్, ఎస్ ఒరిజి నల్స్, వాల్టెయిర్ ప్రొడక్షన్స్ బ్యానర్లపై రానా దగ్గుబాటి, సృజన్ యరబోలు, సిద్ధార్థ్ రాళ్లపల్లి నిర్మించిన ఈ చిత్రానికి ఈమని రైటర్ డైరెక్టర్. సెప్టెంబర్ 6న ప్రపంచ వ్యాప్తంగా విడుదలైన ఈ సినిమా హార్ట్ టచ్చింగ్ ఎమోషన్స్, హోల్సమ్ ఎంటర్‌టైన్‌తో అన్ని వర్గాల ప్రేక్షకులని అలరించి బ్యూటీఫుల్ బ్లాక్‌బస్టర్ హిట్ అందుకుంది. ఈ సందర్భంగా మూవీ టీం థాంక్స్ మీట్‌ని నిర్వహించింది. ప్రెస్‌మీట్‌లో మూవీ ప్రజెంటర్ రానా దగ్గుబాటి మాట్లాడుతూ, '35 -చిన్న కథ కాదు' సక్సెస్ చాలా తృప్తిని ఇచ్చింది. నిదేదథామస్ అద్భుతంగా నటించింది. పెర్ఫారెన్స్‌తో ఆశ్చర్యపరిచి తన భుజాలపై సినిమాని ముందుకు తీసుకెళ్లింది. తనతో వర్క్ చేయడం హానర్‌గా వుంది. సురేష్ ప్రొడక్షన్ పిట్ట గొడ ద్వారానే విశ్వదేవ్ లాంచ్ అయ్యాడు. 35లో తన నటన సర్‌ప్రైజ్ చేసింది. మంచి కథలు చేయాలనే తపన ఇంకా ముందుకు తీసుకెళుతుంది. మీడియాకి థాంక్‌యూ అని అన్నారు. హీరోయిన్ నివేదథామస్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. ఈ సినిమాని అద్భుతంగా ఆదరిస్తున్న ప్రేక్షకులకు, మీడియాకి, అందరికీ థాంక్‌యూ. మేము చాలా థియేటర్స్ విజిట్ చేశాం. అన్ని చోట్ల సినిమా ప్రేక్షకులకు గొప్ప అనుభూతిని పంచుతోంది. ఆడియన్స్ అందిరికీ థాంక్. ఈ సక్సెస్ ఇక్కడినుంచి మొదలైంది. మేము పర్సనల్‌గా వచ్చి ఆడియెన్స్‌కిథాంక్స్ చెపుతాం. అందరికీ థాంక్‌యూ అని అన్నారు. విశ్వదేవ్ మాట్లాడుతూ, ఒక మంచి సినిమా వస్తే ఆడియన్స్, మీడియా ఎంతగొప్పగా సపోర్ట్ చేస్తారో '35 - చిన్న కథ కాదు'తో ప్రూఫ్ అయింది. థియేటర్స్ ఫుల్ అయిపోతున్నాయి. థియేటర్స్‌లో ఫెస్టివల్‌లా వుంది. యాక్టర్‌గా నాకు ఫస్ట్ సక్సెస్ వచ్చింది. నా ఫ్యామిలీ చాలా ఎమోషనల్ అయింది. నివేద, నందు, సృజన్, సిద్ధార్థ్ అందరికీ థాంక్ యూ మీ సపోర్ట్ ఇలానే ఉండాలని అన్నారు.



# 'సుబ్రహ్మణ్య' ఫస్ట్‌లుక్

పాపులర్ యాక్టర్, డబ్బింగ్ ఆర్టిస్ట్ పి. రవిశంకర్ దర్శకత్వంలో 'సుబ్రహ్మణ్య' సినిమాతో తన కుమారుడు అద్వయ్‌ని హీరోగా పరిచయం చేస్తున్నారు. ఎస్‌జి మూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై తిరుమల్ రెడ్డి, అనిల్ కడియాల ఈ సోషియో ఫాంటసీ అడ్వెంచర్‌ను ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. శ్రీమతి ప్రవీణ కడియాల, శ్రీమతి రామలక్ష్మి సమర్పణలో ఇటీవల విడుదల చేసిన ప్రీ లుక్‌కి అద్భుతమైన స్పందన వచ్చింది. వినాయక చతుర్థి సందర్భంగా సుబ్రహమణ్య నిర్మాతలు ఈ సినిమా ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. కన్నడ సూపర్‌స్టార్ డా. శివరాజ్‌కుమార్ లాంచ్ చేసిన పోస్టర్‌లో అద్వాయ్‌ని టైటిల్ రోల్‌లో సుబ్రహ్మణ్యగా పరిచ యం చేశారు. పొడవాటి జుట్టు, గడ్డం, స్పెషల్ డిజైన్ చేసిన అవుట్ ఫిట్స్‌లో అద్వయ్ అద్భుతంగా కనిపించారు. తన లుక్స్‌లో ఇంటన్సిటీ కనిపిస్తోంది. విజువల్ ట్రీట్‌లా వున్న ఫస్ట్‌లుక్ పోస్టర్ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఈ చిత్రం ఇప్పటికే 60% నిర్మాణాన్ని పూర్తి చేసుకుంది. పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు ముంబయిలోని ప్రముఖ రెడ్ చిల్లీస్ స్టూడియోలో శరవేగంగా జరుగుతున్నాయి. ముంబై, హైదరా బాద్, బెంగళూరు, చెన్నై నుంచి ప్రముఖ స్టూడియోలలో విఎఫ్‌ఎక్స్ అండ్ సిజిఐ పనులు జరుగుతున్నాయి. సుబ్రహ్మణ్య సినిమా టెక్నికల్‌గా ఉన్నతంగా ఉండబోతుంది. దీనికి టాప్ నాచ్ టెక్నీషియన్స్ పని చేస్తున్నారు. కెజిఎఫ్, సాలర్ ఫేమ్ రవి బస్రూర్ సంగీతం అందిస్తుండగా, విఘ్నేష్ రాజ్ సినిమాటోగ్రాఫర్. విజయ్‌కుమార్ ఎడిటర్. సప్తసాగరదాచే అండ్ చార్లీ 777 ఫేమ్ ఉల్లాస్ హైదూర్ ఈ చిత్రానికి ప్రొడక్షన్ డిజైనర్. పాన్ ఇండియా మూవీ సుబ్రహ్మణ్య తెలుగు, కన్నడ, తమిళం, మలయాళం, హిందీ భాషల్లో విడుదల కానుంది.



# 'ఎఆర్ఎమ్' అందరికీ కనెక్ట్ అయ్యే సినిమా

స్టార్ హీరో టోవినో థామస్ మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా పాంటసీ ప్రాజెక్ట్ 'ఎఆర్ఎమ్'తో ప్రేక్షకులను ఎంటర్ టైన్ చేయడానికి సిద్ధంగా వున్నారు. టోవినో థామస్ 50మైల్‌స్టోన్ మూవీగా వస్తున్న ఈ చిత్రంలో కృతిశెట్టి, ఐశ్వర్య రాజేష్, సురభి లక్ష్మి హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. డెబ్యుటెంట్ జితిన్ లాల్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని డాక్టర్ జకారియా థామస్‌తో కలిసి మ్యాజిక్‌ఫ్రేమ్స్, యుజిఎమ్ మోషన్ పిక్చర్స్ బ్యానర్లపై లిస్టిన్ స్టీఫెన్ నిర్మించారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్‌కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఈ చిత్రాన్ని తెలుగులో మైత్రీ మూవీ మేకర్స్ డిస్ట్రిబ్యూటర్స్ గ్రాండ్‌గా విడుదల చేస్తున్నారు. 'ఎఆర్ఎమ్' సెప్టెంబర్ 12న విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరో టోవినో థామస్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు.

**ఇది మీ 50 మైల్‌స్టోన్ మూవీ .. ఈ ప్రాజెక్ట్ ఎలా మొదలైంది?**

స్మాల్ యాక్టర్ కెరీర్ ప్రారంభించాను. సపోర్టింగ్, కామెడీ విలన్ రోల్స్ చేశాను. 2016 నుంచి లీడ్ రోల్స్ చేస్తున్నాను. యాక్టర్ కావాలనేది నా డ్రీం. ఇప్పుడా డ్రీంలో జీవిస్తున్నాను. ఇందులో మూడు పాత్రలు ఇష్టమై అయితే దొంగగా కనిపించే మణి పాత్ర కొంచెం ఎక్కువ ఇష్టం. చాలా పాషనేటింగ్ క్యారెక్టర్ అది తను చాలా కాన్ఫిడెన్స్‌గల దొంగ ఆడియన్స్ ఆ క్యారెక్టర్‌ని చాలా ఎంజాయ్ చేస్తారు.

**మీరు ఆరు నెలల్లో కళరి ఫైట్ నేర్చుకున్నారా?**

ఆరునెలల్లో కళరి నేర్చుకోవడం అనేది పెద్ద మాట. ఆరు నెలలు కళరి ఫైట్ ప్రాక్టీస్ చేశాను. కొన్ని బేసిక్స్‌పై అవగాహన వచ్చింది.

**ఇంత పెద్ద స్కేల్‌వున్న సినిమాకి డెబ్యుటెంట్ డైరెక్టర్‌పై నమ్మకం వుంచడం గురించి?**

జితిన్ లాల్‌తో నాకు ఎనిమిదేళ్ళుగా జర్నీ వుంది. తను చెప్పిన స్క్రిప్ట్ అద్భుతంగా వుంది. నా కెరీర్‌లో 80 శాతం సినిమాలు కొత్తదర్శకులతోనే చేశాను. పరస్పర నమ్మకంతోనే ఇది సాధ్యపడుతుంది.

**ఎఆర్ఎమ్‌లో ఎదురుకున్న ఛాలెంజింగ్ ఏమిటి?**

సినిమా చూసినప్పుడు మీకు అర్థమౌతుంది. ఇందులో చాలా ఫైట్స్ సీక్వెన్స్‌లు వున్నాయి. క్యారెక్టర్ స్విచస్ వుంటాయి. మేకప్‌కే చాలా సమయం పట్టేసేది. చాలా లోకేషన్స్‌లో షూట్ చేశాం. క్యారెక్టర్‌కోసంచాలాప్రిపేర్ అయ్యాను. నోట్స్ రాసుకున్నాను. అవన్నీ హెల్ప్ అయ్యాయి.

**కృతిశెట్టి క్యారెక్టర్ ఎలా వుండబోతోంది?**

ట్రైలర్‌లో మూడు డిఫరెంట్ లవ్‌స్టోరీస్ కనిపించాయి. ఈ ప్రేమకథల్లో కృతిశెట్టి, ఐశ్వర్య రాజేష్, సురభి లక్ష్మి అద్భుతంగా నటించారు.

**త్రీడీ రిలీజ్ చేయడం గురించి?**

ఈ సినిమాకి ఇమాజినరీ ఫిక్షనల్ వరల్డ్‌ని క్రియేట్ చేశాం. అందరినీ కకథలో లీనం చేయడం కోసం త్రీడీ చాలా హెల్ప్ అవుతుంది. ఇంగ్లీష్ స్పానిస్ భాషల్లోనకూడా విడుదల చేస్తున్నాం. దాదాపు ముప్ఫై భాషల్లో సబ్ టైటిల్స్ వేస్తున్నాం. యూనివర్శల్‌గా కనెక్ట్ అయ్యే సినిమా.

**ఎఆర్ఎమ్ టైటిల్ గురించి?**




ఎఆర్ఎమ్ .. 'అజాయంతే రండం మోషణం'. అజయన్ రెండో దొంగతనం అని దీని అర్థం. మిగతాభాషల వారికి ఈ పేరు పలకడం కాస్తా కష్టం.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎంపి డికె అరుణ

# వక్ఫ్‌బోర్డు సవరణ బిల్లుపై తప్పుడు ప్రచారాలు వద్దు

ముస్లింల భూములు, ఖబ్రస్తాన్‌లు లాక్కుంటారన్నది అవాస్తవం

కొందరు కావాలనే తప్పుడు ప్రచారం

మీడియా సమావేశంలో మహబూబ్‌నగర్ ఎంపి డికె అరుణ

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** వక్ఫ్ బోర్డులో సవరణలపై అభిప్రాయాలు తెలుసుకునేందుకే జాయింట్ పార్లమెంటరీ కమిటీ ఏర్పాటు చేసిందని, కానీ కొందరు కావాలనే కేంద్రంపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) సభ్యురాలు, మహబూబ్‌నగర్ ఎంపి డికె అరుణ అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. కమిటీ అందరి అభిప్రాయాలు తీసుకుంటుందని, కానీ ముస్లింల భూములు, ఖబ్రస్తాన్‌లు లాక్కుంటారని అన్నది అబద్ధమన్నారు. వక్ఫ్ బోర్డు లక్ష్యం నెరవేర్చేందుకే జెపిసి కమిటీ పనిచేస్తుందన్నారు. కొందరు మతంరంగు పులుముతూ తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, ఈ విషయంలో ఎవరైనా జేపీసీ ముందు వాదనలు వినిపించవచ్చని తెలిపారు. తెలంగాణ వక్ఫ్ బోర్డు పరిధిలో 80వేల ఎకరాల వ్యవసాయ భూమి ఉందని, బాధితులు వచ్చి తమకు వినతులు అందజేస్తున్నారని వివరించారు. ఇది మతపరమైన అంశం కాదని, వక్ఫ్ బోర్డు వల్ల ఏ ముస్లిం లాభపడ్డారో చెప్పాలన్నారు. తాము పొజిషన్‌లో ఉన్నా ప్రభుత్వం తరఫున ఏ సాయం అందడంలేదని ముస్లిమ్‌లే చెబుతున్నారని వెల్లడించారు. త్వరలోనే ప్రకాశ్‌స్వామి తెలంగాణలోని బాధితులందరు తమ వాదనలు వినిపించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చింతల రాంచంద్రారెడ్డి, పార్టీ జిల్లాధ్యక్షుడు పి.శ్రీనివాస్‌రెడ్డి, సాహితిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పత్తి కొనుగోళ్లకు ముందే సిద్ధం కండి

వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**హైదరాబాద్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** ప్రస్తుత వానాకాలం పత్తి సాగుకు సంబంధించి కొనుగోలు కేంద్రాలను సకాలంలో రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు సూచించారు. ఈ మేరకు పత్తి కొనుగోళ్ల కేంద్రాల ఏర్పాట్లపై సోమవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ పత్తి కొనుగోలు కేంద్రాలు, జిన్నింగ్ మిల్లులను పంట దిగుబడికి సంబంధించి మార్కెటింగ్ సీజనుకు ముందే అవసరమైన చర్యలు తీసుకుని వాటిని సిద్ధం చేసుకోవాలన్నారు. ప్రధానంగా పత్తి కొనుగోళ్ల విషయంలో సంబంధిత కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులకు కనీస మద్దతు ధరకు మించి జరగాలని చెప్పారు. రైతుల ప్రయోజనాలకు భంగం కలుగకుండా అవసరమైన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. పత్తి కొనుగోళ్లలో ఎదురయ్యే సమస్యలకు సంబంధించిన పరిష్కారం తీసుకునే విధంగా తమ ప్రభుత్వం ముందుంటుందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సిసిఐ సిఎండి లలిత్ కుమార్ గుప్తా, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్‌రావు, డైరెక్టర్ గోపి, మార్కెటింగ్ డైరెక్టర్ ఉదయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## భారీగా పడిపోయిన విద్యుత్ డిమాండ్

ఐదు వేల మెగావాట్లకు తగ్గిన వినియోగం

**హైదరాబాద్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలో గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలతో విద్యుత్ వినియోగం భారీగా పడిపోయింది. గత నెలాఖరు వరకు భారీగా విద్యుత్ డిమాండ్ ఉండగా, గత పది రోజులుగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రోజుకు దాదాపు 5 వేల మెగావాట్ల వరకూ వినియోగం తగ్గిపోయింది. తెలంగాణ ట్రాన్స్‌కో అధికారిక సమాచారం ప్రకారం ఆగస్టు 29వ తేదీన రాష్ట్రంలో 15573 మెగావాట్ల (304.893 మిలియన్ యూనిట్లు) మేర విద్యుత్ వినియోగం జరిగింది. ఇప్పుడది 9543 మెగావాట్ల (190.589 మిలియన్ యూనిట్ల)కు పడిపోయింది. ఇక గత నెల 30వ తేదీన 13360 మెగావాట్లు (268.306 మిలియన్ యూనిట్లు), 31వ తేదీన 11267 మెగావాట్లు (223.178 మిలియన్ యూనిట్లు), ఈ నెల 1వ తేదీన 7401 మెగావాట్లు (158.276 మిలియన్ యూనిట్లు), 2న 8361 మెగావాట్లు (174.294 మిలియన్ యూనిట్లు), 3న 8848 మెగావాట్లు (182.212 మిలియన్ యూనిట్లు), 4న 9128 మెగావాట్లు (187.914 మిలియన్ యూనిట్లు), 5న 9645 మెగావాట్లు (197.595 మిలియన్ యూనిట్లు), 6న 10321 మెగావాట్లు (208.911 మిలియన్ యూనిట్లు), 7వ తేదీన 9902 మెగావాట్లు (196.874 మిలియన్ యూనిట్లు), 8వ తేదీన 9543 మెగావాట్లు (190.589 మిలియన్ యూనిట్ల)కు తగ్గిపోయింది. దీంతో విద్యుత్ పంపిణీ సంస్థలకు బయట మార్కెట్లో విద్యుత్ కొనుగోళ్ల భారం తగ్గినట్లయింది.

## కార్పొరేషన్లుగా బిసి ఫెడరేషన్లు

**హైదరాబాద్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** తెలంగాణలోని వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ పరిధిలోని ఫెడరేషన్లను కార్పొరేషన్లుగా మార్చాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ప్రస్తుతం ఉన్న బిసి సంక్షేమ శాఖ పరిధిలో ఉన్న 16 ఫెడరేషన్లు ఉండగా, అవన్నీ ప్రభుత్వ నిర్ణయంతో కార్పొరేషన్లుగా రూపాంతరం చెందనున్నాయి. ఈ మేరకు దీనికి సంబంధించి వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారులు తాజాగా ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించారు. కాగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇటీవల కొత్తగా యాదవ కుర్మ, మున్నూరు కాపు, పద్మశాలి, ముదిరాజ్, పెరిక, లింగాయత్, మేర, గంగపుత్ర కార్పొరేషన్లను ఏర్పాటు చేసింది. అదే విధంగా గత బిఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలోని రజక, నాయీ బ్రాహ్మణ, వడ్డెర, ఉప్పర, వాల్మీకి బోయ, కృష్ణ బలిజ, భట్రాజు, కుమ్మరి ఫెడరేషన్లను ఏర్పాటు చేసింది. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కార్పొరేషన్లతో పాటు, గత ప్రభుత్వ హయాంలో ఏర్పాటైన ఫెడరేషన్లను కూడా కలిపి అన్నింటిని కార్పొరేషన్లుగా మార్చాలని అధికారులు ప్రతిపాదించినట్లు బిసి సంక్షేమ శాఖ అధికారవర్గాల ద్వారా తెలియవచ్చింది.

## దత్తత కోసం 34 వేల దరఖాస్తులు

రాష్ట్రంలో 1,500 అప్లికేషన్లు

**హైదరాబాద్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** పిల్లలు లేని వారు దత్తత తీసుకునేందుకు పలువురు ఆసక్తి చూపుతున్నా వారికి ఎదురు చూపులే మిగులుతున్నాయి. పిల్లలను దత్తత తీసుకునేందుకు దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుండి 34 వేల దరఖాస్తులు చేసుకున్నారు. ఇందులో తెలంగాణ నుండి సుమారు 1,500 వరకూ దరఖాస్తులు వచ్చాయి. దరఖాస్తు చేసుకుని మూడు, నాలుగేళ్లు అవుతుండగా, తమ సీరియల్ కోసం పలువురు జంటలు ఎదురు చూస్తున్నాయి. అయితే దేశంలోని శిశు గృహాల్లో 2,400 మంది చిన్నారులే అందుబాటులో ఉన్నట్లు కేంద్ర మహిళా, శిశు సంక్షేమ మంత్రిత్వ శాఖ అధికార వర్గాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో దత్తత కోసం దరఖాస్తుదారులు సంతానం కలగని దంపతులు సంతాన సాఫల్య కేంద్రాల వైపు వెళుతుండగా, మరికొందరు దత్తత కోసం దరఖాస్తు చేసుకుని ఏళ్ల తరబడి పిల్లల కోసం ఎదురు చూస్తున్నారు. కాగా గతంలో కేంద్ర శిశు సంక్షేమ మంత్రిత్వ శాఖ అక్రమ దత్తత తీసుకోవడాన్ని అరికట్టడంతో పాటు, ఈ ప్రక్రియను చట్ట బద్ధంగా చేసేందుకు కేంద్రం సెంట్రల్ అడాప్షన్ రిసోర్స్ అథారిటీని ఏర్పాటు చేసింది. పిల్లలను దత్తత చేసుకోవాలనుకునే వారు ఆన్ లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుంది. అంతే కాకుండా రిజిస్ట్రేషన్ సమయంలో తమకు సంబంధించిన ఆరోగ్య, ఆర్థిక అంశాల పూర్తి వివరాలు జత చేయాల్సి ఉంటుంది.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో స్పెషాలిటీ వైద్యసేవలు

## త్వరలో కసరత్తు పూర్తి, ప్రయోగాత్మకంగా కొన్ని పిహెచ్‌సిలలో..

**హైదరాబాద్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త :** తెలంగాణలో గ్రామీణ ప్రాంతాలలో వైద్య సేవలను బలోపేతం చేసే దిశగా వైద్య, ఆరోగ్య శాఖ కసరత్తు చేస్తోంది. ఇందులో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (పీహెచ్‌సి)లలో స్పెషాలిటీ వైద్య సేవలను అందుబాటులోనికి తీసుకురావాలని నిర్ణయించింది. గ్రామీణ ప్రాంతాల ప్రజలు స్పెషాలిటీ వైద్యం కావాలంటే ప్రజలు దగ్గరలోని పట్టణాలకు రావాల్సిందే. దీంతో ప్రజలు వైద్యం కోసం వ్యయ ప్రయాసలు పడాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో ప్రజలపై భారాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం ముందుగా గైనకాలజీ, పీడియాట్రిక్స్, జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, ఆప్తమాలజీ, డెంటల్, ఆర్థోపెడిక్స్, పల్మనరీ, ఈఎన్‌టి సైకియాట్రీ సేవలను అందుబాటులోకి తీసుకురావాలని భావిస్తోంది. అయితే, పిహెచ్‌సిలలో అన్ని రోజు లు ఈసేవలు అందుబాటులో ఉండవని తెలుస్తోంది. వారంలో ఒక్కోరోజు ఒక్కోటి లేదా రెండు రకాల సర్వీసులు మాత్రమే అందుబాటులోకి తెస్తారు. ప్రతి సోమవారం గైనకాలజీ, పీడియాట్రిక్స్, మంగళవారం ఆర్థోపెడిక్స్, బుధవారం జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ వైద్యులు అందుబాటులో ఉండేలా వైద్యారోగ్య శాఖ కసరత్తు చేస్తోంది. అలాగే, ఒక పిహెచ్‌సిలో సోమవారం గైనకాలజీ, పీడియాట్రిక్స్ డాక్టర్లు ఉంటే మరో పిహెచ్‌సిలో ఎవరిని అందుబాటులో ఉంచాలన్న అంశంపై వైద్య, ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు కసరత్తు చేస్తున్నారు. పిహెచ్‌సిలకు వైద్యసేవల కోసం బోధనా స్పత్రులు, జిల్లా, ఏరియా ఆసుపత్రులు, సామాజిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న వైద్యులనే రొటేషన్ పద్ధతిలో పంపిస్తారు. పిహెచ్‌సిలకు వచ్చిన రోగులను పరిశీలించి ప్రాథమిక పరీక్షలు చేసి మందులు రాస్తారు. ఒకవేళ పిహెచ్‌సిలలో అందుబాటులో లేని పరీక్షలు చేయాల్సి వస్తే ఆ రోగిని పై ఆస్పత్రికి రిఫర్ చేస్తారు. మరికొద్ది రోజుల్లో దీనికి సంబంధించిన కసరత్తు పూర్తి చేసి ప్రయోగాత్మకంగా కొన్ని పిహెచ్‌సిలలో అమలు చేయనున్నట్లు వైద్య,ఆరోగ్య శాఖ వర్గాలు తెలిపాయి.

# పొన్నం సత్తయ్యగౌడ్ స్మారక అవార్డులకు ప్రముఖుల ఎంపిక

13న రవీంద్రభారతిలో ప్రదానం

చేయనున్న స్పీకర్ ప్రసాద్‌కుమార్

**హైదరాబాద్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త :** రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తండ్రి పొన్నం సత్తయ్య గౌడ్ స్మారక అవార్డులు 2024 కోసం ప్రముఖులను ఎంపిక చేశారు. ఈ అవార్డుల కోసం సోమవారం జ్యూరీ కమిటీ సమావేశమైంది. కమిటీ కన్వీనర్ పొన్నం రవిచంద్ర అధ్యక్షతన జరిగిన సమావేశంలో సీనియర్ పాత్రికేయులు, మాజీ కేంద్ర సమాచార శాఖ కమిషనర్ మాడభూషి శ్రీధర్, సీనియర్ జర్నలిస్టు దిలీప్ రెడ్డి, రాష్ట్ర భాష సాంస్కృతిక శాఖ సంచాలకుడు మామిడి హరికృష్ణ, రచయిత్రి ఐనంపూడి శ్రీలక్ష్మి పాల్గొన్నారు. ప్రతీ ఏడాది పొన్నం సత్తయ్య గౌడ్ స్మారక అవార్డు ఇస్తున్న మాదిరిగానే ఈ ఏడాది కూడా అవార్డు కోసం పలువురు రచయితలు, కళాకారుల పేర్లను పరిశీలించింది.

ఫైనల్‌గా రచయితల విభాగంలో సీనీ గేయ రచయిత, ఆస్కార్ అవార్డు గ్రహీత చంద్రబోస్, కళాకారుల విభాగంలో బలగం ఫేం కొమురమ్మ మొగిలయ్యలను అవార్డు గ్రహీతలుగా ఎంపిక చేశారు. ఎంపిక చేసిన పేర్లతో కూడిన పత్రాన్ని కమిటీ సభ్యులు మంత్రి పొన్నం ప్రభాకర్‌కు అందజేశారు. అవార్డు గ్రహీతలను రూ.51 వేల నగదుతో పాటు మెమెంటోతో సత్కరిస్తామని కమిటీ కన్వీనర్ పొన్నం రవిచంద్ర తెలిపారు. కాగా, ఈనెల 13న పొన్నం సత్తయ్య గౌడ్ 13వ వర్ధంతి సందర్భంగా రవీంద్రభారతిలో నిర్వహించే అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, విశిష్ట అతిథులుగా ఎక్సైజ్, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొననున్నారు.

# వీరమాత చిట్యాల ఐలమ్మకు సిఎం రేవంత్‌రెడ్డి నివాళులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 9:** తెలంగాణ తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత చిట్యాల ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆ యోధురాలికి నివాళులు ప్రకటించారు. తెలంగాణ సాయుధ పోరాట కాలంలో చిట్యాల ఐలమ్మ కనబరిచిన ధైర్య సాహసాలను ముఖ్యమంత్రి స్మరించుకున్నారు. తన భూమి కోసం,ఆధిపత్య వర్గాల భూ ఆక్రమణకు వ్యతిరేకంగా పోరాడి అణగారిన వర్గాలకు మద్దతుగా ఐలమ్మ నిలిచారని గుర్తు చేసుకున్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో పాలుపంచుకుని మహిళలను ఐక్యం చేసిన స్ఫూర్తి ప్రదాత చాకలి ఐలమ్మ అని ముఖ్యమంత్రి కీర్తించారు. స్వాతంత్ర్య సమరయోధురాలు చాకలి ఐలమ్మ ప్రేరణతో అనేక మంది మహిళలు ఆనాటి భూ పోరాటానికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చారని సిఎం అన్నారు. ఐలమ్మ బహుజన చైతన్యానికి,మహిళా శక్తికి ప్రతీక అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కొనియాడారు.

## సిఎం సహాయనిధికి సైయాజెన్ గ్రూప్ కంపెనీ రూ.కోటి విరాళం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 9:** తెలంగాణ ముఖ్యమంత్రి సహాయనిధికి సైయాజెన్ గ్రూప్ కంపెనీ రూ.కోటీ విరాళం ప్రకటించింది. జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి గ్రూప్ కంపెనీ ప్రతినిధులు చెక్‌ను అందజేశారు.

# ప్రతిభావంతులు ఉన్నప్పుడే గౌరవించాలి

సినీనటుడు డా. తనికెళ్ల భరణి



ఛాయ్ విత్ చెంగల్వల పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న సినీనటుడు తనికెళ్ల భరణి, ఓలేటి, విజయలక్ష్మి, కామేశ్వరి సరస్వతి తదితరులు

**హైదరాబాద్ (రవీంద్రభారతి), సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** ప్రతిభావంతులు వారు బతికుండగానే అనుకున్నంతగా గౌరవించాలి, పురస్కారాలు అందించాలి కానీ నడవలేని దుస్థితిలోనో లేకపోతే మరణానంతరం వారికి పద్మ పురస్కారా లిచ్చినా దండగ అని ప్రముఖ నటుడు, రచయిత దర్శకుడు డా. తనికెళ్ళభరణి అన్నారు. తెలంగాణ భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో లేకిని రచయిత్రుల వేదిక, సరసిజ థియేగర్ ఫర్ ఉమెన్ సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్ర భారతి లోని సమావేశ మందిరంలో శ్రీసంజయ్ వ్యాఘ్ర సమర్పణలో అత్తలూరి విజయలక్ష్మి సభాధ్యక్షతన జరిగిన పుస్తకావిష్కరణకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన డా. తనికెళ్ల భరణి, విశిష్ట అతిథులు డా. మామిడి హరికృష్ణ, డా. ఓలేటి పార్వతీశం, సరస్వతి తదితరులతో కలిసి చెంగల్వ కామేశ్వరి రచించిన ఛాయ్ విత్ చెంగల్వల పుస్తకాన్ని ఆవిష్కరించి జీవిత భాగస్వామి దూరమైనా నైరా శ్యాన్ని విడనాడి రచనలు కావించి జనజీవన స్రవంతిలోకి రావడం అసాధారణ మన్నారు. అనంతరం సందరీ నాగమణి, గౌరీలక్ష్మి, ఉమా కల్వకోటలు పుస్తక సమీక్ష కావించారు.

## బిసి కమిషన్ చైర్మన్, కార్యవర్గాన్ని అభినందించిన రాష్ట్ర గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ

**హైదరాబాద్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** నూతనంగా బిసి కమిషన్ చైర్మన్ నిరంజన్, సభ్యులు బాలక్ష్మిగౌడ్, రాయపోలు జయప్రకాష్, సురేందర్ కార్య వర్గం సోమవారం పదవీభాధ్యతలను స్వీకరించిన సందర్భంగా జాతీయ బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్, రాష్ట్ర కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బాలగోని బాల్‌రాజ్‌గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ యెలికట్టి విజయ్‌కుమార్‌గౌడ్, మణ మంజరి తదితరులు కమిటీని కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిసి కమిషన్ చట్టబద్ధత కలిగి రాష్ట్రంలో 2 కోట్ల బిసి జనాభా కలిగిన వారికి అన్నిరంగాల్లో జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ ఉండాల్సిన అవసరం ఉందన్నారు.

## ఫ్యాన్‌కు ఉరేసుకొని బాలిక ఆత్మహత్య

**హైదరాబాద్ (గచ్చిబౌలి), సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** పాలిటెక్నిక్ కోర్సు చదువుతున్న ఓ బాలిక తాను ఉంటున్న ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ ఘటన వివరాలు పోలీ సుల కథనం ప్రకారం.. మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన దేవరపాగ పద్మ భర్త చనిపోవడంతో బతుకుదెరువు కోసం నగరానికి వలసవచ్చి కుమార్తె (17)తో కలిసి కొండాపూర్ మజీద్‌బండలో నివాసం ఉంటున్నది. పద్మ స్థానికంగా ఇళ్లలో పనిచేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తుండగా, కుమార్తె పటాన్ చెరు లోని ఎల్లంకి కాలేజీలో పాలిటెక్నిక్ కోర్సు చదువుతున్నది. కాగా కుమార్తెకు కొన్నిరోజుల క్రితం కామెర్లు రావడంతో ఇంట్లోనే ఉంటుంది. కాగా సోమవారం ఉదయం ఆరు గంటలకు పద్మ ఇళ్లలో పనిచేసేందుకు వెళ్లి ఓ గంట తర్వాత ఇంటికి వచ్చేసరికి కుమార్తె సీలింగ్ ఫ్యాన్‌కు చున్నీతో ఉరివేసుకున్న స్థితిలో కనిపించింది. తమకు అందిన సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలికి చేరుకొని మ ృతదేహాన్ని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. తల్లి పద్మ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేపట్టారు.

# విద్యుత్ శాఖలో టిజి, ఎపి పంచాయితీ

కీలకమైన సిఇఐజి

పోస్టుకు ఆంధ్ర అధికారి!

**హైదరాబాద్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త :** తెలంగాణ విద్యుత్ శాఖలో టిజి, ఎపి అధికారుల మధ్య పంచాయితీ రాజుకుంది. రాష్ట్రం విభజన జరిగి ప్రత్యేక తెలంగాణ ఏర్పడినా ఆంధ్రా అధికారుల పెత్తనం మాత్రం తగ్గడం లేదు. ఈవిధంగానే రవాణా తదితర శాఖలతో పాటు, ప్రధానమైన విద్యుత్ శాఖలో ఇప్పటికీ ఎపి అధికారులకు కీలక పదవులు కట్టబెట్టడం వివాదాస్పదమవుతోంది. తెలంగాణ విద్యుత్ శాఖలో కీలకమైన విద్యుత్ ప్రధాన తనిఖీ అధికారి (సీఈఐజీ) పోస్టును ఇదే రాష్ట్రానికి చెందిన అధికారితో భర్తీ చేయాల్సి ఉండగా, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారిని నియమించే ప్రయత్నాలు జరుగుతుండడం వివాదాస్పదమైంది.

విద్యుత్ శాఖలో 10 కిలో వాట్ల విద్యుత్ సామర్థ్యానికి మించిన వినియోగానికి సీఈఐజీ అప్రూవల్ తప్పనిసరి. దానికి సంబంధించిన దరఖాస్తు, ధృవపత్రాల నుండి ఇన్‌స్పెక్షన్ వరకూ ప్రతీ అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలన, తనఖీ చేసిన తదుపరే సర్టిఫికెట్ ఇస్తారు. అటువంటి ప్రాధాన్యత కలిగిన ఈ పదవిలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారిని నియమిం చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వాస్తవానికి సీఈఐజీగా పనిచేసిన ఆంధ్ర అధికారి అగస్టు 31తో వదవీ విరమణ చేశారు. దీంతో ప్రాధాన్యత కలిగిన పోస్టు ఖాళీగా ఉంది.

అయితే ఈ పోస్టులో తెలంగాణకు ప్రాతినిధ్యం ఇవ్వకుండా ఆంధ్రా వారికి ఇస్తున్నారనే స్థానిక అధికారులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. తమ రాష్ట్రం వారికే ఈ పదవిలో నియమించాలని తెలంగాణ విద్యుత్ అధికారులు పట్టుపబడుతుండగా, తమకే ఇవ్వాలని రాష్ట్రంలో పనిచేస్తున్న ఆధికారులు రాష్ట్ర సర్కార్‌కు సిఫారసు చేయడం వివాదాస్పదమైంది.

# అధిష్ఠానం హామీ వల్లే కాంగ్రెస్ వైపు కదిలిన బిసిలు

42 శాతం రిజర్వేషన్ల సాధనకు సమష్టిగా కృషి చేద్దాం

రౌండ్‌టేబుల్ సమావేశంలో వివిధ బిసి, కులసంఘాల నేతలు



సమావేశంలో అభివాదం చేస్తున్న నరేందర్‌గౌడ్, ఎమ్మెల్సీ కోదండరాం, ఎంపి ఆర్.కృష్ణయ్య, జాజుల శ్రీనివాస్‌గౌడ్, గుజ్జ కృష్ణ తదితరులు

**హైదరాబాద్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** గత ఎన్నికల్లో కాంగ్రెస్ అధినాయత్వం ఇచ్చిన హామీ వల్లే రాష్ట్రంలోని బిసి కాంగ్రెస్‌వైపు నడిచారని ఆ పార్టీ బిసిల నమ్మకాన్ని చొరగొనాలంటే ఇచ్చిన హామీలను వెంటనే అమలుచేయాలని వివిధ సంఘాల నాయకులు సిఎం రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమ వారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్ రాష్ట్ర బిసి జనసమితి అధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు. దీనికి ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య, బిసిసంక్షేమసంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్, టిజెస్ ఉపాధ్యక్షులు పిఎల్ విశ్వేశ్వర్‌రావు, మేకపోతుల నరేందర్‌గౌడ్ తదితరులు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా కోదండ రాం మాట్లాడుతూ సంస్థల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించుకునేందుకు సమష్టిగా కృషి చేద్దామని అన్నారు. బిసి రిజర్వే షన్లకు కట్టుబడి ఉన్నా మని కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయత్వం హామీ ఇవ్వడంతోనే బిసి లంతా రాష్ట్రంలో కాంగ్రెస్ వెంట నడిచారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు జరగ బోతున్న తరు ణంలో రిజర్వేషన్ల అం శంపై తీవ్రస్థాయిలో చర్చ జరుగుతుందని.. ప్రభు త్వం ప్రజాస్వామిక విలు వలు అమలు చేస్తుందన్న నమ్మకం తమకు ఉందని కోదండరాం పేర్కొన్నారు. ఎంపి. ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ రాహుల్ గాంధీ కులగణన అంశాన్ని ఎత్తుకోవడం సాంఘిక విప్లవానికి నాంది అన్నారు. జాజుల శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ కలగణన ప్రభావంతో 240 బిజెపి 240 సీట్లకు పడిపోయిందని తెలిపారు. బిసిలను విస్మరిస్తే గద్దె దిగే రోజులకు కూడా వస్తాయని అన్నారు.



సర్టిఫికెట్లను అందుకున్న ఉద్యోగులతో దమరైల్వే జిఎం అరుణ్‌కుమార్ జైన్

## దెబ్బతిన్న ట్రాక్‌లను గుర్తించిన ఆరుగురు రైల్వే ఉద్యోగులకు సత్కారం

**హైదరాబాద్ (తార్నాక), సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** ఇటీవల కురిసిన భారీ వర్షాల సమయంలో దెబ్బతిన్న ట్రాక్‌లను సకాలంలో గుర్తించి దీని ద్వార పెద్ద ప్రమాదాన్ని నివారించడానికి కృషి చేసిన ఆరుగురు రైల్వే ఉద్యోగులను సోమవారం సికిందరాబాద్ రైల్ నిలయంలో జీఎం అరుణ్‌కుమార్ జైన్ వారికి సర్టిఫికెట్ ఆఫ్ మెరిట్ అవార్డును అందజేశారు.

దెబ్బతిన్న ట్రాక్‌లను సకాలంలో గుర్తించడం ద్వారా రైలు కార్యకలాపాలతో భద్రతకు అనుగుణంగా తమ విధునలు నిర్వరిస్తూ సంపూర్ణ అంకితభావం, అప్రమత్తతతో విధులను నిర్వర్తించిన ట్రాక్ మ్యాన్ నెక్కొండ జి. మోహన్,ట్రాక్ మ్యాన్ మహబూబ్‌నగర్ బి.జగదీష్,మరో ట్రాక్ మెన్ కె.కృష్ణ, బ్రిడ్జిమ్యాన్ మహబూ బాబాద్ జైల్ సింగ్, జెఈ,పీవే బహబూబాబాద్ వి.సైదానాయక్, బహబు బాబాద్ ఈపిడబ్ల్యూ పి.రాజమౌళి తధితరులకు సర్టిఫికెట్ ఆఫ్ మెరిట్‌లను జీఎం ప్రధానం చేశారు. బుక్‌లెట్ విడుదల సందర్భంగా జీఎం ఉద్యో గులకు సర్టిఫికెట్లను పంపిణీ చేసి అభినందించారు.

## ఆగివున్న లారీని ఢీకొని ఇద్దరు మృతి

**షాద్‌నగర్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** రోడ్డుపక్క ఆగివున్న లారీని ఢీకొని ఇద్దరు మృతి చెందిన ఘటన సోమవారం ఫరూఖ్‌నగర్ మండలపరిధిలో చోటు చేసు కుంది. పోలీసుల కథనం ప్రకారం.. కొందుర్గు మండల పరిధిలోని పులుసు మామిడి గ్రామానికి చెందిన రెడ్డిశేఖర్ (26), రేగడి చిల్కమర్రికి చెందిన చాకలి కరుణాకర్ (20) ప్రైవేటు డ్రైవర్లు. రోజుమాదిరిగానే పని ముగించుకొని ఇంటికి వెళ్లేందుకు ఆదివారం రాత్రి షాద్‌నగర్ బస్టాండ్‌కు చేరుకున్నారు. అప్పటికే చివరి బస్సు వెళ్లిపోవడంతో కరుణాకర్ తమ బంధువుల వద్ద ద్విచక్రవాహాన్ని తీసుకొని రెడ్డిశేఖర్‌తో పాటు గ్రామానికి బయల్దేరాడు. మార్గమధ్యంలో మద్యం తాగాక ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ఎలికట్ల శివారులో ఆగివున్న లారీని వెనక నుండి వేగంగా ఢీకొట్టారు. ఈ ఘటనలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. కరుణాకర్ తండ్రి కృష్ణయ్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ రాంచందర్ తెలిపారు.

## లడఖ్ విద్యుత్ మౌలికవసతుల అభివృద్ధికి

# ఎస్ఎల్‌డిసి, ఆర్ఇఎంసి కీలకం

ఉత్తరాదితో లడఖ్ అనుసంధానం

ఆప్టికల్ గ్రౌండ్ వైర్ ఆధారంగా

అధునాతన కమ్యూనికేషన్

సిస్టమ్ అనుసంధానం

లడక్ లెఫ్టినెంట్ గవర్నర్ బ్రిగేడ్ బిడి మిశ్రా



**హైదరాబాద్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త :** లడక్‌లో విద్యుత్ మౌలిక వసతుల అభి వృద్ధికి స్టేట్ లోడ్ డెస్పాచ్ సెంటర్, సాంప్రదాయేతర ఇంధన మాటిటరింగ్ సెంటర్ కీలకంగా మారుతుందని లడక్ లెఫ్టనెంట్ గవర్నర్ లెఫ్టనెంట్ గవర్నర్ బ్రిగేడ్ బిడిమిశ్రా అన్నారు. సోమవారం లడక్ లెఫ్టనెంట్ గవర్నరర్ లేహ్‌లో స్టేట్ లోడ్ డెస్పాచ్ సెంటర్, రెన్యూవబుల్ ఎనర్జీ మానిటరింగ్ సెంటర్ కి శంకుస్థాపన చేశారు. పవర్ డిపార్టుమెంట్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన కార్యక్రమంలో లడక్ కౌన్సిలర్ సిఇవో అడ్వకేట్ తాషి గ్యాల్సన్, లడక్ లెఫ్టినెంట్ గవర్నర్ సలహాదారు ఐఎఎస్ అధికారి డా.పవన్‌కోత్వాల్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ ఇండియా లిమిటెడ్ సిఎండి ఆర్‌ఎ త్యాగి, నవీన్ శ్రీవాత్సవ, రామ్ నరేష్ తివారి, చేతన్ బన్సీలాల్ కంకారియా డైరెక్టర్లు, ఇడి జిల్లా పరిపాలన పవర్‌డెవలప్‌మెంట్ ప్రతినిధులు వినరకమర్‌సింగ్‌భాల్ ఎస్‌హెచ్ డామన్‌యాదవ్, రాజేవ్‌కుమరాన పాల్గొన్నారు. లడక్‌లో సాంప్రదాయ, సాంప్రదాయ విద్యుత్ ఉత్పాదనను పెంచడానికి కొత్త స్టేట్ లోడ్ డిస్పాచ్ కంటోల్ సెంటర్ ఒక మైలురాయిగా మారుతుందని ఈ సందర్బంగా లెఫ్టనెంట్ గవర్నర్ బిడిమిశ్రా అన్నారు.లడక్‌లో ప్రకృతి పరంగా ఎంతో సవాళ్ళు ఉన్నాయని అయినా ఇక్కడ ప్రజల జీవప్రమాణాలు మార్చి అభివృద్దిని వారు అనుభవించడానికి మారుమూల ప్రాంతాల్లో సమర్థవంతమైన విద్యుత్ నిర్వహణ చేయాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. భారత ప్రభుత్వం నిబద్ధతతో ఈ అడుగులు వేస్తున్నదని ఆయన తెలిపారు. ఎస్‌సి ఎడిఏ ఇఎంఎస్ వ్యవస్థ పవర్ గ్రిడ్ యొక్క ప్రత్యక్ష పర్యవేక్షణ నియంత్రతో అందిస్తుందని తెలిపారు, పునరుత్పాదన శక్తి నిర్వహణ కేంద్రం స్వచ్ఛమైన స్థిరమైన ఇంధన వనరులు ఏకీకరణకు మద్దతు ఇస్తుందని ఆయన తెలిపారు. 532 కి.మి (28)లింగక్ పరిధిలో ఆప్టికల్ గ్రౌండ్ వైర్ ఆధారంగా అధునాతన కమ్యూనికేషన్ సిస్టమ్ అనుసంధానమై పటిష్ట మైన సురక్షితతమైన కనెక్టివిటి నిర్ధారిస్తుందని ఆయన తెలిపారు. లడక్ పవర్ నెట్‌వర్క్ ఉత్తరాధితో అనుసంధానం చేస్తుందని రూ. 193.85 కోట్లతో ఈ ప్రాజెక్టును తీసుకొన్నారని తెలి పారు. పవర్ గ్రిడ్ 177790 సికెఎం ట్రాన్స్మిషన్ లైన్ 278 సబ్‌స్టేషన్ , 532,446 ఎంవిఏ ట్రాన్స్‌ఫార్మర్ కెపాటిసి కలిగిఉందని ఆయన తెలిపారు.

# బంగ్లా తొలి టెస్టుకు భారత్ జట్టు ఖరారు



## రోహిత్ కెప్టెన్సీలో 16 మందిని ప్రకటించిన బిసిసిఐ

**న్యూఢిల్లీ:** బంగ్లాదేశ్ టెస్టు సిరీస్‌లో తొలి మ్యాచ్ కోసం భారత్ టీమ్ ఖరారైంది. భారత్ వేదికగా ఈ నెల 19న తొలి టెస్టు ప్రారంభం కానుంది. ఈ పర్యటనలో భారత్, బంగ్లాదేశ్ మధ్య రెండు టెస్టులు, మూడు టీ20 మ్యాచ్‌లు జరుగను న్నాయి. ఈ మేరకు దీనికి సంబంధించి రోహిత్ శర్మ కెప్టెన్సీలో 16 మందితో కూడిన జట్టును భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు ప్రకటించింది. ఇక రోడ్డు ప్రమాదం తర్వాత చాలా కాలం క్రికెట్‌కు దూరంగా ఉన్న రిషబ్ పంత్, ఈ సిరీస్‌తో దాదాపు 20 నెలల అనంతరం టీమిండియా టెస్టు టీమ్‌లో రీ ఎంట్రీ ఇవ్వనున్నాడు. ప్రస్తుతం జరుగుతున్న దులీప్ ట్రోఫీలో ఇండియా-ఎ జట్టుపై రెండో ఇన్నింగ్స్‌లో టాపార్డర్ విఫలమైన సమయంలో హాఫ్ సెంచరీతో అదరగొట్టాడు. 47 బంతుల్లోనే 61 పరుగులతో సత్తా చాటాడు. అందులో 9 ఫోర్లు, 2 సిక్స్‌లుఉన్నాయి. పంత్‌తో పాటు, ధ్రువ్ జురెల్ వికెట్ కీపర్‌గా ఎంపికయ్యాడు. యంగ్ బ్యాటర్ సర్ఫరాజ్ ఖాన్‌కు కూడా ఈ జట్టులో చోటు దక్కింది. ఇక దులీప్ ట్రోఫీ-2024 తొలి మ్యాచ్‌లో అదరగొట్టిన పేసర్ యశ్ దయాల్ తొలి సారి టీమ్ ఇండియాకు ఎంపికయ్యాడు. ఈ టోర్నీలో తన ప్రదర్శనలో సెలక్టర్ల దృష్టిని ఆకర్షిం చిన దయాల్ ఈ సిరీస్‌తోనే టెస్టు క్యాప్ అందుకునే ఛాన్స్ ఉంది. మరోవైపు ఆకాశ్ దీప్ కూడా జట్టులో తన స్థానం నిలిపుకున్నాడు. ప్రస్తుతం జరుగుతున్న దులీప్ ట్రోఫీలో ఆకాశ్ తొలి మ్యాచ్‌లోనే వరుస ఇన్నింగ్స్‌ల్లో (4/60, 5/56) అదిరే ప్రదర్శన చేశాడు. కాగా బంగ్లాదేశ్ పర్యటన షెడ్యూల్ ప్రకారం తొలి టెస్టు చెన్నైలో ఈ నెల 19 నుండి 23 వరకూ, రెండో టెస్టు కాన్పూర్‌లో 27 నుండి అక్టోబరు 1వ తేదీవ వరకూ జరగనుంది. ఇక తొలి టీ20 అక్టోబరు 6న గ్వాలియర్‌లోను, రెండో టీ 20 అక్టోబరు 9న ఢిల్లీలోనూ, మూడో టీ20 అక్టోబరు 12వ తేదీన హైదరాబాద్‌లో జరగనుంది. భారత్ జట్టు : రోహిత్ శర్మ (కెప్టెన్), యశస్వీ జైస్వాల్, శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీ, కేఎల్ రాహుల్, సర్ఫరాజ్ ఖాన్, రిషబ్ పంత్ ( వికెట్ కీపర్), ధృవ్ జురెల్ (వికెట్ కీపర్), రవిచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజా, అక్షర పటేల్, కుల్దీప్ యాదవ్, మహ్మద్ సిరాజ్, ఆకాశ్ దీప్, జస్ప్రిత్ బుమ్రా, యశ్ దయాల్.




## ఇంగ్లండ్‌కు షాకిచ్చిన శ్రీలంక

### 8 వికెట్ల తేడాతో ఘన విజయం

**న్యూఢిల్లీ:** టెస్ట్ మ్యాచ్‌లో ఆతిథ్య ఇంగ్లండ్‌కు పర్యాటక శ్రీలంక ఊహించని షాకిచ్చింది. కెన్నింగ్‌స్టన్ ఓవల్ వేదికగా సోమవారం జరిగిన ఈ మ్యాచ్‌లో శ్రీలంక 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఫలితంగా మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను 1-2 తేడాతో ముగించింది. ఈ సిరీస్‌లోని తొలి టెస్ట్ మ్యాచ్‌ల్లో ఇంగ్లండ్ గెలిచింది. 219 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన శ్రీలంక పథుమ్ నిసాంక సూపర్ సెంచరీతో 127 పరుగులు, 13 ఫోర్లు, 2 సిక్సర్లతో నాటౌట్‌గా చెలరేగడంతో అద్భుత విజయం సాధించింది. నిసాంక 32 పరుగులు, 3 ఫోర్లతో నాటౌట్‌గా నిలిచిన ఏజెంలో మాథ్యూస్‌తో కలిసి శ్రీలంకు విజయతీరాలకు చేర్చాడు. లంక ఇన్నింగ్స్‌లో దిముల్ కరుణరత్నే 8 పరుగులు, కుసాల్ మెండీస్ 39 పరుగులకు ఔటయ్యారు. ఇంగ్లండ్ బౌలర్లలో క్రిస్ వోక్స్, అట్కిన్సన్ తలో వికెట్ పడగొట్టారు. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 325 పరుగులు చేసింది. ఓలీ పోప్ భారీ శతకంతో 154 పరుగులు చేసి కదం తొక్కాడు. బెన్ డకెట్ 86 పరుగులు చేసి సెంచరీ అవకాశాన్ని చేజార్చుకున్నాడు. అనంతరం శ్రీలంక తొలి ఇన్నింగ్స్‌లో 263 పరుగులకు ఆలౌట్ అయింది. నిసాంక 64 పరుగులు, ధనంజయ డిసిల్వ 69 పరుగులు, కమిందు మెండీస్ 64 పరులతో అర్థ సెంచరీలు చేసి రాణించారు. ఆ తర్వాత లంక బౌలర్లు చెలరేగిపోవడంతో ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్‌లో 156 పరుగులకే కుప్పకూలింది. లహీరు కుమార 4 వికెట్లు, విశ్వ పెర్నాండో 3 వికెట్లు, అశిత ఫెర్నాండో 2 వికెట్లు, మిలన్ రత్నాయకే ఒక వికెట్ పడగొట్టారు. ఇంగ్లండ్ ఇన్నింగ్స్ జెమీ స్మిత్ 67 పరుగులతో ఒక్కడే అర్థ సెంచరీ చేశాడు. 219 పరుగుల లక్ష్య ఛేదనలో శ్రీలంక 2 వికెట్లు కోల్పోయి విజయతీరాలకు చేరింది.

## ఒక్క బంతి పడకుండానే ముగిసిన మ్యాచ్

### వర్షంతో అఫ్ఘాన్, న్యూజిలాండ్ మధ్య తొలి మ్యాచ్ క్లోజ్

**న్యూఢిల్లీ:** అఫ్ఘాన్, న్యూజిలాండ్ మధ్య జరుగుతున్న టెస్ట్ మ్యాచ్ మొదటి రోజే ఆటంకం కలిగింది. భారత్ వేదికగా ఇరు జట్ల మధ్య తొలి మ్యాచ్ వర్షం ప్రభావం కారణంగా ఒక్క బంతి కూడా పడకుముందే ఆట ముగిసిపోయింది. ఫలితంగా మ్యాచ్‌ను ఘనంగా ఆరంభించాలనుకున్న ఇరు జట్లుకు చేదు అనుభవమే మిగిలింది. కాగా తమ దేశంలో మ్యాచ్‌కు అనుకూల పరిస్థితులు లేని నేపథ్యంలో భారత్ వేదికగా కివీస్‌తో పోటీకి అన్ని రకాలుగా అఫ్ఘాన్ సిద్ధమైంది. భారత్‌లోని గ్రేటర్ నోయిడాలోని స్పోర్ట్స్ కాంప్లెక్స్ గ్రౌండ్‌లో సోమవారం ఈ మ్యాచ్ ప్రారంభం కావాల్సి ఉంది. అయితే గత రెండు వారాలుగా నోయిడాలో భారీ వర్షాలు కురుసు న్నాయి. దీంతో అవుట్‌ఫీల్డ్ మొత్తం పూర్తిగా తడిచిపోయింది. సోమవారం కాస్త ఎండగానే ఉన్నా అవుట్ ఫీల్డ్ మాత్రం పూర్తిగా ఆరలేదు. ఇలాంటి పరిస్థితుల్లో మ్యాచ్ నిర్వహిస్తే ఫీల్డింగ్ సమయంలో ఆటగాళ్లు జారిపడే ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలో ఆటగాళ్ల భద్రత దృష్ట్యా తొలి రోజు ఆట రద్దు చేస్తున్నట్లు అంపైర్లు ప్రకటించారు. మంగళవారం నుండి నాలుగు రోజుల పాటు మ్యాచ్‌ను నిర్వహిస్తున్నట్లు వెల్లడిం చారు. అలాగే అనూహ్య పరిస్థితుల్లో తొలి రోజు ఆట రద్దైన కారణంగా మిగిలిన నాలుగు రోజులు అరగంట ఎక్కువ సేపు ఆటను కొనసాగిస్తామని పేర్కొన్నారు.

## ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీలో..

# హాకీ ఇండియా రెండో గ్రాండ్ విక్టరీ



**న్యూఢిల్లీ:** ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీలో పురుషుల హాకీ ఇండియా వరుసగా రెండో విజయం నమోదు చేసింది. సోమవారం జపాన్‌తో జరిగిన మ్యాచ్‌లో భారత్ 5-1తో గ్రాండ్ విక్టరీ కొట్టింది. అభిషేక్ 2వ నిముషంలోను, సంజయ్ 17వ నిముషంలో, ఉత్తమ్ సింగ్ 54వ నిముషంలో, సుఖ్‌జిత్ 60వ నిముషంలో గోల్స్ సాధించారు. జపాన్ నుండి కజుమస 41వ నిముషంలో ఒక్కడే ఒక గోల్ చేశాడు. మ్యాచ్‌లో పూర్తి ఆధిపత్యం చెలాయించిన భారత్ భారీ విజయం ఓదు చేసింది. మ్యాచ్‌లో భారత్ తొలి నిముషంలోనే గోల్ చేసి ప్రత్యర్థిపై ఒత్తిడి తెచ్చింది. సుఖ్‌జీత్ 1వ నిముషంలో ఫస్ట్ గోల్ సాధించాడు. తర్వాత రెండో నిముషంలో అభిషేక్ మరో గోల్ చేసి భారత్‌ను 2-0తో ముందంజలో ఉంచాడు. దీంతో జపాన్‌పై ఒత్తిడి మరింత పెరిగింది. ఇక 17వ నిముషం వద్ద పెనాల్టీ కార్నర్‌లో సంజయ్ మరో గోల్ కొట్టడం వల్ల భారత్ ఫస్ట్ హాఫ్‌లో 3-0తో లీడ్‌లోకి వెళ్లింది. ఇక సెకండ్ హాఫ్‌లోనూ అదే ఊపుతో భారత్ మరో రెండు గోల్స్ సాధించి జపాన్‌ను చిత్తుగా ఓడించింది. ఇదే టోర్నమెంట్‌లో భారత్ ఆదివారం చైనాతో జరిగిన తొలి మ్యాచ్‌లో 3-0 తేడాతో భారత్ విజయం సాధించింది. కాగా ఈ నెల 11వ తేదీన మలేషియాతో భారత్ ఢీ తలపడనుంది. ఈ మ్యాచ్‌తో రాబిన్ రౌండ్ ముగుస్తుంది. మొత్తం ఆరు జట్లలో టాప్-4లో ఉన్న టీమ్స్ సెమీ ఫైనల్‌కు అర్హత సాధిస్తాయి. టోర్నీలో భాగంగా ఈ నెల 16వ తేదీన సెమీస్, 17వ తేదీన ఫైనల్ మ్యాచ్‌లు జరగనున్నాయి. ఇక ఈ టోర్నీలో భాగంగా హై ఓల్టేజీ మ్యాచ్ ఈ నెల 14వ తేదీన భారత్‌కు, పాకిస్థాన్‌కు మధ్య జరగనుంది.

## యుఎస్ ఓపెన్ ఛాంపియన్‌గా సిన్నర్



**న్యూఢిల్లీ:** యూఎస్ ఓపెన్ పురుషుల సింగిల్స్ విజేతగా ప్రపంచ నంబర్ వన్, ఇటలీ టెన్నిస్ స్టార్ జానిక్ సిన్నర్ నిలిచాడు. న్యూయార్క్‌లోని ఆర్థర్ ఆషే స్టేడియంలో జరిగిన ఫైనల్ పోరులో అమెరికాకు చెందిన టేలర్ ఫ్రిట్జ్‌పై 6-3, 6-4, 7-5 తేడాతో సిన్నర్ విజయం సాధించాడు. దాదాదాపు రెండు గంటల పాటు సాగిన తుది పోరులో ప్రత్యర్థిని సిన్నర్ చిత్తు చేశాడు. మూడు సెట్లలోనూ పూర్తి ఆధిపత్యం సాధించిన ఈ ఇటాలియన్ స్టార్ తొలి యూఎస్ ఓపెన్ టైటిల్‌ను తన ఖాతాలో వేసుకున్నాడు. 23 ఏళ్ల సిన్నర్‌కు ఈ ఏడాదిలో ఇది రెండవ గ్రాండ్ స్లామ్ టైటిల్ కావడం విశేషం. ఈ ఏడాది ఆరంభంలో ఆస్ట్రేలియా ఓపెన్ టైటిల్‌ను గెలుచుకోగా, తాజాగా ప్రతిష్టాత్మక యూఎస్ ఓపెన్‌ను కూడా సిన్నర్ సొంతం చేసుకున్నాడు. అదే విధంగా యూఎస్ ఓపెన్ ట్రోఫీని సొంతం చేసుకున్న మొట్టమొదటి ఇటాలియన్‌గా సిన్నర్ చరిత్రకెక్కాడు. ఇప్పటి వరకూ ఏ ఇటలీ టెన్నిస్ క్రీడాకారుడు కూడా యూఎస్ ఓపెన్ టైటిల్‌ను గెలువ లేదు. ఇక ఈ ట్రోఫీని టెన్నిస్ దిగ్గజం ఆండ్రీ అగస్సీ చేతుల మీదుగా సిన్నర్ అందుకున్నాడు.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, సెప్టెంబర్ 9:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు సోమవారం లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలతో ఉదయం నష్టాల్లో ప్రారంభమైన సూచీలు, తర్వాత కోలుకున్నాయి. ఐసిఐసిఐ, ఐటిసి, హెచ్‌డిఎఫ్‌సి, హిందుస్థాన్ యూనిలీవర్, కోటక్ మహీంద్రా బ్యాంకు వంటి అధిక వెయిటేజీ కలిగిన స్టాక్స్‌లో కొనుగోళ్లు సూచీలకు దన్నుగా నిలి చాయి. మరోవైపు అమెరికాలో ఆగస్టు నెలకు సంబందించి జాబ్ డేటా నిరుత్సాహంగా ఉండడం, చైనా వృద్ధిపై ఆందోళనలు ఆసియా మార్కెట్ల నష్టాలకు కారణమయ్యాయి. సెన్సెక్స్ ఉదయం 80,973.75 పాయింట్ల వద్ద నష్టాల్లో ప్రారంభమైం ది. ఉదయం కాసేపటి వరకు నష్టాల్లో కొనసాగింది. తర్వాత లాభాల్లోకి వచ్చింది. ఇంట్రాడేలో 80,895.05-81,653.36 పాయింట్ల మధ్య కదలాడిన సూచి, చివరికి 375.61 పాయింట్ల లాభంతో 81,559.54 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 84.25 పాయిం ట్ల లాభంతో 24,936.40 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.95గా ఉంది. హిందుస్థాన్ యూని లీవర్, ఐసిఐసిఐ బ్యాంకు, ఐటిసి, కోటక్ మహీంద్రా బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. టెక్ మహీంద్రా, ఎన్‌టిపిసి, టాటా స్టీల్, టాటా మోటార్స్, పవర్ గ్రిడ్‌కార్పొరేషన్ వంటి షేర్లు నష్టాల్లోముగిసాయి. అంతర్జాతీయ విపణి లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 71.74 డాలర్ల వద్ద కొనసాగింది.




## బంగ్లాదేశ్‌కు అదానీ గ్రూప్ వార్నింగ్




**ముంబై, సెప్టెంబర్ 9:** రాజకీయ అనిశ్చితితో సతమతమవుతోన్న పొరుగుదేశం బంగ్లాదేశ్‌లో ఇంధన సంక్షోభం నానాటికీ తీవ్రమవుతోంది. ఇంధన కొరతను తీర్చుకునే క్రమంలో అప్పుల భారం తాత్కాలిక ప్రభుత్వం నెత్తిన నిప్పుల కుంపటిగా మారింది. భారత్‌కు చెందిన అదానీ గ్రూప్‌నకు ఆ దేశం దాదాపు 500 మిలియన్ డాలర్ల బకాయిలు చెల్లించాల్సి ఉంది. దీనిపై తాజాగా ఆ సంస్థ బంగ్లా ప్రభుత్వాన్ని హెచ్చరించింది. ఝార్ఖండ్‌లో అదానీ పవర్‌కు చెందిన గొడ్డా ప్లాంట్ నుంచి మొత్తం విద్యుత్ ఉత్పత్తిని బంగ్లాదేశ్‌కు సరఫరా చేసేందుకు ఒప్పందం జరిగింది. 2017లో అప్పటి ప్రధాని షేక్ హసీనా ప్రభుత్వం ఆధ్వర్యంలో బంగ్లాదేశ్ పవర్ డెవలప్‌మెంట్ బోర్డుతో అదానీ గ్రూప్ 25యేళ్లకు అగ్రిమెంట్ చేసుకుంది. ఈ ఒప్పందం కింద ప్లాంట్‌లో ఉత్పత్తి అయ్యే 1496 మెగావాట్ల విద్యుత్‌ను బంగ్లాదేశ్‌కు సరఫరా చేస్తున్నారు. బంగ్లాదేశ్ విద్యుత్ డిమాండ్‌లో ఇది 10శాతానికి సమానం. 2023 జూన్‌లో ఈ ప్లాంట్‌లో విద్యుత్ ఉత్పత్తి మొదలవగా, అప్పటి నుంచి బంగ్లాదేశ్‌కు సరఫరా చేస్తున్నాయి. ఖర్చులు, ఇతరత్రా కారణాలతో ఈ చెల్లింపులను బంగ్లాదేశ్ ప్రభుత్వం పూర్తి చేయలేక పోయింది. ఈ బకాయిలు ఇప్పుడు దాదాపు 500 మిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. దీంతో అదానీగ్రూప్ మహమ్మద్ యూనస్ నేతృత్వంలోని బంగ్లా తాత్కాలిక ప్రభుత్వా న్ని హెచ్చరించింది. ఈ పరిస్థితిని ఇలాగే కొనసాగించ లేమని పేర్కొంది. అయితే ప్రస్తుతానికి సరఫరాను నిలిపి వేయడం లేదని స్పష్టం చేసింది. తాజా రాజకీయ పరిస్థితుల కారణంగా బంగ్లాదేశ్ ఆర్థికవ్యవస్థ కుదేలైంది. దీంతో ప్రపంచ బ్యాంకు వంటి ఆర్థిక సంస్థల నుంచి యూనస్ ప్రభుత్వం సాయం కోరుతోంది.

# సెబీకి ఏథర్ ఎనర్జీ దరఖాస్తు..



**ముంబై, సెప్టెంబరు 9:** దేశీయంగా మరో ఎలక్ట్రిక్ వాహన సంస్థ పబ్లిక్ ఇష్యూకు రాబోతోంది. హీరో మోటోకార్ప్ మద్దతు కలిగిన ఎల క్ట్రిక్ టూవీలర్ సంస్థ ఏథర్ ఎనర్జీ ఐపిఒకు సిద్ధమైంది. ఈ మేరకు సెబీకి ఐపిఒ పత్రాలను సోమవారం సమ ర్పించింది. ఐపిఒలో భాగంగా రూ.3,100 కోట్ల విలు వైన తాజా షేర్లతో పాటు ప్రమోటర్లు 2.2 ఈక్విటీ షేర్లను విక్రయించనున్నారు. ఆఫర్ ఫర్ సేల్‌లో భాగంగా ప్రమోటర్లయిన తరుణ్ సంజయ్ మెహతా, స్వప్నిల్ బబన్‌లాల్ జైన్ 10 లక్షల ఈక్విటీ షేర్లను విక్రయించ నున్నారు. ప్రమోటర్లతో పాటు కలాడియం ఇన్వెస్ట్‌మెంట్ లిమిటెడ్, నేషనల్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ 2, 2 స్టేట్ వెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఐఐటిఎం ఇంక్యుబేషన్ సెల్ అండ్ ఐఐటిఎంఎస్ రూరల్ టెక్నాలజీ అండ్ బిజినెస్ ఇంక్యుబేటర్ సంస్థలూ వాటాలను విక్రయి స్తున్నాయి. ఓలా ఎలక్ట్రిక్ ఐపిఒకు వచ్చిన కొన్ని రోజులకే ఏథర్ కూడా ఐపిఒకు సిద్ధమవ్వడం విశేషం. ఇటీవల ఆ సంస్థ రూ.6415 కోట్లు మార్కెట్ నుంచి సమీక రించిన విషయం విదితమే. ఐపిఒ ద్వారా సమీకరించిన నిధులను మూలధన వ్యయాలకు, మహారాష్ట్రలో కొత్త తయారీ కేంద్రం ఏర్పాటుకు, ఆర్‌అండ్‌డికి వెచ్చించనున్నారు. యాక్సిస్‌కేపిటల్, జెఎం ఫైనాన్షియల్ బుక్ రన్నింగ్ మేనేజర్లుగా వ్యవహరించనున్నాయి.

## గాలా ప్రెసిషన్ ఇంజినీరింగ్ లిస్టింగ్ భేష్




**ముంబై, సెప్టెంబర్ 9:** గాలా ప్రెసిషన్ ఇంజినీరింగ్ షేర్లు అస్థిర మార్కెట్లలో కూడా 41.78 శాతం ప్రీమియం ధర రూ.750 వద్ద బిఎస్‌ఇలో బలమైన ప్రవేశాన్ని నమోదు చేశాయి. ఇదే క్రమంలో ఎన్‌ఎస్‌ఇలో స్టాక్ 36.31శాతం ప్రీమియంతో రూ.721.10 రేటు వద్ద లిస్ట్ అయ్యాయి. వాస్త వానికి మెయిన్ కేటగిరీలో వచ్చిన ఐపిఒ ఇష్యూ సమయంలో ఒక్కో షేరును గరిష్టంగా రూ.529 ధరకు విక్రయించిన విషయం విదితమే. అయితే ఐపిఒ మార్కెట్లు ఊహించిన విధంగానే గ్రాండ్ ఎంట్రీ ఇచ్చింది. లిస్టింగ్ ముందు గ్రే మార్కెట్లలో కంపెనీ షేర్లు రూ.2456250 ప్రీమియం పలికాయి. అంటే దాదాపు 50 శాతం లిస్టింగ్ గెయిన్స్ ఊహించబడింది. కంపెనీ తన ఇష్యూను రిటైల్ ఇన్వెస్టర్ల కోసం సెప్టెంబర్ 2 నుంచి సెప్టెంబర్ 4 వరకు అందుబాటులో ఉంచింది. ఈ క్రమంలో కంపెనీ తన ఐపిఒ ప్రైస్ బ్యాండ్ ధరను రూ.503-529 వద్ద ఉంచింది. అలాగే లాట్ పరి మాణాన్ని 28 షేర్లుగా ప్రకటించింది. తాజా ఐపిఒ ద్వారా కంపెనీ మార్కెట్ల నుంచి మొత్తం రూ.169.93 కోట్లను విజయ వంతంగా సేకరించింది. ఇందు లో రూ.135.34 కోట్ల వరకు తాజా ఆఫర్ ఉండగా, మిగి లిన మొత్తాన్ని 6,16,000 ఈక్విటీ షేర్లను కంపెనీ ఆఫర్ ఫర్‌సేల్ రూపంలో ఉంచింది.

## హుండాయ్ అల్కాజార్ నయా అవతార్..



**ముంబై, సెప్టెంబర్ 9:** కొత్త ఫీచర్లతో సరికొత్తగా అప్‌డేట్ చేసిన 7-సీటర్ ఎస్‌యువి హ్యుండాయ్ అల్కాజార్ నయా అవతార్‌ను హ్యుండాయ్ ఇండియా విడుదల చేసింది. 2024 హ్యుండాయ్ అల్కాజార్ ఫేస్‌లిఫ్ట్ పెట్రోల్ వేరియంట్‌ను రూ.14.99లక్షలు, డీజిల్ వేరియంట్‌ను రూ.15.99 లక్షల ప్రత్యేక ప్రారంభ ధరతో లాంచ్‌చేసింది. హ్యుండాయ్ అల్కాజార్ అమ్మకాలు గత కొనిన నెలలుగా నిస్తేజంగా ఉన్నాయి. ఇప్పుడొచ్చిన అప్‌డేట్‌తోనైనా ఈ ఎస్‌యువి నెలవారీ విక్రయాల సంఖ్య మరింత పెరుగుతుందని భావిస్తున్నారు. ఈ విభాగంలో టాటా సఫారి, మహీంద్రా ఎక్స్‌యువి నెలవారీ విక్రయాల సంఖ్య మరింత పెరుగుతుందని భావిస్తున్నారు. ఈ విభాగంలో టాటా సఫారి, మహీంద్రా ఎక్స్‌యువి700, ఎంజీ హెక్టర్, సిట్రోయెన్ సి3 ఎయిర్‌క్రాస్, కియా కారెన్స్ వంటివి దీనికి పోటీగా ఉన్నాయి. 2024 హ్యుండాయ్ అల్కాజార్ లుక్స్‌పరంగా క్రెటాను సాగదీసినట్లుగా ఉంటుంది. హెచ్-ఆకారంలో కనెక్ట్ చేసిన ఎల్ఇడి డిఆర్ఎల్‌లు, పెద్ద రేడియేటర్ గ్రిల్, విశాలమైన స్కఫ్ ప్లేట్‌తో బచ్-లుకింగ్ ఫ్రంట్ ఫేస్‌తో కూడిన బోల్డ్-లుకింగ్ డిజైన్ థీమ్ ఇందులో ఇచ్చారు. ఇక వాహనం ఇరువైపులా చేసిన పెద్ద మార్పులు ఏంటంటే, కొత్త 18 అంగుళాల డైమండ్-కట్ అల్లాయ్ వీల్స్, పెద్ద రియల్ క్వార్టర్ విండోస్, బ్లాక్-పెయింటెడ్ క్లాడింగ్, బ్రిడ్జ్-టైప్ రూఫ్ రెయిల్స్. అల్కాజర్ రియర్ ఫేస్ కూడా కొత్త స్పాయిలర్, రీవర్క్ చేసిన బంపర్, స్కిడ్ ప్లేట్ కోసం కొత్త డిజైన్‌తో భారీగా సర్దుబాట్లు చేశారు. సీక్వెన్షియల్ టర్న్ ఇండికేటర్‌లతో కనెక్ట్ చేసిన ఎల్ఇఇ టెయిల్‌ల్యాంప్‌లను కూడా దీనికి ఇచ్చారు. కొలతల విషయానికి వస్తే, అల్కాజర్ అవుట్‌గోయింగ్ మోడల్‌తో పోలిస్తే 2024 ఆల్కాజర్ 60 మిమిపొడవు, 10 మిమి వెడల్పు, 35 మిమీపొడవు అధికంగా ఉంటాయి. 2,760 ఎంఎం వీల్‌బేస్‌లో మాత్రం ఎటువంటి మార్పులేదు.

# వాణిజ్యం

## బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ ఐపిఒకు భారీ స్పందన

**ముంబై, సెప్టెంబర్ 9:** బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ మెగా ఐపిఒకు ఇన్వెస్టర్ల నుంచి భారీ స్పందన లభిస్తోంది. సోమవారం ఉదయం ప్రారంభమైన ఈ ఐపిఒకు భారీ డిమాండ్ కొనసాగింది. ఐపిఒ ప్రారంభమైన నాలుగు గంటల్లోనే సబ్‌స్క్రిప్షన్ దాదాపు పూర్తయింది. రూ.6,560 కోట్లను మార్కెట్ నుంచి సమీకరించాలనే లక్ష్యంతో ఈ ఐపిఒ ప్రారంభమైంది. మధ్యా హ్నం ఎన్ఐఐ కోటా దాదాపు 1.95 రెట్లు ఓవర్‌సబ్‌స్క్రైబ్ అయింది. రిటైల్ కోటా కూడా దాదాపు 85శాతం సబ్‌స్క్రైబ్ అయింది. బజాజ్




హౌసింగ్ ఫైనాన్స్ ఐపిఒలో 68 కోట్ల షేర్లను విక్రయానికి ఉంచగా ఇప్పటికీ దాదాపు 59 కోట్లకుపైగా బిడ్లు దాఖలయ్యాయి. ఈ ఐపిఒలో బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ ఒక్కో షేరు ధరను రూ.66-70 శ్రేణి మధ్యలో కంపెనీ నిర్ణయిం చింది. ఈ ఐపిఒలో భాగంగా ఇన్వెస్టర్లు కనీసం 214 షేర్లతో కూడా ఒక లాట్‌కు బిడ్ దాఖలు చేయాల్సి ఉంటుంది. ఈ ఐపిఒ సెప్టెంబర్ 11వ తేదీన ముగియబోతోంది. 12వ తేదీన ఇన్వెస్టర్లకు షేర్లను అలాట్ చేస్తారు. 13వ తేదీన డీమాట్ అకౌంట్‌లోకి షేర్లు ట్రాన్స్‌ఫర్ అవుతాయి. 16వ తేదీన స్టాక్ మార్కెట్లలో షేర్లు లిస్టింగ్ జరుగుతుంది. తాజాఐపిఒలో భాగంగా రూ.3,560 కోట్ల విలువైన తాజా షేర్లను జారీ చేశారు. అలాగే మాతృసంస్థ అయిన బజాజ్ ఫైనాన్స్ రూ.3వేల కోట్ల విలువైన షేర్లను ఆఫర్ ఫర్ సేల్ ద్వారా విక్రయిస్తోంది. కాగా బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ సంస్థ 2023-24 ఆర్థిక సంవత్సరంలో 1731 కోట్ల రూపాయల నికర లాభాన్ని ఆర్జించింది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.